# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




2 సీఎం రేవంత్ రెడ్డితో గూగుల్ ప్రతినిధులు భేటీ


సంపుటి:13 | సంచిక:192 | గురువారం | డిసెంబర్ 05, 2024 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :10 | వెలరూ 5/-

published from Vijayawada, Ananthapuramu, Kadapa Circulated at AndhraPradesh & Telangana


# ఎందుకయ్యా మీకీ ఉద్యోగాలు..

(రామమోహన్ రెడ్డి,సంపాదకులు)

సభ్య సమాజం సిగ్గుతో తలదించుకోవాలి.ప్రజాస్వామ్యం పరిహాసమాడుకోవాలి.ప్రజలు కూడా పరిణితి తో ఆలోచన చేయాలి. ఏ వ్యవస్థ ను చూసి వణుకుపుడుతుందో అదే వ్యవస్థ వణికి పోతుంది.ఎవరు ప్రజలకు రక్షణ గా ఉంటారని విశ్వసిస్తారో వారే నేడు ఆత్మ రక్షణ లో పడ్డారు. అవినీతి చేస్తే అమ్మో ఊచలు లెక్క పెట్టాల్సిందే నని భయపెట్టె వారే అవినీతి లో కూరుకు పోయి కొందరు ఊచలు లెక్కిస్తుంటే మరికొందరు ఆ మార్గానికి అతి దగ్గర లో ఉన్నారు.

దేశంలో అత్యున్నత స్థాయిలో రాణించి ఐపీఎస్ సాదించి ఆదర్శవంతమైన పాలన లో అగ్రతాంబులం అందుకోవాల్సిన అధికార వ్యవస్థ అవినీతి కంపుని పులుముకుని అట్టడగు స్థాయికి దిగజారి పోతుంటే అప్రజాస్వామిక వాదులు ఆనందం లో మునిగి తేలియాడుతు న్నారు. మనిషి పుట్టుకతో పాటు అవినీతి పుట్టినా అలనాటి రోజుల్లో అక్కడక్కడ మాత్రమే ఉండేది. అదికూడా వ్రేళ్ళమీద లెక్క బెట్టుకునే విదంగా ఉండేది.కానీ నేడు చరిత్ర పుటల్లో ఎక్కే విదంగా భరత జాతిని బట్టబైలు చేస్తున్నారు.ప్రజాస్వామ్య వ్యవస్థ లో ప్రజలకు సేవ చేసేందుకు ప్రజల రక్తాన్ని చెమట గా మార్చి పన్నుల రూపంలో ప్రభుత్వాలకు ఉప్పు పప్పు రూపంలో చెల్లిస్తే ఆ రూపాయిని తమ వేతనాలు గా తీసుకుంటూ కూడా

ఇంకా ప్రజా దోపిడీ కి పాల్పడం అంటే భరత మాత గుండెలపై నాట్యమాడి నట్లు కాదా అన్న ప్రశ్న ఉత్పన్నం మవుతోంది. భారత రాజ్యాంగ ప్రకారం విధులు నిర్వహిస్తూ నిజమైన విశ్వాసం విధేయత చూపుతానని ప్రత్యక్షంగా కాని పరోక్షంగా కానీ ఏ ఒక్కరికి ప్రమాదం తలపెట్టనని ప్రమాణం చేసి పదవీ బాధ్యతలు స్వీకరించిన తరువాత ఏ ప్రమాణం ప్రకారం నడుచు కోవాలో అలా నడవక తప్పుడు మార్గం లో నడుస్తుంటే చేసిన ప్రమానానికి కట్టుబడి ఎక్కడ ఉందని చెప్పాలి.

మిగతా 2లో

ఎందుకింత దిగజారుడు తనం
ఇదేనా మీ కర్తవ్యం..ఇదేనా మీ ధర్మం..
ఐపీఎస్ ల పరువునే బజారుకీడుస్తున్నారే ..
దేశ చరిత్ర లో ఏపీ ఐపీఎస్ లదే అగ్రస్థాన
మేమో అవినీతి లో..
మూడు సింహాలను మసక బారిస్తుంటే..
ఇక ప్రజల్లో పరిహాసం పెరగదా ..
ఇది ప్రజాస్వామ్య వ్యవస్థ కు పెను
ప్రమాదం కాదా..
ఇక ఎందుకు కొట్టాలి మీకు సలామ్ ..

మీరే సత్ప్రవర్తనతో లేకపోతే సమాజాన్ని
ఏమి చేస్తారు..
ఓ సమాజమా సిగ్గు పడవే..
చీదరించరా ఈ చీత్కారాలు చూసి..
ఇక మీకు శాంతి లేదు...
ప్రజలకు విశ్రాంతి ఉండదు..
రాజులు రాజ్యాలే పోయాయ్
ఇక మనమెంత..
ఈ అపవాదు మీకు కాదు ఆరుకోట్ల
ఆంధ్రులది..
ఈ వ్యవస్థ మారేదెన్నడు.. ?



# వ్యవసాయం, గ్రామీణాభివృద్ధికి రుణ పరిమితి పెంపు

నాలెడ్జ్ ఎకానమీకి నాబార్డు సంపూర్ణ సహకారం
రాజధానిలో నాబార్డు ఐకానిక్ భవనాన్ని
యేడాదిన్నరలో పూర్తి
నాబార్డు ఛైర్మన్ షాజీ కృష్ణన్ ప్రకటన...
సీఎం చంద్రబాబుతో నాబార్డు ఛైర్మన్ భేటీ

2




# కళారంగలో కలుపు మొక్కలను పెకలించే దెవరు...?

-ఈ కలుపు మొక్కలకు కాపలా ఉన్నదెవరు...
-కాసులకోసం కలువుమొక్కలని కనికరిస్తారా...
-నాటి మొక్కలే నేడు మహా వృక్షాలై నాట్యమాడుతుంటే..
-నవ్విపోతుందిగా నాటకరంగం...
-పరువు పోతుంది గా పాటల ప్రపంచం
-పేరుకే పెద్ద మనుషుల్లాగా ..
చేసేది పాడు పనులా...
-పాడు పనులు చేస్తూ ప్రసంగాలు ఇస్తుంటే..
-ప్రక్కున నవ్వుతోంది ఈ పాడు లోకం...
-పసికూన ప్రాణాలపై పరిహాసం...
-పాటలు పాడినప్పుడు తెలియలేదా..
-నీవు శాస్వితం...మిగిలిన వారు ఆశాస్వితమా..
-ఏది శాస్వితం...ఏది ఆశాస్వితం..
-ఎందుకింత నీచం...దేనికోసం ఈ దిగజారుడు తనం..
-ధనం మూలం ఇదం జగత్ కాదా...
-కాసులతో కాలాన్ని కొనగలరా...
-బుద్ధి కర్మానుసారిణి మరిచితిరా...

(కృష్ణ సింధు,ప్రజాభూమి ప్రతినిధి,కల్చరల్)

ఈ ప్రపంచంలో ఏదీ శాశ్వతం కాదు, ఆ విషయం తెలిసినా కూడా ఎంతో మంది విపరీతమైన అత్యాశతో జీవిస్తారు. తామే బావుండాలని, తామే డబ్బు సంపాదించాలని, తమకే సంతోషం దక్కాలని విపరీత మైన స్వార్థంతో ప్రవర్తిస్తారు. ఈ ప్రపంచంలో ఏది శాశ్వతమో? చెప్పడం కష్టమే.

కాలం శాశ్వతం కాదు, ఈ క్షణం గడిచిపోతే తిరిగి తెచ్చుకోలేం. ఆ క్షణాన్ని కాసేపు ఆపలేం కూడా. ఇక వయసు గంటలు గడుస్తున్న కొద్దీ గతం కన్నా ఓ గంట వయసు పెరిగి కూర్చుంటుంది. ప్రేమ శాశ్వత మంటారు... నిజానికి ప్రేమ కూడా శాశ్వతం కాదు,



మిగతా 2లో

## అదానీ ఇచ్చిన రూ.1,750 కోట్ల ముడుపులపై జగన్ తెలివిగా మాట్లాడు తున్నారు! : షర్మిల

2





## రాష్ట్రంలో అన్ని వర్గాలను దగా చేస్తున్న కూటమి ప్రభుత్వం

-పార్టీ పరంగా పోరు బాట..ఆ దిశలో ప్రత్యేక కార్యాచరణ
-రైతుల సమస్యలు, కరెంటు ఛార్జీల మోత..ఫీజు రీయింబర్స్‌మెంట్.. మూడింటిపై ఆందోళన
-ఈనెల 11, 27, 2025 జనవరి 3న కార్యక్రమాలు
-ప్రభుత్వాన్ని నిలదీయడం. వినతి పత్రాల సమర్పణ
-వైయస్ జగన్

ప్రజాభూమి

## సీఎం రేవంత్ రెడ్డితో గూగుల్ ప్రతినిధులు భేటీ

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో జుబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో గూగుల్ ప్రతినిధులు భేటీ అయ్యారు. గూగుల్ సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ (జీఎస్ఈసీ) ఏర్పాటు కోసం తెలంగాణ ప్రభుత్వంతో గూగుల్ ఒప్పందం కుదుర్చుకుంది. ఈ నేపథ్యంలో ఆ సంస్థ సీఐవో రాయల్ హన్సెన్, అరిజిత్ సర్కార్, శ్రీనివాస్ రెడ్డికి సీఎం రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... డిజిటల్ స్కిల్ డెవలప్‌మెంట్‌లో తెలంగాణ ముందు వరుసలో ఉందన్నారు. ఐటీ సంస్థలకు హైదరాబాద్ కేంద్రంగా మారిందన్నారు. గూగుల్ సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ఏర్పాటు వల్ల ప్రపంచవ్యాప్తంగా ఎదురవుతున్న సైబర్ సమస్యలపై హైదరాబాద్ కేంద్రంగా పరిష్కారం లభిస్తుందన్నారు.గూగుల్, మైక్రోసాఫ్ట్, యాపిల్, అమెజాన్, మెటా సంస్థలు హైదరాబాద్‌లో ప్రధాన కార్యాలయాలను ఏర్పాటు చేశాయన్నారు. ప్రముఖ ఐటీ కంపెనీలు హైదరాబాద్‌లో ఉన్నాయన్నారు. సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ వల్ల హైదరాబాద్‌లో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు.

# ఎందుకయ్యా మీకీ ఉద్యోగాలు...

మొదటిపేజీ తరువాయి

తమ విధుల్లో ఏ వ్యక్తికి గాని ఏ వ్యవస్థకు గాని ఏక పక్షంగా వ్యవహరించనంటూనే స్వామి భక్తి తో కూడిన పనులు చేసి నేడు సస్పెండ్ కావడం ఎంత సిగ్గుచేటన్నది ఆలోచన చేయ లేని అచేతన స్థితిలో ఈ ఐపీఎస్ లు ఉన్నారంటే వీరితో ప్రజాస్వామ్యం రక్షింప బడుతుందా అన్నది ఆలోచన చేయాలి.

ప్రభుత్వాలు శాస్వితం ఆ ప్రభుత్వాన్ని నడిపే యంత్రాంగం శాస్వితం కానీ ప్రభుత్వ పెద్దలు ప్రతి ఐదు సంవత్సరాలకొకసారి ప్రజాతీర్పుని బట్టి మారుతుంటారు. ఏ పార్టీ ప్రభుత్వాన్ని పాలన చేసినా ఆ పాలనలో ప్రజలకు అండగా ఉండేది ప్రజా సేవకులైన ఉద్యోగులే కదా.మరి ఇలాంటప్పుడు ఒకరికి కొమ్ము కాయడం ఇంకొకరికి వమ్ము చేయడం అనేది ఎంత వరకు సమంజసమొ అన్నది ఆలోచన చేయాలి. అయితే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కొంతమంది కొన్ని సంఘటనలకు బాధ్యులయితే నవ్యాంధ్రప్రదేశ్ లో నేడు చూస్తున్న పరిణామాలు చాలా భిన్నంగా ఉన్నాయి.కారణం రాజకీయాలలో కోసం,తమ ఉనికిని చాటుకునేందుకు వ్యక్తి గత స్వార్థం ఈర్ష ద్వేషం తో కూడుకున్న విధానాల వల్ల ఈ వింత ధోరణి కనిపిస్తుందని చెప్పాల్సి వస్తుంది.గత వైసీపీ ప్రభుత్వంలో ఓకే ఒక్క పోలీస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు ను సస్పెండ్ చేసి చివరికి ఐదు సంవత్సరాల తరువాత అదికూడా ఉద్యోగ విరమణ రోజు తీరిగి విధుల్లోకి చేరడం జరిగింది.

కానీ నేడు కాదంబరి జైత్వాని కేసుతో మొదలు నేటి మాజీ సీఐడీ చీఫ్ సంజయ్ వరకు ఎంత మంది ఐపీఎస్ లు అభాసుపాలు అయ్యారో చూస్తే ఆచర్యపడాల్సిన పరిస్థితి. ఇక కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాక ముందే ఇలా ఉంటే ఇక రాబోవు రోజుల్లో ఇంకెంత మంది సివిల్ సర్వీస్ లు బజారున పడతారో వేచి చూడాలి.

# కళారంగలో కలుపు మొక్కలను పెకలించే దెవరు...?

మొదటిపేజీ తరువాయి

భార్యని అమితంగా ప్రేమించిన భర్త, వారికి పిల్లలు పుట్టాక వారిని అధికంగా ప్రేమించడం మొదలుపెడతారు. ఇలా పరిస్థితిని బట్టి ప్రేమలో కూడా హెచ్చుతగ్గులు ఉంటాయి. ఒక్కోసారి ఆ ప్రేమ పూర్తిగా చచ్చిపోయే క్షణాలు కూడా వస్తాయి.ఒక్కసారి పోయిన ప్రాణాన్ని వందల కోట్లు ఇచ్చిన వెనక్కి తెచ్చుకోలేం. యవ్వనంలో ఉన్న అందం... వయసు ముదిరాక పోతుంది. దాన్ని తిరిగి తెచ్చుకోవడం అసాధ్యం. అధికారంలో ఉన్నవారు గర్వంతో విర్రవీగిపోతారు కానీ, ప్రజల్లో తిరుగుబాటు వస్తే అంతే సంగతులు. కానీ అందాన్ని, డబ్బులు, అధికారాన్ని చూసి తెగ మిడిసిపోయే వారు ఎంతో మంది ఉన్నారు. శాశ్వతం కానీ అంశాలను తలకెక్కించుకుని... చుట్టూ ఉన్న వారిని చులకనగా చూసే వారు ఎంతోమంది ఉన్నారు.ప్రతి ఒక్క మనిషి ఒంటరిగా తల్లి గర్భం నుంచి వచ్చారు, మళ్లీ ఒంటరిగానే భూమిలో కలిసిపోతారు. మధ్యలో ఈ అందం, అధికారం, డబ్బు, మదం అవసరమా? అంటే వాటి చుట్టే ఈ ప్రపంచం తిరుగుతుంది.రూపాన్ని,రూపాయిని చూసి మురిసిపోతే అవి మనల్ని వదిలి వెళ్లే రోజు ఎప్పుడో ఒకసారి వస్తుంది. ఈ మారిపోయే లోకంలో ఏదీ శాశ్వతం కాదు. తేదీలు మారుతున్నా, ఏళ్లు గడుస్తున్నా, కాలం ఎప్పుడూ నేర్పించే పాఠం ఒక్కటే జీవితంలో ఎవ్వరూ శాశ్వతం కాదని. సాధించిన విజయాలు, ఘనతలు మాత్రం మరణానంతరం కూడా కొన్ని తరాలు గుర్తుపెట్టుకుంటాయి. ఐన్ స్టీన్ బల్బు కనిపెట్టి వంద ఏళ్లు దాటి పోయినా ఇప్పటికీ మనం ఆయన్ని మర్చిపోలేకపోతున్నాం. అలాగే మానవాళికి చేసే మంచి మాత్రం ఎక్కువ కాలం పాటూ మీరు ఉనికిలో లేకపోయినా నిలిచే అవకాశం ఉంది.కర్మ ఫలం అంటే ఒక పంట లాంటిది. విత్తనాలు నాటగానే పంట చేతికి రానట్లే. కర్మ ఫలాలు కూడా కాలక్రమంలోనే లభిస్తాయి తప్ప, తక్షణం లభ్యం కావు. దుర్మార్గులు తమ కర్మ ఫలాలను అనుభవించే సంఘటన సమయం ప్రపంచం విస్మ యం చెందేలా ఉంటాయి. పుట్టిన ప్రతి మనిషీ ఒక్క క్షణం కూడా ఏదో ఒక కర్మ చేయకుండా ఉండలేదు. అంటే మనిషికి పుట్టుకతోనే కర్మ కూడ వెంట వస్తుందని తాత్పర్యం. మనిషి జీవితంలో ప్రధా నంగా మూడు విధాలైన కర్మల్ని ఎదుర్కొంటూ ఉంటాడు.మనిషి చేసే కర్మలు భూత, భవిష్యత్, వర్తమాన కాలాలకు సంబంధించినవై ఉంటాయి. మనిషి గతంలో చేసిన పుణ్య పాపా లను 'సంచిత కర్మలు'గా పిలవబడతాయి. చేసిన పాపాలుగానీ, పుణ్యాలుగానీ పక్వమై మనిషి అనుభవించడానికి సిద్ధంగా ఉంటే అవి "ప్రారబ్ద కర్మ"లు అంటారు. తెలిసో-తెలియకో ఎవరైనా మంచో- చెడో చేసి వాటికి తనను తాను బాధ్యుడుగా భావించినప్పుడు అది పాప కర్మో, దుష్కర్మో లేక సత్కర్మగానో పిలవబడుతుంది. కర్మానుసారం అతడు తగిన ఫలితం అనుభవించవలసి వస్తుంది.కర్మ అనంతమైనది. అందుకే తన పరిమిత జీవిత కాలంలో ఎవరూ కర్మని సంపూర్ణంగా అర్థం చేసుకోలేరు. అయితే విషయాన్ని స్థూలంగా అర్థం చేసుకోవడమే సాధ్యం కాదు. అంటే ఆ సూక్ష్మంగా కర్మని అర్థం చేసుకోవడం అన్నది ఒక నిరంతర ప్రక్రియ.ఉదయం లేచిన దగ్గర నుంచి రాత్రి పడుకునే దాకా మనం చేసే కర్మలవల్ల అనేక ఒత్తిళ్లకు లోనవుతుంటాం. అవి భావోద్వేగాల ఊయలలో ఊపుతూ ఉంటాయి. వీటివల్ల చాలాసార్లు మానసిక ప్రశాంతత కరువవుతుంది. లక్ష్య సిద్ధికి ఆటంకం ఏర్పడుతుంది. ఈ పరిస్థితిని ఎలా అధిగమించాలని, అంతర్మథనం జరుగుతుంది. త ద్వారా మళ్ళీ తక్షణ కర్మల ఒత్తిడికి అధికంగా లోనవుతాం.చిత్తంలో నుంచి కర్మ తత్త్వం పుడుతుంది. కాల్చిన ఇనుప చువ్వలు రెండూ, ఒక దానితో ఒకటి కలుస్తాయి. అలాగే పరిశుద్ధ మైన చిత్తం పరిశుద్ధమైన కర్మ తత్త్వంతో కలుస్తుంది. కర్మ ధ్యాన యోగం చిత్తాన్ని ఏకాగ్రతలో ఉంచడానికి దోహదపడుతుంది. దైవత్వ సాధన ఆత్మశక్తి శోధనకు అది సోపానమవుతుందని కర్మ ధ్యాన యోగం నిర్దేశించింది. మౌనం మానసికమైతే దాన్నుంచి కర్మ ధ్యానం సులభతరమవుతుంది. వేదాలు కర్మలు చేయమంటా యి. దానికి భిన్నంగా కర్మలు త్యజించమని కూడ అంటుంది.బాల్యావస్థలో తల్లిదండ్రులు, గురువులు పెద్దలు మన జీవన శైలికి మెరుగులు పెట్టడానికి అనేక సత్కర్మలు నేర్పుతుంటారు. వాటిని మహా ప్రసాద కర్మలుగా భావించి స్వీకరించిన వారందరూ జీవితంలో ప్రయోజకులైన వారే. కర్మల్ని ఆచరించే ఆలోచనలను మార్చుకుంటూ కొత్తరకం సత్కర్మలు చేస్తూ, మనం సంకల్పించుకున్నది సాధించుకోవాలి. అది చూసి ముందు తరం ప్రేరణ పొందాలి. పిన్న వయసులోనే గొప్ప కర్మలు చేయాలనే భావాలు ఎలా కలిగాయా అని వాళ్ళు ఆశ్చర్యపోవాలి.చాలామందికి ఎదుటి మనిషి చేసే సత్కర్మల్లో తప్పులు వెతుకుతూ రంధ్రాన్వేషణ చేసే అలవాటు అధికంగా ఉంటుంది. గురి వింద గింజ తన కింద నలుపు తెలియనట్లు వీరు తమ తప్పును తెలుసుకోరు. ప్రతి ఒక్కరికి అంతరాత్మ అనేది ఉంటుంది. అది ఎప్పటికప్పుడు హెచ్చరిస్తూనే ఉంటుంది. అప్పుడే తప్పు చేసిన వ్యక్తి పశ్చాత్తాప హృదయంతో తన ప్రవర్తన సరిదిద్దుకునే ప్రయ త్నం చేయాలి. మనలోని భగవదున్మత్తత, ప్రేమ, పరితాపం, ఇత్యాది కర్మలు ఏ క్షణంలో ఏ కోణంలో వాటిని మనకు అందిస్తుందో తెలీదు. భగవంతుని పట్ల భక్తి అధికమయ్యే కొలదీ ఆయన తాలూకు పరిమళాన్ని పంచేందుకు కర్మ ల్లో సర్వకాల, సర్వావస్థల్లో అవకాశం ఉం టుంది. చక్కగా కర్మ చేయడం ఒకకళ.ఇతరులను నొప్పించక కర్మ చేయాలి.కానీ ఇలా ఎందుకు ఆలోచించడం లేదో ఆ పరమాత్మకే తెలియాలి.

# వ్యవసాయం, గ్రామీణాభివృద్ధికి రుణ పరిమితి పెంపు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

రాష్ట్రంలో వ్యవసాయం, గ్రామీనాభివృద్ధికి మరింత రుణం అందించేందుకు సహకారం అందిస్తామని నాబార్డు ఛైర్మన్ షాజీ కృష్ణన్ జీ హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాలను నాలెడ్జ్ ఎకానమీలో మరింత మెరుగు పరిచేందుకు పూర్తి మద్ధతిస్తామని అన్నారు. ఉండవల్లి నివాసంలో సీఎం చంద్రబాబుతో నాబార్డు ఛైర్మన్ షాజీ కృష్ణన్ జీ బుధవారం సమావేశమయ్యారు. వ్యవసాయం, గ్రామీనాభినాభివృద్ధి, సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమలకు సహకారం, మత్స్యరంగం అభివృద్ధి వంటి అంశాలపై చర్చించారు. స్వయం సహాయక బృందాలు, ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్, పారిశ్రామిక వేత్తలుగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు నాబార్డు మద్ధతుగా నిలుస్తుందని షాజీ కృష్ణన్ జీ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. రూరల్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలెప్మెంట్ ఫండ్ కింద పీపీపీ విధానంలో రాష్ట్రవాటాగా వయబిలిటీ గ్యాప్ నిధులను ప్రభుత్వం సమకూర్చుతుందని సీఎం అన్నారు. ఏపీకి ఆర్ఐడీఎఫ్ కింద అందించే అదనపు కేటాయింపులు, సహకార సంఘాలకు రాయితీలు మరింత అందిస్తామని షాజీ కృష్ణన్ జీ పేర్కొన్నారు. రాష్ట్రంలో మత్స్యకార రంగాన్ని అభివృద్ధి చేయడంతో పాటు ఫిషింగ్ హార్బర్‌ల నిర్మాణం కోసం ఎఫ్ఐడీఎఫ్ కింద మంజూరైన రూ.450 కోట్లను వినియోగం పైనా సమావేశంలో చర్చ జరిగింది. దేశానికే ఆదర్శవంతంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రైమరీ అగ్రికల్చర్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీని నాబార్డు ఛైర్మన్ అభినందించారు. అంతేకాకుండా అమరావతిలో ఐకానిక్ నాబార్డు భవనాన్ని ఏడాదిన్నరలోనే పూర్తి చేస్తామని నాబార్డు ఛైర్మన్ హామీ ఇచ్చారు. నాబార్డ్ ప్రాంతీయ కార్యాలయాన్ని హైదరాబాద్ నుండి విజయవాడకు మార్చడంపై సీఎం సంతృప్తి వ్యక్తం చేశారు.

# అదానీ ఇచ్చిన రూ.1,750 కోట్ల ముడుపులపై జగన్ తెలివిగా మాట్లాడుతున్నారు!: షర్మిల

**అమెరికా సంస్థ తన పేరు చెప్పిందా? అని జగన్ మాట్లాడటం విడ్డూరమన్న షర్మిల**
**2021లో నాటి సీఎం అంటే.. జగన్ కాక మరెవరని ప్రశ్న**
**టీడీపీ ప్రభుత్వం ఈ అంశంపై ఎందుకు మౌనంగా ఉంటోందని ప్రశ్న**
**చంద్రబాబుకు ఏమైనా డబ్బులు అందాయా? అని నిలదీత**

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-

అదానీ నుంచి ముడుపులు అందుకున్నట్లు తన పేరు ఎక్కడైనా ఉందా? అని జగన్ తెలివిగా మాట్లాడుతున్నారని, కానీ 2021లో నాటి సీఎం అంటే జగన్ కాక మరెవరు? అని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రశ్నించారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ... అదానీతో జరిగిన విద్యుత్ ఒప్పందాల్లో వైఎస్ జగన్ రూ.1,750 కోట్ల మేర ముడుపులు అందుకున్నట్లు అమెరికా దర్యాప్తు సంస్థ చెబుతోందన్నారు.ప్రతిపక్షంలో ఉన్నప్పుడు టీడీపీ కూడా అదానీ డీల్ పెద్ద కుంభకోణమని ఆందోళన చేసిందని, పెద్ద ఎత్తున ముడుపులు అందాయని పయ్యావుల కేశవ్ కూడా ఆరోపణలు చేశారని గుర్తు చేశారు. కోర్టుకు కూడా వెళ్లారని తెలిపారు. కానీ ఇప్పుడు టీడీపీ అధికారంలోకి వచ్చాక ఈ అంశంపై చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. అదానీ ఇచ్చిన ముడుపులపై టీడీపీ ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందో చెప్పాలని నిలదీశారు.

చంద్రబాబుకు ఏమైనా డబ్బులు అందాయా?అదానీకి ఏపీ సీఎం చంద్రబాబు భయపడుతున్నారా? ఒప్పందం రద్దులో ఎందుకు మీనమేషాలు లెక్కిస్తున్నారు? లాంగ్ టర్మ్ డీల్ చేయకూడదని తెలిసినా జగన్ ఎందుకు అమలు చేశారు? జగన్-అదానీ మధ్య ఒప్పందం ఎందుకు రద్దు చేయరు? చంద్రబాబుకు కూడా ఏమైనా డబ్బులు అందాయా? చంద్రబాబు ఒప్పందాలను జగన్ చాలా తేలిగ్గా రద్దు చేశారు. జగన్ ఒప్పందాలను చంద్రబాబు ఎందుకు రద్దు చేయడం లేదు? ఈ నెల నుంచే విద్యుత్ భారాలు ప్రజలపై మోపారు. అక్రమాలన్నీ స్పష్టంగా తెలిసినా చంద్రబాబు స్పందించరా? అని ప్రశ్నల వర్షం కురిపించారు.ఈ ఒప్పందాలు రద్దు చేయాలని చంద్రబాబుని డిమాండ్ చేస్తున్నామన్నారు. కేంద్రం జోక్యం చేసుకుని అదానీ, జగన్ మధ్య ఒప్పందాలు రద్దు చేయాలని కోరారు. ఈ మేరకు కేంద్ర ఈఆర్సీకి (సెంట్రల్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిటీ) లేఖ రాస్తున్నట్లు తెలిపారు. ఈ ఒప్పందాలపై పునఃపరిశీలన చేయాలని ఆ లేఖలో కోరుతున్నామన్నారు.

# రాష్ట్రంలో అన్ని వర్గాలను దగా చేస్తున్న కూటమి ప్రభుత్వం

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి::-

పార్టీ నేతల సమావేశంలో వైయస్ జగన్ ఏం మాట్లాడారంటే..కూటమి ప్రభుత్వంపై ఆరు నెలల్లోనే..: చంద్రబాబునాయుడు ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు అయింది. కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో ఎప్పూడూ చూడని విధంగా విపరీతమైన వ్యతిరేకత కనిపిస్తోంది. 6 నెలల వ్యవధిలోనే ఇంతటి వ్యతిరేకత ఎప్పుడూ, ఎక్కడా చూడలేదు. ఎన్నికలప్పుడు చెప్పిన సూపర్‌సిక్స్, సూపర్‌సెవెన్ వాగ్ధానాలు గాలికెగిరిపోయాయి. వాటిని పక్కన పెట్టి మిగిలినవి చూస్తే.. చెప్పిన అబద్ధాలు, చేసిన మోసాలు ప్రజల్లో కోపం కింద మారి ఎక్కడికక్కడ వారు ప్రశ్నించే పరిస్థితి వచ్చింది. మరోవైపు రాష్ట్రంలో వ్యవస్థలన్నీ నీరుగారిపోయాయి. నానాటికీ అవి దిగజారిపోతున్నాయి. ఫీజు రీయింబర్స్‌మెంట్ లేదు: ఒకవైపు ఫీజు రీయింబర్స్‌మెంట్ చూస్తే మన ప్రభుత్వ హయాంలో ప్రతి క్వార్టర్ అయిపోయిన వెంటనే అంటే.. జనవరి, ఫిబ్రవరి–మార్చి క్వార్టర్ ముగిసిన వెంటనే ఏప్రిల్‌లో వెరిఫికేషన్ చేసి మే నెలలో విడుదల చేసే వాళ్లం. అలాంటిది చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత జూన్‌లో ఇవ్వాల్సిన ఆ ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వలేదు సరి కదా.. ఏకంగా మూడు త్రైమాసికాల ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్‌లో పెట్టారు. ఈ డిసెంబరు గడిస్తే నాలుగు క్వార్టర్లు పిల్లలకు ఇవ్వాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వని పరిస్థితి. జనవరి వస్తే ఏకంగా రూ.2800 కోట్లు, విద్యాదీవెన బకాయిలు కాగా.. వసతిదీవెనకూ రూ.1100 కోట్లు పెండింగ్ కలిపి, మొత్తం రూ.3,900 కోట్లు పెండింగ్ పెట్టారు.

మరోవైపు పిల్లలు కాలేజీలకు వెళ్తుంటే, ఫీజులు కడితే తప్ప కాలేజీలకు రావొద్దని చెబుతుఆన్నరు. దీంతో పిల్లలు చదువులు మానేసి పనులకు వెళ్తున్నారు.ఆరోగ్యశ్రీకి అనారోగ్యం:ఆరోగ్య శ్రీ బకాయిలు కూడా అలాగే ఉన్నాయి. మార్చి నుంచి ఇంత వరకు నెట్‌వర్క్ ఆస్పత్రులకు సంబంధించిన బకాయిలు ఇవ్వలేదు. మార్చి నుంచి నవంబరు వరకు దాదాపు 9 నెలలకు సుమారు రూ.2,400 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి. నెట్‌వర్క్ ఆసుపత్రులు గొడవ చేస్తే ఏదో రూ.200 కోట్లు ఇచ్చారు. పేషెంట్లు ఆస్పత్రులకు వెళ్తే ఉచితంగా వైద్యం అందే పరిస్థితి లేదు. ఆరోగ్యశ్రీ పూర్తిగా నీరుగారిపోతుంది. ఇంకా 108, 104 ఉద్యోగులకు సంబంధించి నాలుగు నెలలకు పెండింగ్. వాళ్లు సర్వీసు అందించే పరిస్థితి లేదు. ధాన్యం సేకరణ. ఎమ్మెస్పీ లేదు: ఎక్కడా ఏ జిల్లాలో కూడా రైతులకు ధాన్యం సేకరణలో కనీస మద్దతు ధరలు లభించడం లేదు. వైయస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ఈ–క్రాప్ చేసి, ఆర్బీకేల ఆధ్వర్యంలో కొనుగోలు చేసే వాళ్లం. ప్రతి రైతుకూ కనీస మద్దతు ధర వచ్చేది. ఇదొక్కటే కాకుండా జీఎల్‌టీ (గన్నీ బ్యాగ్స్, లేబర్, ట్రాన్స్‌పోర్ట్) ఛార్జీలు కూడా చెల్లించే వాళ్లం. జీఎల్‌టీ కింద ప్రతి రైతుకు, ప్రతి ఎకరాకు అదనంగా రూ.10 వేలు వచ్చే పరిస్థితి ఉండేది. ఇవాళ రైతులకు కనీస మద్దతు ధర (ఎమ్మెస్పీ) కూడా అందడం లేదు. 75 కేజీల బస్తా ఎమ్మెస్పీ రూ.1725 అయితే ఆ ధర ఎక్కడా ఇవ్వడం లేదు. కావాలనే ధాన్యం కొనుగోలు చేసే కార్యక్రమం నిలిపివేశారు. గత్యంతరం లేక రైతులు దళారీలు, రైస్ మిల్లర్లకు అమ్ముకోవాల్సిన పరిస్థితి వచ్చింది. వాళ్లు రైతుల నుంచి రూ.300 నుంచి రూ.400 తక్కువకు కొనుగోలు చేస్తున్నారు. ధాన్యం సేకరణ చాలా అన్యాయమైన పరిస్థితుల్లో జరుగుతోంది. మరోవైపు వర్షాలతో రైతులు పూర్తిగా దెబ్బ తిన్నారు. వర్షాల దెబ్బకు రైతులు కుదేలవుతున్నారు. ధాన్యం రంగు మారుతోంది, అయినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. కరెంటు ఛార్జీలు బాదుడే బాదుడు:

కరెంటుకు సంబంధించి ఇప్పటికే రూ.6వేల కోట్ల బాదుడు మొదలైంది. మరో రూ.9 వేల కోట్ల బాదుడు వచ్చే నెల నుంచి ప్రారంభం అవుతుంది.

కరెంటుకు సంబంధించి ఈ స్థాయిలో రూ.15వేల కోట్లు బాదుడు అనేది భారతదేశ చరిత్రలో చంద్రబాబు తప్ప ఎవ్వరూ ఈ రకమైన కార్యక్రమం చేసి ఉండరు. ఆరు నెలల్లోనే ఒకవైపున ఎవ్వరూ రోడ్డు మీదకు రాకూడని, ఎవ్వరూ నిరసన వ్యక్తం చేయకూడదని తప్పుడు కేసులు పెడుతున్నారు. సోషల్ మీడియా కార్యకర్తల నుంచి ఎమ్మెల్యే అభ్యర్థుల మీద కూడా తప్పుడు కేసులు పెడుతున్నారు. కేసులు మ్యానుఫ్యాక్చర్ చేసి, ఎవిడెన్స్ మ్యానుఫ్యాక్చర్ చేసి ఇరికించే ప్రయత్నం చేస్తున్నారు. ఇలా ఎప్పుడూ జరగలేదు. రాష్ట్రమంతా భయాందోళన వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. ఆయన చేస్తున్న బాదుడు కార్యక్రమానికి ఎవ్వరూ రోడ్డు మీదకు రాకూడదని ఇలా చేస్తున్నారు. ఎవరైనా ఆందోళన చేయాలనుకుంటే కేసులు పెడతారేమోనని భయపడే పరిస్థితులు కల్పిస్తూ పోలీసులను ఉపయోగించుకున్నారు. అవినీతి విచ్చలవిడిగా నడుస్తోంది. యథేచ్ఛగా రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోంది. ఇసుక. మద్యం మాఫియా: అధికారంలోకి వస్తే ఇసుక ఉచితంగా ఇస్తామన్నారు. కానీ, దాన్ని అమలు చేయడం లేదు. ఇప్పుడు ప్రభుత్వానికి పైసా ఆదాయం రాకపోగా మన ప్రభుత్వం కంటే డబుల్ రేట్లకు ఇసుక అమ్ముతున్నారు. నీకింత.. నాకింత అని.. చంద్రబాబు, లోకేష్ మొదలు ఎమ్మెల్యేలు పంచుకుంటున్నారు. గ త ంలో ప్రభుత్వం నడిపిన మద్యం షాపులను పూర్తిగా ఎత్తివేశారు. మొత్తం షాపులన్నింటినీ చంద్రబాబుగారు, ఆయన మనుషులు చేతిలోకి తీసుకున్నారు. దాని కోసం కిడ్నాప్‌లతో పాటు, పోలీసులతో బెదిరింపులకు కూడా పాల్పడ్డారు. లాటరీలో ఎవరికైనా షాపులు వస్తే వారి దగ్గర నుంచి రాయించుకున్నారు. పైగా గ్రామంలో వీళ్లే వేలం పాటలు పెట్టి బెల్ట్‌షాప్‌లు ఇస్తున్నారు. ఈరోజు బెల్ట్‌షాప్‌లు లేని వీధి, గ్రామం లేదు. ఒక్కో బెల్ట్‌షాప్‌కు రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షల వరకు వేలం పాట పెడుతున్నారు. ప్రతి నియోజకవర్గంలో పేకాట క్లబ్బులు నడుస్తున్నాయి.ఏ నియోజకవర్గంలో పరిశ్రమ నడుపుకోవాలన్నా, మైనింగ్ యాక్టివిటీ జరగాలన్నా, ఏది కావాలన్నా ఎమ్మెల్యేకు ఇంత కడితే తప్ప జరిగే పరిస్థితి లేదు. ప్రతి దానికీ కమీషన్లు ఇచ్చుకోవాల్సిందే. మాఫియా సామ్రాజ్యాన్ని నడుపుతున్నారు. ఎమ్మెల్యేలకు ఇంత, చంద్రబాబుకు ఇంత అని చెల్లించుకోవాల్సిందే. రౌడీ మామూళ్ల కోసం కూడా గొడవలు జరుగుతున్నాయి. నెల్లూరులో ఏకంగా క్వార్ట్‌>్జ గనులు కొట్టేయడానికి పక్కా ప్లాన్ చేశారు. కార్యాచరణ అమలు చేయాల్సిన అవసరం: కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో కోపం ఈరోజు తీవ్రస్థాయిలో కనిపిస్తోంది. మనం కూడా ప్రజల తరఫున గళం విప్పాల్సిన సమయం వచ్చింది.

అనుకున్న దానికంటే ముందుగానే ఆ సమయం వచ్చింది. మామూలుగా ఏడాది వరకు వేచి చూసే పరిస్థితి నుంచి.. ఆరు నెలలకే అలాంటి పరిస్థితి తలెత్తింది. కరెంటు ఛార్జీలు పెంపు, ధాన్యం సేకరణలో దళారీల రాజ్యం, మద్దతు ధర దక్కకపోవడం, ఫీజు రీయింబర్స్‌మెంట్ అంశాలు ప్రజలను ఇప్పుడు ఇబ్బంది పెడుతున్నాయి. మీ మీ నియోజకవర్గాల్లో జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే అభ్యర్థులు, సమన్వయకర్తలతో కలిసి వారిని ఇన్వాల్వ్ చేస్తూ, కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాల్సిన అవసరం ఉంది. ప్రజలకు అవసరం అయినప్పుడు మనం వారి తరఫున వాయిస్ ఇవ్వగలగాలి. అటువైపు ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతున్నప్పుడు మనం వారికి దగ్గరగా ఉంటూ వారి తరఫున పోరాటం చేయాలి. వారి తరఫున నిలబడాలి. ప్రతి ఎమ్మెల్యే అభ్యర్థి ఇది కచ్చితంగా చేయాలి.మూడు ప్రధాన అంశాలు: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు సంబంధించి ముఖ్యంగా మూడు ప్రధానమైన అంశాలు.. రైతుల ఇబ్బందులు, కరెంటు ఛార్జీల బాదుడే బాదుడు, ఫీజులు కట్టలేని పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యల మీద వైయస్సార్‌సీపీ ఉద్యమ బాట పట్టే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నాం.ఇదీ ఆ కార్యాచరణ:ఇందులో భాగంగా డిసెంబరు 11న రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కలెక్టర్ల కార్యాలయాల వద్ద అన్ని జిల్లాల్లో వైయస్సార్‌సీపీ రైతులకు తరఫున వారికి సంబంధించిన ప్రదాన అంశాలైన ధాన్యం సేకరణలో వారికి జరుగుతున్న అన్యాయంపై నిలదీస్తూ.. ధాన్యం సేకరణలో వారికి కనీస మద్ధతు ధర కల్పించాలని డిమాండ్ చేయడంతో పాటు, పెట్టుబడి సాయం కింద ఇస్తామన్న రూ.20వేల ఇవ్వాలని డిమాండ్ చేయడం, వీటితో పాటు ఇప్పటివరకు రైతులకు అందుతున్న ఉచిత పంటల బీమాను రైతులకు వర్తింప జేయాలన్న డిమాండ్ తో రైతులతో కలిసి ర్యాలీగా వెళ్లి జిల్లా కలెక్టర్లకు వినతిపత్రం ఇచ్చే కార్యక్రమం చేస్తుంది. చంద్రబాబు ప్రభుత్వం చేస్తున్న కరెంటు ఛార్జీల బాదుడే బాదుడు కార్యక్రమానికి నిరసనగా డిసెంబరు 27న ఆందోళన. ఎన్నికలప్పుడు తాను కరెంటు ఛార్జీలు తగ్గిస్తానని ఇచ్చిన హామీని విస్మరించిన నేప«థ్యంలో పెంచిన కరెంటు ఛార్జీలను తగ్గించమని.. జనవరిలో పెంచబోయే కరెంటు ఛార్జీలు కూడా తగ్గించమని వైయస్సార్‌సీపీ డిమాండ్ చేస్తోంది. ఇప్పటికే రూ.6వేల కోట్ల బాదుడుతో పాటు, రానున్న నెలలో మరో రూ.9వేల కోట్ల ఛార్జీల నిర్ణయాన్ని వెనక్కి తీసుకోమని డిమాండ్ చేస్తూ జిల్లాల్లో ఎస్ఈ కార్యాలయాలతో పాటు, సీఎండీ కార్యాలయాల వద్ద ప్రజల తరఫున, ప్రజలతో కలిసి భారీ ర్యాలీగా వెళ్లి పెంచిన కరెంటు ఛార్జీలు తగ్గించమని చంద్రబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, వినతి పత్రం ఇచ్చి, ఒత్తిడి తీసుకొచ్చే కార్యక్రమం చేయబోతున్నాం.

రాబోయే రెండున్నర సంవత్సరాలు మనం, మన ఆర్గనైజేషన్‌ను పూర్తిగా మరింత బలోపేతం చేయాలి. అప్పుడే మనం చేయబోయే పోరాటాలకు ఆర్గనైజేషన్ మద్ధతు బలంగా ఉంటుంది. ఇదంతా పక్కాగా జరగాలంటే పార్టీ కమిటీల నియామకాల్లో పెండింగ్ ఉన్న జిల్లాల్లో దాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని వైయస్ జగన్ నిర్దేశించారు.

అక్టోబర్,



ప్రజాభూమి



## ఓం శ్రీ స్వామియే శరణం అయ్యప్ప




ప్రజాభూమి విజయవాడ పశ్చిమ నియోజకవర్గం

ప్రజల్లో భక్తి భావాన్ని పెంపొందించడానికి అన్న ప్రసాద కార్యక్రమాలు దోహదం చేస్తాయని పలువురు వక్తలు అభిప్రాయం వ్యక్తం చేశారు. స్థానిక పశ్చిమ నియోజకవర్గం 48వ డివిజన్ చిట్టీనగర్ సొరంగం రోడ్డులో తొత్తడి రాజు ఆధ్వర్యంలో జరుగుతున్న భవానీ, శివ,అయ్యప్ప స్వామిల అన్నదాన కార్యక్రమం 15వ రోజు బుధవారం విజయవంతం గా సాగింది. ఈ మేరకు ముందుకు వచ్చి అన్న ప్రసాద కార్యక్రమం విజయవంతం చేసింది అని తొత్తడి రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో నెర్జీ మన్మధరావు, రాళ్లపూడి సాంబ, మాదిరెడ్డి విజయకుమార్, యిల్లిపిల్లి రవి, వాండ్రాసి శివ, తొత్తడి రాకేష్, తొత్తడి సాయి తదితరులు పాల్గొన్నారు..

## బంగ్లాదేశ్ హిందువులపై దాడులను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలి





ప్రజాభూమి నర్సీపట్నం,

బంగ్లాదేశ్ లో మైనారిటీ హిందువులపై దాడులు మరియు మానవ హక్కుల ఉల్లంఘన జరగకుండా చూడాలని, మైనారిటీ హిందువుల ప్రాణాలకు, ఆస్తులకు, రక్షణ కల్పించాలని, ఇస్కాన్ ధర్మాచార్యులను వెంటనే జైలు నుండి విడిపించాలని, అక్కడి హిందువుల మత విశ్వాసాలను కాపాడాలని అంతర్జాతీయ సమాజం ద్వారా ఒత్తిడి తీసుకురావాలని కోరుతూ నర్సీపట్నం హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో స్థానిక దుర్గమ్మ దేవాలయం నుండి సబ్ కలెక్టర్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డీవో వివి రమణ కు మెమొరాండం అందజేశారు. జనవరి 5న విజయవాడలో జరిగే హైందవ శంఖారావం బహిరంగ సభకు హిందువులందరూ లక్షలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సమరసతా సేవ ఫౌండేషన్ జిల్లా సహ కన్వీనర్ పాకలపాటి అరవింద రాజు, హైందవ శంఖారావం కన్వీనర్ నడిపల్లి నాగబాబు, పట్టణ ప్రముఖులు వెలగా నారాయణరావు, సభ్యులు వెలగా జగన్నాథ్, కాళ్ల సుబ్బారావు, చిందడ నూకేశ్వరరావు, బోలెం శివ , లోకుల రమేష్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

## మాదకద్రవ్యాల ఉచ్చు.. నిండు జీవితాలకు చిచ్చు

### "సంకల్పం" అవగాహన కార్యక్రమంలో సీఐ రేవతమ్మ






ప్రజాభూమి నర్సీపట్నం,

మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా యువతలో చైతన్యం తీసుకువచ్చేందుకు పోలీసులు రూపొందించిన "సంకల్పం" కార్యక్రమం మంచి ఫలితాలను ఇస్తున్నదనే చెప్పాలి. . జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నర్సీపట్నం డిఎస్పి జి ఆర్ ఆర్ మోహన్ సూచనల మేరకు 'సంకల్పం' కార్యక్రమాన్ని మండలంలోని చెట్టుపల్లి హైస్కూల్ లో రూరల్ సీఐ ఎల్ రేవతమ్మ, ఆధ్వర్యంలో రూరల్ ఎస్సై పి రాజారావు బుధవారం నిర్వహించారుకార్యక్రమంలో ముందుగా డ్రగ్స్ బారిన పడిన యువత ఏ విధంగా జీవితాన్ని నాశనం చేసుకుంటుందో, తల్లిదండ్రుల వేదనకు ఎలా కారణమవుతారో విద్యార్థిని విద్యార్థులకు స్క్రీన్ పైన ప్రదర్శించారు. ఈ ప్రదర్శన విద్యార్థినీ విద్యార్థులను ఆలోచింపజేసింది. ఈ సందర్భంగా సిఐ రేవతమ్మ మాట్లాడుతూ, విద్యార్థులు తమ భవిష్యత్తుకు విద్య ద్వారా మంచి పునాది వేసుకోవాలన్నారు. చదువులో మంచి ప్రతిభ కనబరిచి, ఉన్నత శిఖరాలు అధిరోహించేలా విద్యార్థుల ఆలోచనలు సాగాలని సూచించారు. మాదక ద్రవ్యాలకు బానిసలు కాకుండా ఉండాలని, తమ స్వార్థం కోసం కొంతమంది గంజాయి వ్యాపారులు విద్యార్థులను బలి పశువులు చేస్తున్నారన్నారు. వారి మాయలో పడవద్దని ఆమె విద్యార్థులకు సూచించారు. ఉన్నత విద్యాభ్యాసం కోసం చక్కని సలహాలు కావాలంటే పోలీసు అధికారులను సంప్రదించాలని కోరారు. గంజాయి తదితర మత్తు పదార్థాల వినియోగం, రవాణా పై ఉక్కు పాదం మోపుతామని, అటువంటి వాటిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఒకసారి గంజాయి కేసులలో చిక్కుకుంటే జీవితం సర్వనాశనం అవుతుందని, ఇటువంటి వాటికి దూరంగా ఉండాలని విద్యార్థులకు హితవు పలికారు. మాదకద్రవ్యాల రవాణా, వినియోగం సమాచారం తెలిస్తే 9392918196 నెంబర్ కు తెలియజేయాలన్నారు.సమాచారం అందించిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. అనంతరం మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా విద్యార్థిని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణ , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


### కాకినాడ పోర్టులో నిలిపిన స్టెల్లా కార్గో నౌకలోని పిడిఎస్ బియ్యం గుర్తించిన నేపథ్యంలో

## జిల్లా కలెక్టర్ ఏర్పాటుచేసిన ఐదు ప్రభుత్వ శాఖల బృందం తిరిగి తనిఖీలు



ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

కాకినాడ లంగరు రేవులో నిలిపిన స్టెల్లా ఎల్ నౌకలోని కార్గోలో పిడిఎస్ బియ్యం గుర్తించిన నేపద్యంలో నౌకలో ఉన్న మొత్తం బియ్యాన్ని తనిఖీ చేసేందుకు 5 ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులతో కూడిన ప్రత్యేక తనిఖీ బృందాన్ని నియమించామని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ బృందంలో రెవెన్యూ, పౌరసరఫరాల శాఖ, పోలీస్, పోర్టు, కస్టమ్స్ శాఖలు, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ల నుండి మొత్తం 10 మంది అధికారులను సభ్యులుగా నియమించామని ఆయన తెలిపారు. రెవెన్యూ శాఖ నుండి పి.వి.వి.గోపాలకృష్ణ, పిఠాపురం తహశిల్దారు, పిఠాపురం, వి.వెంకటేశ్వరరావు, రెవెన్యూ ఇన్స్ పెక్టర్, పౌర సరఫరాల శాఖ నుండి యం.విజయ్ కుమార్, డిప్యూటీ తహశిల్దారు, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ నుండి టి.సత్యరాజ్, పి.నాగప్రసాద్, టెక్నికల్ అసిస్టెంట్లు, పోలీస్ శాఖ నుండి యం.వి.వి.రవీంద్రనాద్, ఎస్.కే.జానీబాషా సబ్ ఇన్స్ పెక్టర్లు, పోర్టు డిపార్టుమెంటు నుండి ఆఎంవి ప్రసాద్, ఆర్ వెంకటేశ్వరరావు, పోర్టు కన్జర్వేటర్లు, కస్టమ్స్ డిపార్టుమెంటు నుండి పి.శ్రీధర్, సూపరింటెండెంట్ ప్రత్యేక తనిఖీ బృందంలో సభ్యులుగా నియమించడం జరిగిందన్నారు. ఈ అధికారుల బృందం స్టెల్లా ఎల్ నౌకలో లోడ్ చేసి ఉన్న మొత్తం బియ్యాన్ని నిబంధనల ప్రకారం తనిఖీ చేసి సమగ్రమైన నివేదిక సమర్పిస్తుందని, ఈ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలియజేశారు.జిల్లా కలెక్టర్ నియమించిన 10 మంది అధికారుల ప్రత్యేక తనిఖీ బృందం బుధవారం ఉదయం కాకినాడ లంగరు రేవు అధీనంలో ఉన్న స్టెల్లా ఎల్ నౌకకు చేరుకుని అందులో ఉన్న బియ్యం తనిఖీ కార్యక్రమాన్ని ప్రారంభించింది.



## ప్లాస్టిక్ సర్జరీ విభాగంలో నిపుణులైన వైద్యులకు ఒక్కరోజు వర్క్ షాప్

### సీనియర్ వైద్యనిపుణులు డాక్టర్ కృష్ణారావు వెల్లడి

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



వైద్యశాస్త్రంలో అత్యంత కీలకమైన ప్లాస్టిక్ సర్జరీ విభాగంలో అధునాతన శాస్త్ర చికిత్సలకు అవసరమయ్యే విధంగా ప్లాస్టిక్ సర్జరీ విభాగంలో నిపుణులైన వైద్యులకు ఒక్కరోజు వర్క్ షాప్ నిర్వహిస్తున్నట్లు ప్లాస్టిక్ సర్జరీ విభాగం సీనియర్ వైద్యులు డాక్టర్ కృష్ణారావు వెల్లడించారు. బుధవారం స్థానిక జిజిహెచ్ కాన్ఫరెన్స్ హాల్ నందు ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో సూపరిండెంట్ డాక్టర్ ఎస్ లావణ్య కుమారి అధ్యక్షతన ఈ మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవ జన్మకు పరిపూర్ణమైన మానవ శరీరాన్ని ఆకృతిని వివిధ ప్రమాదాల మూలంగా చర్మంపై కలిగిన నష్టాన్ని ఈ ప్లాస్టిక్ సర్జరీ ద్వారా తిరిగి పూర్వ ఆకారాన్ని సంతరించుకునేందుకు ఈ ప్లాస్టిక్ సర్జరీ ఇవే భాగం కీలకమైన సేవలు అందిస్తుందని తెలిపారు. మారుతున్న ఆధునిక కాలంలో పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని వేగవంతమైన వైద్య సేవలు వైద్య రంగంలో ఆవిష్కరించబడ్డాయని వాటిని అందిపుచ్చుకుని నేటి తరం వైద్యులు రోగులకు విశేష సేవలు అందించేందుకు ఆస్కారం ఉంటుందని ఆమె తెలిపారు. దేశవ్యాప్తంగా ప్లాస్టిక్ సర్జరీకి విభాగంలో విశేష అనుభవం కలిగిన సుమారు 250 మంది వైద్య నిపుణులు మూడు రోజులు పాటు జరిగే కార్యక్రమాలకు హాజరు కానున్నట్లు ఆమె తెలిపారు. డిసెంబర్ 5 6 7 తేదీలలో స్థానిక ఆవరణలో ఉన్న ఫ్యాబిన్ కన్వెన్షన్ లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా ప్లాస్టిక్ సర్జరీ విభాగం వైద్యులు కృష్ణారావు మాట్లాడుతూ ఇటీవల కాలంగా కాస్మోటిక్ సర్జరీ తో ప్లాస్టిక్ సర్జరీ నీ పోల్చడం సరికాదన్నారు. కాస్మెటిక్ సర్జరీ కంటే వెయ్యి రెట్లు ఎక్కువ ప్లాస్టిక్ సర్జరీ ప్రాధాన్యత కలిగి ఉందని తెలిపారు. ఈ ప్లాస్టిక్ సర్జరీ ద్వారా గ్రామీణ ప్రాంత రైతుల్లో సంభవించే విద్యుత్ అగ్ని ప్రమాదాల కారణంగా శరీర ఆకృతి మారిన వ్యక్తులకు ప్లాక్టీస్ సర్జరీ విభాగం ద్వారా అందించే శాస్త్ర చికిత్సలో తిరిగి యధావిధిగా పూర్వ నేపథంలో శరీరా ఆకృతిని తిరిగి పొందచ్చని తెలిపారు. తల భాగం నుండి అరికాలు వరకు చర్మంపై కలిగిన నష్టాన్ని తిరిగి ప్లాస్టిక్ సర్జరీ ద్వారా పొందవచ్చని ఇందుకు అవసరమైన అవగాహన, శాస్త్ర సాంకేతిక విధానాన్ని అధునాతన వైద్య పరిజ్ఞానం సంపాదించేందుకు ఇటువంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం శుభ పరిణామం అని తెలిపారు. మూడు రోజులు పాటు నిర్వహించే ఈ కార్యక్రమాలకు డి ఎం ఈ, రంగరాయ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ డివి ఎల్ నరసింహ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ విష్ణువర్ధన్, కాకినాడ జిజిహెచ్ సూపర్ ఇండియన్ ఎస్ లావణ్య కుమారి, ఫోరెన్సిక్ విభాగ అధిపతి డాక్టర్ ఉమామహేశ్వరరావు, వివిధ శాఖల విభాగ అధిపతులు తమ సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ప్లాస్టిక్ సర్జరీ వైద్య నిపుణులు డాక్టర్ విష్ణు, జిజిహెచ్ ప్లాస్టిక్ సర్జరీ విభాగ వైద్యులు పాల్గొన్నారు.

## మా పై దుష్ప్రచారం చేసి పొట్ట కొట్టొద్దు :లారీ యాజమానుల నిరసన

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ




సామాజిక మాధ్యమాల్లో తమపై చేస్తున్న దుష్ప్రచారం తగదని అలా చేసి తమ బతుకులు, పొట్టలు కొట్టవద్దని లారీ ఓనర్స్ అసోసియేషన్ తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. మాధ్యమాల్లో తమను ఒక మాఫియాగా చిత్రీకరిస్తూ చేసిన ప్రసంగం తమను ఎంతగానో బాధించిందంటూ లారీ యజమానులు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం కాకినాడ సంజయ్ నగర్లో ఉన్న లారీ ఓనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో ఈ నిరసనను చేపట్టారు.ఈ సందర్భంగా లారీ అసోసియేషన్ అధ్యక్షుడు దాసరి శీనువాస రావు, కార్యదర్శి అల్లంరాజు, కోశాధికారి గణేశుల వాసుల ఆధ్వర్యంలో లారీ యజమానులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. కాకినాడ పోర్టుకు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే లారీలను రానివ్వకుండా అడ్డుపడి ఒక మాఫియా కేంద్రంగా మార్చారని చెప్పడం తగదంటూ వారు పేర్కొన్నారు. తమ పిల్లలు పెరిగి అనేక చోట్ల స్థిరపడ్డారని కాకినాడ పోర్టులో లారీ యజమానులు మాఫియాగా తయారయ్యారంటూ చెప్పడం ఏమిటంటూ వారు అడుగుతుండడంతో తమకు బాధగా అనిపించిందన్నారు. ప్రస్తుతం లారీల నిర్వహణ చాలా భారంగా మారిందని ఒక లారీపై సుమారు నాలుగు కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని వారికి వారిని మాఫియా కుటుంబంగా చిత్రీకరించడం తగదన్నారు. 1961 నుండి ఈ అసోసియేషన్ నిర్వహిస్తున్నామని నాటి నుంచి నేటి వరకు పోర్టుకి లారీ యజమానులుగా ఎంతో మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చామని వారు చెప్పారు. కరోనా సమయంలో తమ అసోసియేషన్ ద్వారా డ్రైవర్ల కుటుంబాలకు నిత్యవసర సరుకులు ప్రభుత్వంనకు పది లక్షల రూపాయల సహాయాన్ని అందించినట్లు వారు గుర్తు చేశారు. కరోనా సమయంలో తమ లారీ డ్రైవర్లు ప్రాణాలు తెగించి ప్రజలకు అవసరమైన నిత్య అవసరాలను చర్చిలో ప్రధానం పాత్ర పోషించారని చెప్పారు. తమపై చేస్తున్న దుష్ప్రచారంలో ఎటువంటి నిజం లేదని దీనిపై మీరు నిజనిర్ధారణ చేసుకోవాలని సూచించారు. తమపై మాధ్యమాల్లో చేస్తున్న దుష్ప్రచారం వల్ల చులకన భావం ఏర్పడి మా బ్రతుకు తెరువులు కోల్పోయే అవకాశం ఉందని అందువల్ల దుష్ప్రచారం మానుకోవాలని దాసరి శ్రీనువాస రావు, అల్లం రాజు, గణేశుల వాసులు వేడుకున్నారు.

## కాకినాడలో ఘనంగా ఘంటసాల జయంతి :




ప్రజాభూమి, కాకినాడరూరల్

"అమర గాయకుడు", "గానగంధర్వుడు" ఘంటసాల వెంకటేశ్వరరావు జయంతిని పురస్కరించుకొని డిసెంబర్ 4, 5 తేదీలలో ధర్మవర్ధిని ట్రస్ట్,చాగంటి సత్సంగము సంయుక్త నిర్వహణలో బ్రహ్మశ్రీ డాక్టర్ చాగంటి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో స్వర్గీయ ఘంటసాల వేంకటేశ్వరరావుకు నివాళి అర్పిస్తూ జరుగుతున్న ప్రత్యేక కార్యక్రమం "ఘంటసాల కంఠం,ఇగిరిపోని గంధం"
రెండు రోజులపాటు ఆకుండి లక్ష్మీ స్మారక గోశాల తిమ్మాపురం లో నిర్వహిస్తున్న ఘంటసాల జయంతోత్సవాలలో భాగంగా మొదటి రోజు కార్యక్రమాన్ని చాలా ఘనంగా నిర్వహించారు. తొలుతగా బ్రహ్మశ్రీ డాక్టర్ చాగంటి కోటేశ్వరరావు,శాంతా బయోటక్ అధినేత పద్మ భూషణ్ డా:కె.ఐ.వరప్రసాద రెడ్డి,ఘంటసాల కోడలు కృష్ణకుమారి ఈ కార్యక్రమానికి విచ్చేసిన సంగీత గాయకులు జ్యోతి ప్రజ్వలన చేసి స్వర్గీయ ఘంటసాల గారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంత రం బ్రహ్మశ్రీ డాక్టర్ చాగంటి కోటేశ్వర రావు స్వర్గీయ ఘంటసాల స్మారక ప్రసంగం చేస్తూ వారి గురుంచి అనేక విషయాలు ప్రస్తావిం ఉండేదని చాగంటి కోటేశ్వరరావు తెలియజేసారు.ఘంటసాల గారు పాడిన ఆణిముత్యాల లాంటి అనేక పాటలలో కొన్ని పాటల గురించి మాట్లాడుతూ భలే మంచి రోజు, శిలలపై శిల్పాలు చెక్కినారు,హిమగిరి సొగసులు, మనసున మనసై, తెలుగు వీర లేవరా వంటి పాటలు ఎంతో ప్రజాదరణ పొందాయని వారి పాటల గురుంచి వివరించారు.అదేవిదంగా ఆరోజుల్లో లవకుశ సినిమా అంత పెద్ద ఆదరణ పొందింది అంటే ఆ సినిమాలోని పాటలే ప్రధాన కారణమని చాగంటి కోటేశ్వరరావు తెలియజేసారు.ఘంటసాల దేశ భక్తి గురుంచి చెబుతూ ఆయన సంగీత కచేరీలు చేస్తూ ఆర్థికంగా స్థిరపడుతున్న రోజుల్లో తన అభివృద్ధి కన్నా దేశ ప్రయోజనమే ముఖ్యమని భావించి స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొని 18 నెలలు జైలు జీవితాన్ని గడపారని, ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేస్తూ పొట్టి శ్రీరాములు మరణించినప్పుడు శవయాత్రలో పాల్గొని తెలుగువారి ఆత్మగౌరవాన్ని చాటుతూ దేశ భక్తి గీతాలు పాడారని ఆయనలోని దేశ భక్తి గురుంచి వివరించారు.ఘంటసాల అనేక గులకరాళ్లలో సాలిగ్రామ లాంటి వారని ఎన్నో అవార్డ్ లతో పాటు మన దేశ రాష్ట్రపతి భవన్, ఐక్యరాజ్య సమితి నుండి ఎన్నో ప్రశంసలు పొందారని పర భాషలో పాడే అవకాశాలు వచ్చినా మాతృ భాష వలే పర భాషలో భావప్రకటనతో పాడే సౌలభ్యం ఉండదని తెలుగు పాటలు పాడడానికే ఇష్టపడేవారని చాగంటి ఘంటసాలను కొనియాడారు.స్వర్గీయ ఘంటసాల వారి గానంలో మానస పుత్రులు హైదరాబాద్ వాస్తవ్యులు ప్రముఖ గాయకులు శరచ్చంద్ర ,శ్రీ చంద్రతేజలు ఆద్యంతం హృద్యమైన ఘంటసాల పాటలతో వారే పాడుతున్నారా అన్నంతగా ఘంటసాల గారి సంగీత విభావరి శ్రోతులను ఎంతగానో అలరించింది.ఈ కార్యక్రమంలో అనేకమంది ఘంటసాల అభిమానులు,ధర్మవర్ధిని,చాగంటి సత్సంగ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గోవిందపురంలో సారా బట్టి పై దాడి వ్యక్తి అరెస్టు




ప్రజా భూమి జగ్గంపేట

కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సారా నివారణ గురించి గట్టి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దానిపై పెద్దాపురం సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ శ్రీహరి రాజు ఆధ్వర్యంలో జగ్గంపేట ఎస్సై ఈరోజు జగ్గంపేట మండలం మల్లి శాల గ్రామ శివారు గోవింద పురం రోడ్డు లో జగ్గంపేట ఎస్సై రఘునందన్ సారా బట్టి పై దాడి చేసి వై. అప్పికొండ వయసు 30 సంవత్సరాలు అని ఆసామిని అరెస్ట్ చేసి అతని వద్ద పది లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకొని 400 లీటర్ల ఊట ను ధ్వంసం చేయడం జరిగింది కేసు నమోదు చేసి ముద్దాయిని పెద్దాపురం గౌరవ కోర్టు లో ప్రవేశ పెట్ట గా ముద్దాయి కి 14 రోజులు రిమాండ్ విధించడం జరిగింది. ముద్దాయి ని సభ్ జైలుకు తరలించడం జరిగింది.

## ఒక వ్యక్తి వద్ద 9 సీసాలు,మహిళ వద్ద 8 మద్యం సీసాలు స్వాధీనం

ప్రజా భూమి పెద్దాపురం,




పెద్దాపురం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధి లో బుధవారం విస్తృతంగా దాడులు నిర్వహించారు.ఈ దాడుల్లో పెద్దాపురం మండలం లో చంద్రమాంపల్లి గ్రామం లో అక్రమ మద్యం సీసాలు అమ్ముతున్న ఒక వ్యక్తి వద్ద నుంచి 09 మద్యం సీసాలు స్వాధీన పరచుకుని, కేసు నమోదు చేయడం జరిగిందని మరియు జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామం లో ఒక మహిళ వద్ద నుంచి 08 మద్యం సీసాలు స్వాధీన పరచుకుని కేసు నమోదు చేయడం జరిగిందని పెద్దాపురం ఎక్సైజ్ సీఐ అర్జునరావు తెలిపారు, ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్సైలు చిట్టిబాబు మరియు ప్రసాదరావు, సిబ్బంది పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

## రెడ్డి గణపవరంలో పొలం పిలుస్తోంది

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



మండలంలోని రెడ్డిగణపవరం, బుట్టాయగూడెంలలో రైతులకు పొలం పిలుస్తోంది అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి డి.ముత్యాలరావు ఆధ్వర్యంలో బుధ వారం నిర్వహించిన ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ముత్యాలరావు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుతం ఖరీఫ్ కు సంబంధించి ధాన్యం కొనుగోలు జరుగుతుందని, రైతులందరూ ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారానే ధాన్యం అమ్మకం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఏర్పాటు చేసిన ఈ కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు కనీస మద్దతు ధర లభిస్తుందని చెప్పారు. ప్రస్తుతం రబీ సీజన్ కి సంబంధించి మొక్కజొన్న, వేరుశనగ, అపరాలు , పొగాకు వంటి పంటలు సాగు చేయడం జరుగుతుందని, ముఖ్యంగా వరి, మొక్కజొన్న, అపరాలు పంటలకు ఆయా రైతు సేవా కేంద్రాల ద్వారా పంటల భీమా చేయడం జరుగుతుందని చెప్పారు. వరి పంటకు ఒక ఎకరానికి 500 రూపాయలు, మొక్కజొన్న పంటకు ఒక ఎకరానికి 483 రూపాయలు, మినుము, పెసర వంటి పంటలకు ఎకరానికి 60 రూపాయలు ప్రీమియం చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. మరింత సమాచారం కోసం దగ్గరలో గల రైతు సేవా కేంద్రాలను సంప్రదించాలని తెలిపారు. అనంతరం రైతులతో కలిసి వరి, మొక్కజొన్న పంటలను పరిశీలించి తగిన సలహాలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్ర సహాయకులు కృష్ణ, మౌనిక, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఏ ఎస్ డి ఎస్ లో ప్రకృతి వ్యవసాయ శిక్షణ కార్యక్రమం

ప్రజాభూమి, వి.ఆర్.పురం




చింతూరు డివిజన్ లోని 26 పంచాయతీలలో పనిచేస్తున్న 60 మంది ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి, స్థానిక రేఖపల్లి ఏ ఎస్ డి ఎస్ కార్యాలయ సమావేశం నందు బుధవారం ఐదు రోజులపాటు నిర్వహించ నున్న ప్రకృతి వ్యవసాయ శిక్షణా కార్యక్రమంనీ ప్రారంభించారు. రైతు సాధికార సంస్థ–ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ మేనేజ్ నేచర్ ఫార్మింగ్ ప్రాజెక్టు యొక్క ముఖ్య ఉద్దేశం, లక్ష్యం గురించి ట్రైనేర్స్ వివరించారు. ప్రకృతి వ్యవసాయ ముఖ్య ఉద్దేశం రసాయన వ్యవసాయం వలన కలిగే నష్టాలు, దాని ప్రభావం వాతావరణ ఏ విధముగా ఉంటుందన్న దాని గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి ఏ ఎస్ డి ఎన్ జి ఓ డైరెక్టర్ గాంధీ బాబు, చింతూరు డివిజన్ ప్రాజెక్ట్ ఎడ్యుకేట్ బి కొండ, ఎన్ ఎఫ్ ఏ జ్యోతిర్మయి, ఎంటి భీష్మ, టీఓటీస్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్న తిరుపతిలో బయల్పడిన శిల్ప సంపద

### సెల్ఫోన్లో బంధించుకున్న భక్తులు




ప్రజా భూమి ప్రతినిధి, ద్వారకాతిరుమల

ఏలూరు జిల్లా ద్వారకాతిల మండలంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో అభివృద్ధి పనులు చేపడుతూ ఉండగా విశేషమైన శిల్పకళ బయలు పడింది. దేవస్థానానికి వచ్చిన భక్తులు ఒక్కసారిగా మంత్రముగ్ధులయ్యారు. ఆధునిక పరిజ్ఞానం లేని సమయంలోనే ఇంతటి నైపుణ్యం గల శిల్ప కళను ఎట్లా చెక్కారు అనేది అంతు పట్టిన రహస్యంగా ఉంది. వేలాది మంది భక్తులు కెమెరాలు, తో ఫోటోలు తీసుకుని తమ వద్ద బంధించుకున్నారు. ఇంతటి నైపుణ్యం గల శిల్పకలను భద్రపరచుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది అన్నారు.

## మద్యం కేసులు ఇరువురు అరెస్ట్

ప్రజా భూమి, కామవరపుకోట



కామవరపు కోట మండలంలో ఇరువురి పైన కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ ఎస్సై అబ్దుల్ ఖలీల్ చెప్పారు. డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్ &ఎక్సైజ్ ఆఫీసర్ (డీపీవు ) ఏలూరు జిల్లా ఆదేశాలు ప్రకారం మ్మెల్సీ ఎలక్షన్స్ సందర్భముగా "డ్రైడే" నిమిత్తం చింతలపూడి ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్ పరిది లో గల కామవరపుకోట మండలం తడికలపూడి గ్రామంలో దాడులు నిర్వహించగా తడికలపూడి గ్రామమునకు చెందిన మట్టపర్తి వీరభద్ర అను వ్యక్తి వద్ద నుండి (20) 180 ఎంల్ పరిమాణము గల డ్యూటీ పైయిడ్ డి పి ఎల్ మద్యం సీసాలును స్వాధీన పరుచుకొని కేసు నమోదు చేసినట్లు చెప్పారు. కామవరపుకోట గ్రామం లో వీరంరెడ్డి సురేష్ కుమార్ వద్ద నుండి (20) 180 ఎం ఎల్ పరిణామము గల డ్యూటీ పెయిడ్ ( డి పి ఎల్ ) మద్యం సీసాలను స్వాధీన పరుచుకొని వారిరువురు పై చెరొక బెల్ట్ షాపు కేసు నమోదు చేశారు.తడికలపూడి గ్రామం లో పాత బెల్ట్ షాపు నిర్వాహకుడు కేసు లో ముద్దాయి అయిన మట్టపర్తి వీరభద్ర మరల ఈ రోజు బెల్ట్ షాపు నిర్వహణ కేసులో పట్టుబడగా , అతనను 129 బి ఎన్ ఎస్ ఎస్ చట్టం ప్రకారం ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ తహసీల్దార్ కామవరపుకోట వారి ఎదుట హాజరు పరచి బైండ్ ఓవర్ నమోదు చేయగా , మొదట బైండ్ ఓవర్ బాండ్ ను ఉల్లంఘించి నందుకు మరియు సత్ప్రవక్తన లేనందున కారణమున చేత అతనికి 20,000/- వేల రూపాయలు జరిమాన విధించినట్లు చెప్పారు.ఈ దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ ఎస్.ఐ. అబ్దుల్ ఖలీల్, సిబ్బంది పాల్గొన్నారు.

## వీఆర్ పురంలో స్వల్ప భూకంపం

ప్రజాభూమి, వి.ఆర్.పురం

వి ఆర్ పురం లో బుధవారం ఉదయం స్వల్ప భూకంపం వచ్చింది, ఈ క్రమంలో భూకంపాన్ని గమనించిన ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. ఉదయం 7 గంటల 30 నిమిషాల ప్రాంతంలో మండలంలోని రేకపల్లి, విఆర్ పురం వడ్డీగూడెం, చింతరేవు పల్లి తదితర గోదావరి పరివాహక ప్రాంతాల్లో ఒక పది సెకండ్ల పాటు భూమి కంపించింది. భూమి కనిపించిన సమయం సమయంలో ఇంటి మీద రేకులు అదరటం, కోతులు రేకులను ఊపుతున్న ఏమో అని కొంతమంది బయటకు వచ్చి రేకుల పైకి చూసేసరికి, అక్కడ ఏమి కనిపించకపోవడం అంతలోనే తేరుకొని భూమి కంపించింది అని మండల ప్రజలు గుర్తించారు. స్వల్ప భూకంపం రావడంతో ఎటువంటి ప్రమాదం లేదని ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. వచ్చిన ఈ భూకంపం వల్ల రేకపల్లిలోని ఎక్కెల నాగేంద్రబాబు అనే అతని ఇంటి రేకులు అదరటం, గమనించిన ఆయన హుటాహుటిన బయటకు వచ్చి చూసేసరికి అక్కడ ఏమి కనిపించలేదు, ఈ క్రమంలో స్వల్పంగా వచ్చిన ఈ భూకంపం వల్ల ఇంటి గోడలకు చిన్నచిన్న బీటలు ఏర్పడ్డాయి. మొత్తం మీద స్వల్పంగా వచ్చిన ఈ భూకంపం వల్ల మండల ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు.

## పోలవరం మండలం కొత్తపట్టిసీమలో పశువైద్యశాల నూతన భవనం నిర్మాణానికి చర్యలు చేపట్టండి.

**పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ కు మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశం. ఏలూరు ఎంపీ మహేష్ కుమార్ విజ్ఞప్తికి స్పందించిన మంత్రి అచ్చెన్నాయుడు.**

ప్రజా భూమి ప్రతినిధి, ఏలూరు



పోలవరం మండలం కొత్తపట్టిసీమలో పశువైద్యశాల నూతన భవనం నిర్మాణానికి చర్యలు చేపట్టాలని వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్య శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ ను ఆదేశించారు. కొత్తపట్టిసీమలో 1977లో స్థాపించిన పశువైద్యశాల ద్వారా ఆరు పంచాయతీల పరిధిలోని 5 వేల పశువులకు చికిత్స అందిస్తున్నారని, గతంలో నిర్మించిన భవనం ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకున్న నేపథ్యంలో నూతన భవనం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఇటీవల మంత్రిని కలిసి వినతి పత్రం అందజేశారు. పాడి పరిశ్రమను ప్రోత్సహించే క్రమంలో పశువులకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి వీలుగా వెటర్నరీ ఆసుపత్రికి నూతన భవనం మంజూరు చేయాలని పోలవరం ప్రాంత ప్రజల తరఫున ఎంపీ మహేష్ కుమార్ మంత్రిని అభ్యర్థించారు. ఎంపీ మహేష్ కుమార్ వినతికి సానుకూలంగా స్పందించిన మంత్రి అచ్చెన్నాయుడు ఈ మేరకు పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ కు ఆదేశాలు జారీ చేశారు. తన విన్నపానికి తక్షణం స్పందించి ఆదేశాలు జారీ చేసిన మంత్రికి ఎంపీ మహేష్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

## పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించకపోతే మరో విద్యుత్ ఉద్యమం తప్పదు.

ప్రజాభూమి,బుట్టాయగూడెం.

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించకపోతే మరో విద్యుత్ ఉద్యమం తప్పదని సిపిఐ జిల్లా కమిటీ సభ్యుడు ధర్ముల సురేష్ అన్నారు. రాష్ట్రంలో విద్యుత్ స్మార్ట్ మీటర్ల ఏర్పాటు, పెంచిన విద్యుత్ చార్జీలపై బుధవారం తహసిల్దార్ కార్యాలయం ఎదుట సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పి వై ఎల్ జిల్లా నాయకుడు తగరం బాబురావు అధ్యక్షతన జరిగిన సభలో ధర్మల సురేష్ మాట్లాడుతూ 2000 సంవత్సరంలో జరిగిన విద్యుత్ ఉద్యమాన్ని గుణపాఠంగా తీసుకోకుండా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మరొకసారి భారీస్థాయిలో విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై పెనుభారం వేసిందని విమర్శించారు.

ట్రూ ఆఫ్ చార్జీల పేరు మీద యూనిట్ కి 92 పైసలు పెంచడాన్ని, విద్యుత్ స్మార్ట్ మీటర్ల ఏర్పాటుపై మండిపడ్డారు. గత ఎన్నికల ముందు కూటమిలో ఉన్న పార్టీలు తెలుగుదేశం, జనసేన, బిజెపి అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచబోమని పెద్ద ఎత్తున ప్రచారం చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీని తుంగలో తొక్కి ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో యూనిట్ కి 92 పైసలు కరెంటు చార్జీలు పెంచడం దుర్మార్గమైన చర్య అన్నారు. పేద, మధ్యతరగతి వర్గాలపై కోలుకోలేని భారం పడుతుందని




ఆందోళన వ్యక్తం చేశారు. 2000 సంవత్సరంలో విద్యుత్ చార్జీలు పెంచిన చంద్రబాబుకి వ్యతిరేకంగా ఆనాటి ప్రతిపక్ష, వామపక్ష పార్టీలు పెద్ద ఎత్తున జరిగిన ఆందోళన కార్యక్రమాలలో ముగ్గురు వ్యక్తులు అమరులయ్యారని గుర్తు చేస్తూ, చంద్రబాబుకు ఇప్పటికి గుణపాఠం రాలేదని విమర్శించారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందించ వలసిన ప్రభుత్వం ఒక వ్యాపారస్తుడి లాగా వ్యవహరించడం సరైనది కాదన్నారు. విద్యుత్ మీటర్ కు అప్లై చేసుకున్నప్పుడే కొంత సొమ్మును అడ్వాన్స్ గా కట్టించుకుంటారని, అది కాకుండా ఇప్పుడు పేద మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి చేయడానికి ముందే రీఛార్జ్ చేసుకొని, వాడుకోవాలని చెప్పడం ప్రజాస్వామిక పద్ధతిలో ప్రభుత్వ పరిపాలనగా కాకుండా కార్పొరేట్ సంస్థల చెప్పు చేతల్లో ఉన్న పరిపాలనగా ఉందన్నారు. స్మార్ట్ మీటర్లు ఏర్పాటును వెంటనే ఉపసంహరించాలని, పెంచిన విద్యుత్ రేట్లను తగ్గించాలని లేని ఎడల ప్రజా ఆగ్రహాన్ని ఈ మూడు పార్టీలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు కారం రాఘవ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల మీద విద్యుత్ ఛార్జీల భారం, నిత్యవసర వస్తువుల ధరలు పెంపు, జిఎస్టి భారాలు వేయడంపై ధ్వజమెత్తారు. ఆదాని, అంబానీల కోసమే స్మార్ట్ మిటర్లు, విద్యుత్ ఛార్జిలు పెంచడం వంటివి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయని, వీటికి వ్యతిరేకంగా మరో బషీర్బాగ్ ప్రజా ఉద్యమం నిర్మాణం చేపట్టాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు కెవి రమణ, ఉపాధ్యక్షులు సరియం రామ్మోహన్, పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు ఈ.భూషణం, పి ఓ డబ్ల్యు జిల్లా నాయకురాలు కె.రామలక్ష్మిప్రసంగించారు. బుట్టాయిగూడెంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. రామ నరసయ్య భవనం నుండి ప్రారంభమైన ప్రదర్శన బసుస్టాఫ్ కన్నాపురం రోడ్డు మీదుగా తహసిల్దార్ కార్యాలయంవరకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పి డి ఎస్ యు నాయకులు బన్నె వినోద్, పి వై ఎల్ కెచ్చేల పోతిరెడ్డి, ఏఐకేఎంఎస్ నాయకులు వడ్లమూడి వెంకటేశ్వరరావు, గురుగుంట్ల గంగిరెడ్డి, నడిపి రాజు, కె.ప్రతాప్, దాడి మారయ్య, పాయం ముకరాజు, ఉకే వీర్రాజు, కట్టం శంకరయ్య, తదితరులు నాయకత్వం వహించారు.

## భూకంపంతో ఒక్కసారిగా ఉలిక్కిపడ్డ ఏజెన్సీ వాసులు

### - ప్రాజెక్టు కింద ఉన్నగ్రామాల ప్రజలు ఆందోళన

ప్రజా భూమి ప్రతినిధి, ఏలూరు




నదీ పరివాహ ప్రాంతంలో భూ ప్రకం పనులు అలజడిలు సృష్టించాయి. ఒక్క సారిగా ఏం జరిగింది తెలుసుకుని లోపు ఉరుకులు పరుగులు పెట్టారు. ఖమ్మం జిల్లా ఆనుకొని జీలుగుమిల్లి, కామయ్యపాలెం, బుట్టాయిగూడెం, పోలవరం, భూ ప్రకంపలు వచ్చాయి. 50 సంవత్సరాలు ముందు వృద్ధులు చెప్పడమే తప్ప యువత చూసిన పాపన పోలేదు. నేడు జరిగిన సంఘటనతో ఈ ప్రాంతంలో కూడా భూ ప్రకంపన వస్తాయని తెలియడంతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు.వేలేరుపాడు, జంగారెడ్డిగూడెం పలు ప్రాంతాల్లో ఉదయం 7:30 గంటల సమయంలో 10 సెకండ్ల పాటు స్వల్పంగా భూప్రకంపణ లు వచ్చాయి. ఇదే మరింత ఎక్కువైనట్లయితే, ప్రాణ నష్టం, సంభవించే పరిస్థితి ఉందని వాపోతున్నారు తెలుగు రాష్ట్రాల్లో భూప్రకంపనలు కలకలం సృష్టించాయి. హైదరాబాద్, హనుమకొండ, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మణుగూరు, భూపాలపల్లి, చర్ల, చింతకాని, భద్రాచలం, విజయవాడ, జగ్గయ్యపేట, తిరువూరు, గంపలగూడెం పరిసర గ్రామాల్లో పలు సెకన్ల పాటు భూమి కంపించింది. దీంతో ప్రజలు భయంతో ఇళ్లు, అపార్ట్మెంట్ల నుంచి బయటకు పరుగులు తీశారు. జంగారెడ్డిగూడెంలో పలు అపార్ట్మెంట్లలో సామానులు కింద పడడంతో ఉరుకులు పరుగులు పెట్టారు. పలు బిల్డింగులకు కూడా బీటలు వారాయి. ఏది ఏమైనా నదీ పరివాహ ప్రాంతం తో పాటు, బొగ్గు నిక్షేపాలు, శుద్ధ నిక్షేపాలు, నేల స్వభావం తక్కువగా ఉన్న ప్రాంతాలలో ఈ ప్రకం పనులు ఎక్కువగా ఉన్నాయని చర్చిలు జరుగుతున్నాయి. ఇదే ప్రాంతంలోపోలవరం ప్రాజెక్టు కూడా ఉండడంతో జన సందోహంలో ఆందోళన చెందుతున్నారు. ప్రాజెక్టుకు అయితే పరిస్థితి ఏంటని దిగువ ప్రాంతపు ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

## ప్రొఫెసర్ చెంగయ్య పై దాడి

### దుండగులను అరెస్ట్ చేయాలి అని డిమాండ్ చేసిన బీఎస్పీ జిల్లా అధ్యక్షులు సుబ్బు భాయ్

ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్నంలో అంబేద్కర్ సెంటర్లో దుండగల నీ వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూనినాదాలు చేస్తూ రాష్ట్ర రోకో చేశారు.ఎస్ వియూనివర్సిటీలో క్రైస్తవ మతాన్ని ప్రచారం చేస్తున్నాడంటూ ప్రొఫెసర్ జంగయ్య ని కాలేజీ లోకి వెళ్లి బిజెపి గుండాలు బజరంగ్ దళ్ అతనిపై దాడి చేసి దుర్భాసలాడి ఇది ఆరంభం మాత్రమే ముందు ముందు చూస్తారు అంటూ హెచ్చరించిన దుండగులను అరెస్ట్ చేయాలని కాకినాడ జిల్లా అధ్యక్షులు మాత సుబ్రహ్మణ్యం సుబ్బు బాయ్అన్నారు అదేవిధంగా జిల్లా జనరల్ సెక్రెటరీ కండవెల్లి లోవరాజు మాట్లాడుతూ మతాల పేరుతో కులాల పేరుతో మానవ మనుగడకే ముప్పు తెచ్చే విధంగా ఉండే ఈ వైఖరి సమాజానికి ప్రమాదం అని దుండగులం వెంటనే అరెస్ట్ చేయాలని లేని పక్షంలో ఉద్రేకత పరిస్థితి తీసుకొస్తామని అన్నారు

## రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్తకొండ బాబుకు అన్నవరం ఆర్యవైశ్య సంఘం సత్కారం

ప్రజా భూమి జగ్గంపేట



ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గా ఎన్నికయిన కొత్త కొండబాబు ని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని ఆర్యవైశ్య ప్రముఖులు ప్రతిరోజు కలిసి శుభాకాంక్షలు తెలియజేసి సత్కరిస్తున్నారు. బుధవారం జగ్గంపేట ఆర్యవైశ్య సేవా సంఘ భవనంలో అన్నవరం ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ దాసరి నగేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబును ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. అన్నవరంలో వాసవి కళ్యాణ మండపం నిర్మించామని అక్కడ రూమ్స్, కళ్యాణ మండపం అందుబాటులో ఉన్నాయని ఎవరికైనా రుసుముతో అద్దెకిస్తామని తెలియజేసిన ప్రెసిడెంట్ దాసరి నగేష్ ఈ కార్యక్రమంలో ట్రెజరర్ దాసరి ప్రసాద్, సభ్యులు దాసరి గణేష్, దాసరి గణపతి, దాసరి కిషోర్, జయవరపు సత్య విహారి జగ్గంపేట ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్తంగా 136 వందే భారత్ రైళ్ల సేవలు అందుబాటులో ఉన్నాయి

**ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు లిఖిత పూర్వకంగా సమాధానం కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్.**

ప్రజా భూమి ప్రతినిధి,ఏలూరు



దేశ వ్యాప్తంగా 136 వందే భారత్ రైళ్ల సేవలు అందుబాటులో ఉన్నాయని కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ, సమాచారం, ప్రసారాలు, ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతికత శాఖా మంత్రి అశ్విని వైష్ణవ్ లోక్ సభలో ప్రకటించారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ బుధవారం లోక్ సభలో అడిగిన ప్రశ్నకు మంత్రి బదులిచ్చారు. వంద వందే భారత్ రైళ్ల టెండర్ ప్రక్రియ రద్దు వెనుక కారణాలేంటని, టెండర్లు రద్దు చేయడం వల్ల 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమంలో భాగంగా చేపట్టిన దేశీయ రైలు పరిశ్రమ అభివృద్ధిపై ప్రభావం చూపుతుందా అని ఎంపీ ప్రశ్నించారు. టెండర్లు రద్దు చేయడం వల్ల కొత్త రైళ్ల సేకరణలో మరింత జాప్యం, అడ్డంకులు ఏర్పడకుండా ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో తెలపాలని ఎంపీ అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. ప్రయాణీకులకు మెరుగైన ప్రయాణం అనుభవాన్ని అందించాలనే ఉద్దేశ్యంతో భారతీయ రైల్వే తొలిసారిగా దేశీయంగా తయారు చేసిన సెమీ-హై స్పీడ్ వందే భారత్ రైళ్లను ప్రవేశపెట్టిందని మంత్రి తెలిపారు. ఆధునిక కోచ్లు, అధునాతన భద్రతా లక్షణాలు, ప్రయాణీకుల సౌకర్యాలతో 2024 నవంబర్ 21 నాటికి భారతీయ రైల్వేల బ్రాడ్ గేజ్ (బి.జి.) ఎలక్ట్రిఫైడ్ నెట్వర్క్లో 136 వందే భారత్ రైలు సేవలు అందుబాటులో ఉన్నాయని, వందే భారత్ చైర్ కార్ రేక్ల తయారీ పురోగతిలో ఉందని బదులిచ్చారు.అంతేకాకుండా దీర్ఘ, మధ్యస్థ అంతర్-రాష్ట్ర ప్రయాణాలకు వందే భారత్ స్లీపర్ రైళ్లను కూడా ప్రవేశ పెడుతున్నామని, ప్రస్తుతం 10 వందే భారత్ స్లీపర్ రైళ్లు తయారీలో ఉన్నాయని, భారతీయ రైల్వేలు 50 వందే భారత్ స్లీపర్ స్లీపర్ రేక్ల ఉత్పత్తికి కూడా ఏర్పాటు చేసిందని, అదనంగా 200 వందే భారత్ స్లీపర్ రేక్ల తయారీకి సంబంధించిన కాంట్రాక్టులు కూడా టెక్నాలజీ పార్టనర్స్కు ఇచ్చినట్లు మంత్రి ప్రకటించారు

## కందుల వారి కుటుంబాన్ని పరామర్శించిన నెహ్రూ

ప్రజాభూమి గండేపల్లి.

గండేపల్లి మండలం జెడ్ రాగంపేట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కందుల కొండయ్య చౌదరి (బాబ్జి) తల్లి కందుల సూర్యకాంతం ఇటీవల మృతి చెందారు.జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ బుధవారం జెడ్ రాగంపేట కందుల బాబ్జి ఇంటికి వెళ్లి సూర్యకాంతం చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించి, బాబ్జి ని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట గండేపల్లి, జగ్గంపేట మండలాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతుల మోహనరావు, మారిశెట్టి భద్రం, జడ్ రాగంపేట సర్పంచ్ కందుల చిట్టిబాబు, రిటైర్డ్ ఎంఈఓ ఉదయ భాస్కర్ చౌదరి, కందుల వినయ్, ఉండవల్లి వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## ధర్మప్రచార భజన బృందంశిక్షణా సంస్థ.పి.తిమ్మాపురం

ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం పిఠాపురం మండలం ధర్మ ప్రచార భజన శిక్షణ సంస్థ పీ తిమ్మాపురం అధ్యక్షులు మరియు భజన గురువులు పి.ధర్మరాజు అధ్యక్షతన పి.దొంతమూరు జై హనుమాన్ మహిళా భజన సమాజం శిక్షణ ముగింపు కార్యక్రమం జరిగింది .ఈ బృందంలో పాల్గొన్న 20మంది మహిళలు సుమారు 50 కీర్తనలు 60రోజుల పాటు అభ్యసించి ఆలపిం చారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు శ్రీ తటవర్తి సుబ్బారావు, శ్రీ కె.వి.యస్.యస్.ప్రసాదుపాల్గొని ఆధ్యాత్మిక అంశాలు తెలియజేశారు. వారికి శిక్షణా ధృవీకరణ పత్రాలను గ్రామ పెద్దలు,ముఖ్య అతిథులు, గురువులు అందజేశారు.తదుపరి భజన గురువులను, ప్రోత్సాహకులు శ్రీ కీర్తి నాగ సత్యన్నారాయణ ని బృందం సభ్యులు సత్కరించారు.ఈ కార్యక్రమంలో భజన బృందం అధ్యక్షులు శ్రీమతి రాసంశెట్టి దుర్గా లక్ష్మి, కార్యదర్శి శ్రీమతి కుంచం ఆదిలక్ష్మి,కీర్తి సత్యవతి,జ్యోతి, రామ తులసి,వీరమణి, శివగంగ,సీత,కుమారి,సత్యవేణి, నాగలక్ష్మి, దుర్గాదేవి, దేవి,ఉలిశెట్టి కుమారి,లోవ లక్ష్మి సభ్యులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమ సమన్వయ కర్తగా శ్రీ కె.వి.యస్.యస్.ప్రసాదు వ్యవహరించారు.

## "మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య మూడో వర్ధంతి నివాళులర్పించిన ఆర్యవైశ్యస్ సభ్యులు"

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో పెద్దబజార్ రామకృష్ణ కళ్యాణ మండపంలో కొణిజేటి రోశయ్య మూడవ వర్ధంతి సందర్భంగా పుష్పమాల వేసి ఘనమైన నివాళులు అర్పించారు. అజాతశత్రువు,రాజకీయ చాణుక్యుడు ,మచ్చలేని నాయకులు అని,నేటి యువతరం రాజకీయం రోశయ్య ని చూసి నేర్చుకోవాలి అని అన్నారు. ముక్యంగా ఆర్యవైశ్యులు రాజకీయాలలోకి రావాలని రోశయ్య ఆకాంక్షించారు. రోశయ్య ఎప్పుడూ పదవులు కోసం పనిచేయలేదు అని,ఆయన నిస్వార్థమైన చేసిన సేవలకు రాష్ట్ర స్థాయిలో, జాతీయస్థాయిలో ఆయనను వెతుక్కుంటూ వచ్చాయని,రోశయ్య ని చూసి చాలా నేర్చుకోవాలి అని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఆర్యవైశ్య లు అధ్యక్షులు కేశవరపు కృష్ణ కొనియాడారు ఈ సందర్భంగా జిల్లా వాణిజ్య విభాగం సెక్రటరీ, కేతవరపు కృష్ణ,వాసవి కన్యకపరమేస్వరి ఆలయ అధ్యక్ష,సెక్రటరీ, ట్రెజరీ, దంగేటి సత్తిపండు, కంచర్ల నగేష్, కర్ణాటకాపు తాతాజి,పిఠాపురం మండలం ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ ఇమిడిశెట్టి నాగేంద్ర కుమార్ గారు,ప్రసాద్ గసురేష్ ,గుప్తా ,అనంత్ వాగు శ్రీను ,దత్తు,వీరబాబు విగ్నేష్ ,జగదీష్ ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

## బంగ్లా దేశ్ లో హిందువులపై ఊచ కోత
### తునిలో హిందూ సంఘాలు నిరసన

ప్రజా భూమి తుని



బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న మారణ కాండపై హిందూసంఘాలు కన్నెర్ర జేసాయి.బరి తెగించిన బంగ్లాదేశీయుల దాష్టీకాలు పరాకాష్టకు చేరుకున్నాయని ఆందోళన వెలిబుచ్చిన హిందూ సంఘాలు బంగ్లాదేశ్ లో జరుగుతున్న మారణహోమాన్ని నిరశిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలను అట్టుడిగించాయి ఇందులో భాగంగా ఇవాళ తుని పట్టణంలో విశ్వహిందూ పరిషత్,ఆర్ ఎస్. ఎస్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ జరిగింది.మార్కెట్ యార్డు నుంచి ప్రారంభమైన ర్యాలీ గొల్ల అప్పారావు సెంటర్ వరకు కొనసాగింది.తహాశీల్దార్ ప్రసాదరావుకు వినతి పత్రం అందజేశారు.ఈకార్యక్రమంలో ఎంవీ యూ కుమార్, డాక్టర్ పాండురంగారావు, వెలుగుల గోపాలకృష్ణ,కాదంబరి రామకృష్ణ,ఆకెళ్ల శాస్త్రి, నాగభూషణం,గేలం శ్రీను, ప్రసాద్,సత్య, నారాయణాచార్యులు పాల్గొన్నారు.

## తునిలో వైశ్య రాజు జ్యూవెలరీ షోరూం ప్రారంభోత్సవం
### తొలి రోజునే పోటెత్తిన కొనుగోలు దారులు



ప్రజా భూమి తుని

చాలెంజ్.. చాలెంజ్..బెస్ట్ ప్రైస్,బెస్ట్ క్వాలిటీ,బెస్ట్ డిజైన్.ఇది వైశ్య రాజు జ్యూవెలరీ చాలెంజ్.పసిడి మార్కెట్లో కాంపిటేటివ్ ప్రైస్, నాణ్యమైన బంగారం వైశ్య రాజు జ్యూవెలరీ స్పెషాలిటీ.వజ్ర వైడూర్యాలకు తలమానికంగా కొనుగోలు దారుల ఆదరాభిమానాలు చూడగొనిన వైశ్య రాజు జ్యూవెలరీ వ్యాపార రంగంలో అడుగు పెట్టిన అనతికాలంలోనే ఉత్తరాంధ్రలో వ్యాపార సామ్రాజ్యాన్ని నలుదిశలా విస్తరించింది.ఇప్పటికే ఉత్తరాంధ్రలో పది షోరూంల ద్వారా కొనుగోలు దారులకు చేరువైన వైశ్య రాజు జ్యూవెలరీ తన వ్యాపార సామ్రాజ్యాన్ని గోదావరి జిల్లా దరికి చేర్చింది.ఈనేపథ్యంలో తన 11వ షోరూంను తాండవ నదీతీరాన తుని పట్టణంలో ప్రారంభించింది. వైశ్య రాజు జ్యూవెలరీ షోరూం ప్రారంభోత్సవం అట్టహాసంగా జరిగింది

## షష్టి ఉత్సవాలకు బందోబస్తుపై ఏర్పాట్లు అడిషనల్ ఎస్పీ సమీక్ష

ప్రజాభూమి, గొల్లప్రోలు



గొల్లప్రోలు మండల పరిధిలో నిర్వహించనున్న షష్టి ఉత్సవాలకు బందోబస్తు ఏర్పాట్లపై బుధవారం అడిషనల్ ఎస్పీ ఎం జె వి భాస్కరరావు సమీక్షించారు. తాటిపర్తి, ఎ పి మల్లవరం గ్రామాలలోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాలను ఆయన సందర్శించారు. షష్టి ఉత్సవాల సందర్భంగాఏర్పాటు చేసిన బందోబస్తు గురించి అడిగి తెలుసుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయన వెంట పిఠాపురం సీఐ జి శ్రీనివాస్, గొల్లప్రోలు ఎస్ఐ రామకృష్ణ తదితరులున్నారు.

## సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకున్న జ్యోతుల
### దాసరి లోవరాజును సన్మానించిన శ్రీనివాస్

ప్రజాభూమి శంఖవరం

శంఖవరం గ్రామంలో గల శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని సాయి ప్రియ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, జిల్లా జనసేన కార్యదర్శి జ్యోతుల శ్రీనివాస్ దర్శించుకుని పూజలు నిర్వహించారు.ఆలయ కమిటీ సభ్యులు జ్యోతులకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. షష్టి మహోత్సవం పు రస్కరించుకొని ఆలయం వద్ద వారం రోజులగా సప్తాహ మహోత్సవం నిర్వహిస్తున్నారు. జ్యోతుల శ్రీనివాసుకు ఆలయ కమిటీ పుష్పగుచ్ఛం అందించి, శాలువ కప్పి సత్కరించారు. జ్యోతుల శ్రీనివాస్ మాట్లాడుతూ శంఖవరం గ్రామంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి వేడుకలు ఘనంగా నిర్వహించడం అభినందనీయమని, గ్రామం ఆధ్యాత్మికంగా చాలా అభివృద్ధి చెందిందని,ఆలయ అభివృద్ధిలో ప్రజల సహకారం, దాసరి లోవరాజు ప్రోత్సాహంతో ఆధ్యాత్మికంగా మంచి పేరు వచ్చింది అన్నారు. జ్యోతుల 5000 విరాళంగా అందజేశారు. అనంతరం ఆలయ ప్రోత్సాహకులు



దాసరిలోవరాజుకు జ్యోతుల శ్రీనివాస్ శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు ఈ కార్యక్రమంలో మేకల కృష్ణ, వెలుగుల రాంబాబు, జ్యోతుల సీతారాం, కంద శ్రీనివాస్, సాపిరెడ్డి బాబ్జి, తదితరులు పాల్గొన్నారు.

## హైందవ శంఖారావాన్ని విజయవంతం చేయాలి

ప్రజాభూమి, గొల్లప్రోలు



విజయవాడలో జనవరి 25న నిర్వహించనున్న హైందవ శంఖారావాన్ని విజయవంతం చేయవలసిందిగా విశ్వ హిందూ పరిషత్ నాయకుడు మణి కుమార్ పిలుపునిచ్చారు. గొల్లప్రోలులోని స్వామి వివేకానంద జ్ఞాన మందిరంలో నిర్వహించిన సమావేశంలో మణికుమార్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలు పూర్తయినా హిందువులకు తమ దేవాలయాలు తాము నిర్వహించుకునే స్వతంత్రత నేటికీ రాలేదన్నారు. హిందూ దేవాలయాలను ప్రభుత్వ నియంత్రణ నుండి విముక్తం చేసి స్వయం ప్రతిపత్తి కలిగిన ఒక ఉత్తమ ధార్మిక వ్యవస్థకు అప్పగిస్తూ వెంటనే చట్ట సవరణ చేయాలన్న లక్ష్యంతో విశ్వహిందూ పరిషత్ ఒక జాతీయోద్యమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఇందులో భాగంగానే విశ్వహిందూ పరిషత్ హైందవ శంఖారావానికి పిలుపునిచ్చిందన్నారు. హిందువులు లక్షలాదిగా తరలివచ్చి ఈ సభను విజయవంతం చేయవలసిందిగా మణికుమార్ కోరారు. ఈ సమావేశంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు వెంకటేశ్వరరావు, ఆర్ఎస్ఎస్ సుధాకర్, స్వచ్ఛ గొల్లప్రోలు కన్వీనర్ కొశిరెడ్డి రాజా, సభ్యులు కొమ్ము సత్యనారాయణ, కర్రి కొండలరావు, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## జీడిపిక్కల కార్మికులకు మద్దతు తెలిపిన అంగన్వాడీలు
### జీడిపిక్కల కార్మికుల ఉపాధి కాపాడాలని చెవిలో పువ్వులు పెట్టుకుని నిరసన

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



జీడి పిక్కల ఫ్యాక్టరీని పున ప్రారంభించాలని కోరుతూ గత నెల నుండి నిరసన తెలుపుతున్న కార్మికులకు అండగా తాము కూడా ఉంటామని తెలుపుతూ మండల అంగనవాడి కార్యకర్తలు, ఆయలు బుధవారం తమ మద్దత్తు తెలిపారు.ఏలేశ్వరం మండలంలో చిన్నంపేట రహదారిని ఆనుకుని ఉన్న ఇంటర్ స్నాక్ జీడిపప్పుల పరిశ్రమ కార్మికులు నిరసన 19 వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కార్మికులు పరిశ్రమ గేటు ముందు చెవిల్లో పువ్వులు పెట్టుకొని వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా కార్యదర్శిఇ.చంద్రవతి, వర్కింగ్ కమిటీ సభ్యుడు రోంగల ఈశ్వరరావు, రిపబ్లికన్ పార్టీ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోనాల లాజర్ మాట్లాడుతూ కార్మిక ఉద్యమాలలో కార్మికులు ఐక్యతతో ఉండాలని తద్వారా కార్మిక డిమాండ్లు పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. రాజకీయ నాయకులు కార్మికులను మోసగిస్తారని ఈ మోసాలకు కార్మికులు లోనుకాకుండా కాకుండా ఉండాలని అన్నారు. ఓ పక్క కొత్త పరిశ్రమలు లేక నిరుద్యోగులు ఎంతోమంది ఖాళీగా ఉన్న సందర్భంలో ఉన్న పరిశ్రమలు మూసేస్తే ఈ సమస్య మరింత తీవ్రతలు అవుతుంది .పరిశ్రమను తరిపించి కార్మికులకు ఉపాధి కాపాడాలని వారు అన్నారు .లేని పక్షంలో కార్మికులకు మద్దతు కూడగట్టి ఈ ఉద్యమాన్ని మరింత ఉదృతం చేస్తామని వారు అన్నారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీలు నాయకులు అల్లాడి లక్ష్మి,సిహెచ్. హేమలత,సత్య ,గనిలక్ష్మి, వెంకటలక్ష్మి, కార్మికులు అనిశెట్టి వీరబాబు, కే చక్రధర్ ,సిహెచ్. గోవిందు, ధర్మాజీ ,ఎస్ జయలక్ష్మి ,అన్నపూర్ణ, నాగలక్ష్మి ,జి .వరలక్ష్మి ,శివలక్ష్మి ,టి.దేవి పాల్గొన్నారు.

## "పిఠాపురం పాతగయ క్షేత్రంలో కార్తీక మాసంలో ఆ పరమశివుడికి కాసులు పంట"
### "కార్తీక మాసంలో స్వామివారి రూ: 46,72,463/లు ఆదాయం సమకూరింది"

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో ప్రసిద్ధిగాంచిన పాత గయ క్షేత్రం దేవదయ ధర్మదాయ శాఖ, శ్రీ కుక్కుటేశ్వర స్వామి వారి దేవస్థానం, పాదగాయా క్షేత్రం పిఠాపురం ది : 02-11-2024 వ తేదీ నుండి ది : 02-12-2024 వ తేదీ వరకు కార్తీక మాసం పిఠాపురం నియోజికవర్గ నాయకులు, పుర ప్రముఖ్యులు, ఉన్నాతాధికారులు, మీడియా మిత్రులు, భక్తులు, సేవా సంఘాలు మరియు అన్ని శాఖల అధికారుల సమనమయంతో భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా మేరుగైన ఏర్పాట్లు చేయగలిగాము అని భావించుచున్నాము.

అదే విధంగా కార్తీక మాసం 2024 రూ: 46,72,463/-లు ఆదాయం సమకూరింది. సదరు ఆదాయం కార్తీక మాసం %-% 2023 ఆదాయం కన్నా రూ: 9,77,013/-లు అధికం. కార్తీక మాసం %-% 2024 విజయవంతంగా నిర్వహించడంలో వారి సహాయ సహకారములు అందించిన పిఠాపురం నియోజికవర్గ నాయకులు, పుర ప్రముఖ్యులు, ఉన్నాతాధికారులు, మీడియా మిత్రులు, భక్తులు, సేవా సంఘాలు మరియు అన్ని శాఖల అధికారుల ప్రత్యేక దాన్యవాదములు తెలియజేసుకుంటూ ఇకపై దేవస్థాన%శీ% నందు నిర్వహించు ఉత్సవము మరియు కార్యక్రముములలో తమ సహాయ సహకారములు ఇలాగే కోనసాగించడం ద్వారా క్షేత్రమునకు వచ్చే భక్తులు ఇంకా మెరుగైన సౌకర్యములు కలిపించడంతో పాటు ప్రశాంతమైన ఆహ్లాదకరమైనకరమైన వాతావరణం శ్రీ స్వామి వార్ల అమ్మవార్ల దర్శనం కల్పించడంలో ఎటువంటీ రాజీలేకుండా పనిచేస్తాము అని దేవస్థాన సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి శ్రీ కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్ మరియు ఆలయ సిబ్బంది తెలియజేసీయున్నారు.

## శ్రీ ప్రతిభ విద్యాలయలో విద్యార్థులకు అవగాహన సదస్సు
### సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి
### ప్రత్తిపాడు ఎస్సై ఎస్ లక్ష్మీకాంతం



ప్రజా భూమి ప్రత్తిపాడు

ప్రత్తిపాడు మండలం ధర్మవరం శ్రీ ప్రతిభ విద్యాలయలో జిల్లా ఎస్పి విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు ప్రత్తిపాడు ఎస్సై ఎస్.లక్ష్మి కాంతం 8,9,10 వ తరగతుల విద్యార్థిని విద్యార్థులకు డిజిటల్ అరెస్ట్,సైబర్ నేరాలు,ఆన్లైన్ మోసాలు,ఈవ్ టీజింగ్,రోడ్డు ప్రమాదాల నివారణ,దొంగతనాల నివారణ చర్యలు,చట్టాల మీద అవగాహన వంటి పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీ ప్రతిభ విద్యాలయ అధినేత దాసం శేషారావు,ప్రధానోపాధ్యాయులు దాకే సత్యనారాయణ, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సోమవారం గ్రామంలో మహిళా అవగాహన సదస్సు



ప్రజా భూమి జగ్గంపేట

సోమవరం గ్రామం లో జడ్పీహెచ్ హైస్కూల్లో మహిళా ఎవేర్నెస్ ప్రోగ్రాం మరియు సైబర్ క్రైమ్ అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి ఎస్సై సతీష్, జగ్గంపేట CI YRK మరియు హెచ్ఎం కాంతారావు ,విద్యా కమిటీ చైర్మన్ సత్యనారాయణ ,టీచర్స్ శంకర్ ,రాంబాబు సుబ్రహ్మణ్యం, గౌరీ దేవి , పి శ్రీనివాస్ మహిళా పోలీస్ పుష్ప పాల్గొన్నారు. సైబర్ నేరాల గురించి ముఖ్యంగా డిజిటల్ అరెస్ట్ అనేది లేదని అలాగే ఆన్లైన్ మోసాల గురించి, రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని దొంగతనాలు నివారణ చర్యల గురించి , వివిధ రకాల చీటింగ్ ల గురించి తెలియజేయటం జరిగినది. విద్యార్థులు ఈవ్ టీజింగ్ పాల్పడరాదని , మత్తు పదార్థాలు మరియు పానీయాలకు దూరంగా ఉండాలని తెలియజేయడం జరిగింది. అలాగే కాకినాడ జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ గారు వివిధ సైబర్ నేరాల గురించి ఇచ్చిన వీడియోలను ప్రొజెక్టర్ ద్వారా వేసి చూపించడం జరిగింది.

## విశ్రాంతి ఉద్యోగులతో సబ్ ట్రెజరీ కార్యాలయంలో సమావేశం



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలంలోని విశ్రాంతి ఉద్యోగులు విధిగా తమ లైఫ్ సర్టిఫికెట్లను 2025 ఫిబ్రవరి నెలాఖరులోగా ప్రత్తిపాడు సబ్ ట్రెజరీ కార్యాలయంలో అందజేయాలని సబ్ ట్రెజరీ అధికారి ఎండి సలీం ఖాన్ పేర్కొన్నారు. ఈ మేరకు ప్రత్తిపాడు సబ్ ట్రెజరీ కార్యాలయంలో ఏలేశ్వరం మండలం విశ్రాంతి ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షన్ దారులు తమ పెన్షన్లను బ్యాంకు ద్వారా పొందేందుకు తప్పనిసరిగా తమ లైఫ్ సర్టిఫికేట్లను జనవరి 1 2025వ తేదీ నుండి ఫిబ్రవరి 28, 2025వ తేదీలోగా తమ కార్యాలయంలో సమర్పించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విశ్రాంతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఎండి ఇబ్రహీం ఖాన్ మాస్టారు, చిన్నప్రగడ సత్య గాంధీ, మజ్జితాపారావు, పి జోగురాజు, వెదురుపాక నారాయణరావు, గౌడతా రామచంద్రరావు, వి పుల్లయ్య, సిహెచ్ రేవతి తదితరులు ఉన్నారు.

## బదిరెడ్డి గోవింద్ జన్మదినం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు
### వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో వృద్ధులకు భోజనాలు పంపిణీ

ప్రజా భూమి ప్రత్తిపాడు

ఏలేశ్వరం నగర పంచాయతీ మూడో వార్డు కౌన్సిలర్,వైసీపీ యువ నాయకుడు బదిరెడ్డి సతీష్ గోవింద్ బాబు జన్మదినం సందర్భంగా వివేకానంద సేవా సమితి అధ్యక్షులు మైరాల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు.ప్రత్తిపాడులో పాదాలమ్మ తల్లి ఆలయం వద్ద గల శారదా వయో వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు సేవా సమితి సభ్యులు మైరాల నాగేశ్వరరావు,సారా శ్రీను చేతుల మీదుగా అన్నదానం చేశారు.ఈసందర్భంగా వృద్దులు సేవా సమితి సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ,ఈ రోజు పుట్టినరోజు జరుపుకుంటున్న బదిరెడ్డి గోవింద్ ఉన్నత శిఖరాలను అధిరోహించి ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆశీర్వదించారు.



ప్రజాభూమి రాజమహేంద్రవరం,

## అలయన్స్ సేవలు విస్తృత పరచాలి : డాక్టర్ చప్పిడి!

ప్రజాభూమి, రామచంద్రపురం.




అలయన్స్ సేవలు విస్తృత వరచాలని గ్రామస్థాయిలో కూడా క్లబ్బులు స్థాపించాలని సంస్థను మరింత బలోపేతం చేయాలని అలెన్సు క్లబ్స్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్ పర్సన్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు .అలయన్స్ జిల్లా 106 గవర్నర్ అలై వనం శ్రీనివాసరావు అధ్యక్షతన క్యాబినెట్ సమావేశం జట్టి గ్రాండ్లో జరిగింది గవర్నర్ వనుం శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎక్కువ మందిని జీవితకాలపు సభ్యులుగా చేయాలని మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని సూచించారు. ఇంటర్నేషనల్ డైరెక్టర్ మాటూర్ శిరీష మాట్లాడుతూ మనం చేసే సేవా కార్యక్రమాలు మన మ్యాగజైన్లను న్యూస్ ఛానల్ లోనూ వచ్చేటట్టు రిపోర్ట్స్ ఆర్ సి కి జెడ్ సి కి గవర్నర్ కి అలాగే ఇంటర్నేషనల్ కి కూడా పంపించాలని కోరారు ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ బుచ్చి రామ్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ కొయ్యన కుమారి సౌత్ మల్టిపుల్ జాయింట్ సెక్రెటరీ వరలక్ష్మి ఆర్ సిస్ జెడ్సిస్ దిలీప్ కుమార్ పూర్వ గవర్నర్ ముని రెడ్డి కృష్ణ ప్రసాద్ గ్రంధి లలిత భీమ,లీల తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన ట్రస్ట్ కి లక్ష రూపాయలు విరాళం!

ప్రజాభూమి, రామచంద్రపురం.



శ్రీ మాణిక్యంబ సమేత శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో ప్రతినిత్యం జరుగుచున్న అన్నదాన సమారాధనకు లక్ష రూపాయలు విరాళాన్ని ముప్పనపల్లె రామ తులసి ప్రకటించి అందజేశారు. ఈ మేరకు బుధవారం రామచంద్రపురం మండలం వెలంపాలెం గ్రామానికి ముప్పనపల్లి రామ తులసి కుమారుడు గణేష్, ఆయన కుమారుడు భార్గవ కృష్ణ , చేతుల మీదుగా అన్నదాన ట్రస్ట్ కు లక్ష రూపాయలును చెక్ రూపంలో ఆలయ కార్యనిర్వాహణాధికారిణి, సహాయ కమిషనర్ అల్లు వెంకట దుర్గా భవానికి అందజేసారు. ఈ సందర్భంగా రామ తులసితో పాటు ఆమె కుటుంబ సభ్యులను పలువురు అభినందించారు.

## గ్యాస్ సొమ్ములు ఖాతాలో పడకపోవడంతో ఆందోళన!

### రామచంద్రపురంఆర్డీవోకు ఫిర్యాదు.

### గ్యాస్ ఏజెన్సీ వద్ద గ్యాస్ వినియోగదారులు ఆందోళన.

ప్రజాభూమి ,రామచంద్రపురం.




ప్రభుత్వం ప్రకటించినట్లుగా గ్యాస్ వినియోగదారులకు 48 గంటల్లో సొమ్ములు ఖాతాల్లో పడటం లేదని కే. గంగవరం మండలానికి చెందిన పలువురు రామచంద్రపురం పట్టణంలో గల గ్యాస్ ఏజెన్సీ వద్ద ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం కోటిపల్లి గ్రామానికి చెందిన చిల్లె నాగేశ్వరావు ఆధ్వర్యంలో పలువురు గ్యాస్ వినియోగదారులు రామచంద్రపురం పట్టణంలో ఈ ఆందోళన వ్యక్తం చేశారురాష్ట్ర ప్రభుత్వం ఇటీవల గ్యాస్ వినియోగదారులకు ఉచిత గ్యాస్ పథకాన్ని ప్రక టించిది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా వినియోగదారులు గ్యాస్ బుక్ చేసుకుని తామే సొమ్ములు చెల్లించి తీసుకోవడం జరుగుతుండగా ప్రభుత్వం 48 గంటల వినియోగదారుల బ్యాంకు ఖాతాలకు సొమ్ములు జమ చేయడం జరుగుతుందని చెప్పడం విదితమే ఇలా ఉండగా సుమారు పది రోజులైనప్పటికీ గ్యాస్ వినియోగదారుల ఖాతాల్లో పడలేదని ఈ ఆందోళన చేపట్టారు. తక్షణమే తమ సొమ్ములు ఖాతాల్లోజమ చేసేలా చూడాలని రామచంద్రపురం ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి.

### అభ్యర్థులు ఎన్నికలు సజావుగా సాగేందుకు సహకరించాలి ఏ ఆర్ ఓ వెంకట్రావు

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



ఉమ్మడి తూర్పు- పశ్చిమగోదావరి జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గ ఎన్నిక సంబంధించి బుధవారం కాకినాడ కలెక్టరేట్ లో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, కాకినాడ జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకట్రావు .. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోటీలో నిలిచిన అభ్యర్థులతో సమావేశం నిర్వహించారు. డిసెంబర్ 5, గురువారం జరిగే పోలింగ్ ప్రక్రియ అంతా సజావుగా జరిగేందుకు అభ్యర్థులు సహకరించాలని ఆయన కోరారు. పోలింగ్ ప్రక్రియకు సంబంధించి అధికారి యంత్రాంగం చేసిన ఏర్పాట్లను, సూచనలను ఏఆర్వో వెంకటరావు అభ్యర్థులకు ఈ సందర్భంగా వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి తూర్పు- పశ్చిమగోదావరి జిల్లాల ఉపాధ్యాయు ఎమ్మెల్సీ పోలింగ్ సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. గురువారం ఉదయం 8:00గంటల నుంచి సాయంత్రం 04:00 గంటల వరకు జరిగే పోలింగ్ ప్రక్రియలో 16, 737 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకొనున్నారని ఇందుకు 116 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశామని ఆయన వివరించారు. మంగళవారం సాయంత్రంతో అభ్యర్థులు ప్రచారం చేసుకోవడం ముగిసిందన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల రెవిన్యూ డివిజన్ల పరిధిలో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల వద్ద నేడు ఉదయం 9:00 గంటల నుంచి పోలింగ్ సిబ్బందికి సామాగ్రి పంపిణీ ప్రారంభమైయిందన్నారు. పోలింగ్ ముగిసిన అనంతరం కాకినాడ జేఎన్టీయూ డా.బీఆర్.అంబేద్కర్ సెంట్రల్ లైబ్రరీ ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములో అభ్యర్థుల సమక్షంలో బ్యాలెట్ బాక్సులకు సీలు వేసి, భద్రపరచడం జరుగుతుందని ఆయన తెలిపారు. పోటీలో నిలిచిన ఐదుగురు అభ్యర్థులకు ఇప్పటికే గుర్తింపు కార్డులు అందించమన్నారు. అదేవిధంగా డిసెంబర్ 9న జరిగే కౌంటింగ్ ప్రక్రియకు సంబంధించిన కౌంటింగ్ ఏజెంట్ల వివరాలు 7వ తేదీలోపు సమర్పించాలని ఏఆర్వో వెంకటరావు అభ్యర్థులకు సూచించారు.

సమావేశంలో అభ్యర్థులు గంధం నారాయణరావు, కవల నాగేశ్వరరావు, పులుగు దీపక్, నామన వెంకటలక్ష్మి, బొర్రా గోపి మూర్తి తరఫున సాధారణ ఏజెంట్ పలివెల వీరబాబు, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి డీడీ డీ.నాగార్జున, కలెక్టరేట్ ఎన్నికల విభాగం ఉప తహసీల్దార్ ఎం.జగన్నాథం ఇతర ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నల్లజర్ల మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టరు ప్రశాంతి

### పోలింగు నిర్వహణా పై సూచనలను చేసినకలెక్టరు ప్రశాంతి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

బ్యాలెట్ పేపర్ ఉపయోగించి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియ నిర్వహిస్తున్న అధికారులు ఎన్నికల సిబ్బంది సజావుగా నిర్వహించేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు.బుధవారం మధ్యాహ్నం నల్లజర్ల నల్లజర్ల మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టరు ప్రశాంతి, అధికారులకి సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, గురువారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఓటర్ల ను ఓటు హక్కును వినియోగించు కునేందుకు అనుమతించాలన్నారు. బ్యాలెట్ పేపర్ ద్వారా ఓటు హక్కును వెయ్యనున్న దృష్ట్యా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తగిన గుర్తింపు కలిగి ఉన్న వారిని మాత్రమే పోలింగ్ కేంద్రాల లోకి అనుమతించాలని పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రంలోకి అనుమతించే ముందు ఓటర్ల జాబితా అనుసరించి ఓటర్ల ను అనుమతించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు ఖచ్చితంగా పాటించాలని, పోలింగ్ ఏజెంట్స్ కు జారీ చేసిన గుర్తింపు కార్డులను పరిశీలించడం, తగిన సీట్టింగ్ ఏర్పాటు చేసుకోవాలని పేర్కొన్నారు. మౌలిక వసతులు కల్పించడం పై దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలియ చేశారు. పోలింగు కేంద్రం లోకి వొచ్చే మార్గం, బయటికి వెళ్లే విడి విడిగా ఉండాలనీ, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలియ చేశారు.నల్లజెర్ల మండలం పరిధిలో ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకునేలా నల్లజర్ల మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు అన్ని ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ పోలింగు కేంద్రం పరిధిలో 127 మంది ఓటర్లు ఉండగా వారిలో పురుషులు 79 మంది మహిళలు 48 మంది ఉన్నట్లు తెలిపారు.



నల్లజర్ల మండలం తహసిల్దార్ పి. కృష్ణా రావు, ఎంపిడివో పి. సింహాద్రి రావు, ఎన్నికల నిర్వహణా పై కలెక్టరు సూచనలను ఇవ్వడం జరిగింది. కలెక్టర్ పర్యటనలో ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల పర్వంలో భాగంగా 48 గంటలు మద్యం అమ్మకాలు బంద్ చేయాలి

### ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ వై. చైతన్య మురళి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



ప్రోహిబిసన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ వై చైతన్య మురళి , తూర్పు గోదావరి జిల్లా ప్రోహిబిషన్ ఎక్సైజ్ అధికారి సి హెచ్. లావణ్య ఆదేశాల మేరకు 3 తేది సా 4 గంటల నుంచి 5 తేది సాయంత్రం 4 గంటలకు వరకు నగరములో ఏ 4 మద్యం షాపులు మరియు 2 బి బార్లు 48 గంటలు ముయటం జరిగినది. తదుపరి ఎక్సైజ్ నేరములు గురించి రాజ మహేంద్రవరం అర్బన్ నందు మాకు వచ్చిన సమాచారం మేరకు సుబ్బారావు పేట లో ఒక వ్యక్తిని అదుపులోనికి తీసుకోని తన వద్ద నుండి 1987 మద్యం సీసాలను స్వాదిన పరుచుకొని ఆ వ్యక్తిని అరెస్టు చేయడమైనది. తదుపరి మద్యము యొక్క విలువ రూ.3,67,460/- తదుపరి ఆ వ్యక్తిని రిమాండ్ కు పంపడం జరిగినది. ఈ దాడులలో రాజమహేంద్రవరం ప్రోహిబిసన్ అండ్ ఎక్సైజ్ ఇనస్పెక్టర్ రెడ్డి త్రినాద్ మరియు సబ్-ఇనస్పెక్టర్ సిహెచ్ రాజేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## 'నాస్' పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన ఏఎంవో !

ప్రజాభూమి, రామచంద్రపురం.



రామచంద్రపురం పట్టణంలో రత్నంపేట మున్సిపల్ ఉన్నత పాఠశాల నందు బుధవారం నిర్వహించిన నేషనల్ ఎచీవ్‌మెంట్ సర్వే(నాస్) పరీక్షా కేంద్రాన్ని సమగ్ర శిక్షా ఏఎంవో పి.రాంబాబు పరిశీలించారు. మండల విద్యాశాఖాధికారి ఎం.శ్రీనివాస్‌తో కలిసి ఆయన పరీక్షా కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను అంచనా వేసేందుకు ఎన్‌సీఈఆర్‌టీ ఆధ్వర్యంలో నాస్ పరీక్ష నిర్వహించామన్నారు. ప్రతి మూడేళ్లకు ఒకసారి ఎన్‌సీఈఆర్‌టీ ఆధ్వర్యంలో నాస్ పరీక్షను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా జిల్లాలో 104 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో 3,6,9 తరగతులకు పరీక్షను నిర్వహించగా, 2,391 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. 1,277 మంది బాలురు, 1,155 మంది బాలికలు నాస్ పరీక్షలో పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రానికి సీబీఎస్ఈ తరపున ఒక్కో అబ్జర్వర్ పర్యవేక్షణలో పరీక్ష నిర్వహణను పర్యవేక్షించారన్నారు. 104 పరీక్షా కేంద్రాల్లో 135 మంది ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లు పరీక్ష నిర్వహించినట్లు ఆయన తెలిపారు. పరీక్షను జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ షేక్ సలీం భాషా నేతృత్వంలో, డీసీఈబీ సెక్రటరీ బి.హనుమంతరావు, సీబీఎస్ఈ జిల్లా కోఆర్డినేటర్ లాల్సన్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు ఆయన తెలిపారు. రత్నంపేట మున్సిపల్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పరీక్షా కేంద్రంలో 3వ తరగతి విద్యార్థులు నాస్ పరీక్షలో పాల్గొన్నారు. హెచ్ఎం విత్తనాల సుబ్బారావు పాల్గొన్నారు.

## డిసెంబరు 10న కలెక్టర్ల కాన్ఫరెన్స్ శాఖల వారి ప్రగతిపై కలెక్టరు పి ప్రశాంతి సమీక్ష

### సమర్ధవంతంగా చూపే పనితీరు ఆధారంగానే ఫలితాలు ..కలెక్టర్ పి. ప్రశాంతి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



ప్రభుత్వం నిర్దేశించిన శాఖల వారీ లక్ష్య సాధనలో శాఖల వారీగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి స్పష్టం చేశారు.బుధవారం కలెక్టరు క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ అనుబంధ, సంక్షేమం, వైద్య ఆరోగ్యశాఖ, హౌసింగ్ , ఉపాధిహామీ , ఇంజనీరింగ్ తదితర విభాగాల జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వివిధ పనుల పురోగతి పై 100 రోజులు, 200 రోజుల కార్యాచరణ ప్రణాళిక నిర్దేశించడం జరిగిందన్నారు. ఆ క్రమంలో డిసెంబర్ 10 న రాష్ట్ర ముఖ్యమంత్రి సమక్షంలో జిల్లా కలెక్టర్ లతో సమావేశం నిర్వహించనున్నారని తెలియ చేశారు. మీ మీ శాఖలు నిర్దేశించిన లక్ష్యాలను సాధించడంలో ఇతర అనుబంధ శాఖల సమన్వయంతో లక్ష్యాలను సమర్ధవంతంగా చేపట్టాల్సి ఉందన్నారు. క్షేత్ర స్థాయిలో పనుల పురోగతి, బడ్జెట్ కేటాయింపులు, పెండింగు బిల్లులు, అత్యవసరంగా చేపట్టవలసిన పనులు, రాష్ట్ర స్థాయి నుంచి రావలసిన అనుమతులు తదితర అంశాల ఆధారంగా పిపిటి రూపొందించి అందచేయాలని కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. ప్రతి శాఖ నిర్దేశించిన లక్ష్యాలను సాధించడంలో సమర్ధవంతంగా చూపే పనితీరు ఆధారంగా ఫలితాలు ఉంటాయన్నారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా ప్రణాళిక అధికారి ఎల్ అప్పల కొండ , జిల్లా వ్యవసాయ అధికారి డి ఎమ్ హెచ్ వో కే. వెంకటేశ్వర రావు, జిల్లా ఆర్ అండ్ బి అధికారి ఎస్ బి వి రెడ్డి, డ్వామా పిడి ఎమ్. నాగ మహేశ్వర రావు, జిల్లా పాఠశాల విద్యాధికారి కె . వాసుదేవ రావు, ఐ జి డి ఎస్ పి డి కే విజయ్ కుమారి, జిల్లా బ గిరిజన సంక్షేమ అధికారి కె ఎన్ జ్యోతి, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ఎమ్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## బత్తుల వారి రజస్వల వేడుక హాజరై చిరంజీవి శ్రీ లక్ష్మి హే మజా శ్రీని ఆశీర్వదించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట నియోజకవర్గం గోకవరం మండలం వెదురుపాక గ్రామానికి చెందిన గోకవరం మండలం ఐటీడీపీ చాంపియన్ బత్తుల శ్రీనివాస సారంగదరుడు (ఎస్ బాబు) శ్రీమతి జయల ప్రథమ కుమార్తె శ్రీలక్ష్మి హేమజ శ్రీ రజస్వల వేడుక కోరుకొండ రోడ్ లోని బూరుగుపూడి ద్వారకామాయి గార్డెన్స్ లో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు,జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ గారు, కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ గారు హాజరై చిరంజీవిని ఆశీర్వదించి దీవెనలు అందించారు. ఆయన వెంట ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, చదరం చంటిబాబు, జీను మణిబాబు, నీలం శ్రీను, దేవరపల్లి మూర్తి, బుర్రి సత్తిబాబు, వేములకొండ జోగారావు, మండపాక అప్పన్న దొర, దాపర్తి సీతారామయ్య, బద్ది సురేష్ జగ్గంపేట నియోజకవర్గం లోని నాలుగు మండలాల నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఫోరెన్సిక్స్ మ్యాగజైన్ మూడవ సంచిక ఆవిష్కరణ



ప్రజా భూమి గండేపల్లి

ఆదిత్య ఫోరెన్సిక్ సైన్స్ కాలేజ్ గండేపల్లి మండలం సూరంపాలెం వారు రూపొందించిన భారతదేశపు మొట్టమొదటి ఫోరెన్సిక్ సైన్స్ ఆధారిత ద్వైమాసిక పత్రిక ఫోరెన్సిక్స్ మూడవ సంచికను పెద్దాపురం డిఎస్పి డి శ్రీహరి రాజు ప్రారంభించారు. ఫోరెన్సిక్ అవగాహనను పెంపొందించడంలో మ్యాగజైన్ యొక్క కీలక పాత్రను హైలైట్ చేస్తూ శ్రీహరి రాజు తన అభినందనలను తెలియజేసారు. మరియు భవిష్యత్ ఎడిషన్‌లకు మరియు చట్ట అమలు మరియు మ్యాగజైన్ మధ్య సహకారానికి మద్దతు ఇస్తానని హామీ ఇచ్చారు. ఫోరెన్సిక్ టెక్నిక్‌లు మరియు కేస్ స్టడీస్‌లో విలువైన అంతర్దృష్టులను అందించినందుకు పత్రిక జాతీయ గుర్తింపును పొందుతూనే ఉంది. ఈ కొత్త ఎడిషన్ మునుపటి సంచికలకు వచ్చిన అద్భుతమైన స్పందనను అనుసరిస్తోందని కళాశాల ప్రిన్సి పల్ విలాస్ అనిల్ చవాన్ తెలియజేసారు.ఈ ఆవిష్కరణ లో వైస్ ప్రిన్సిపాల్ నాగేశ్వర్రావు,హెచ్ఓడీ ఉదయనాధ్,దర్శన్ మురళి పాల్గొన్నారు.

## ఆదిత్యవిశ్వవిద్యాలయంలో న్యాయ సదస్సు



ప్రజా భూమి గండేపల్లి

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విశ్వవిద్యాలయం ఐసీసీ కమిటీ నిర్వహించిన న్యాయ దినోత్సవం మరియు వరకట్న వ్యతిరేక దినోత్సవం సందర్భంగా న్యాయ సదస్సు నిర్వహించారు.ఈ సదస్సు ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం విద్యార్థులలో మహిళల హక్కులు మరియు రక్షణ విధానాలపై అవగాహన పెంచడం లక్ష్యంగా నిర్వహించబడింది అని విశ్వవిద్యాలయం డిప్యూటీ ప్రో-చాన్సలర్ డా ఎం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దాపురం ప్రధాన సివిల్ జడ్జి జి హర్ష వర్ధన్ విచ్చేసి, న్యాయ పరమైన సాధికారత రాజ్యాంగ అంశాలు యొక్క ప్రాముఖ్యతను వివరించారు.తన ప్రేరణాత్మక ప్రసంగంలో హర్ష వర్ధన్ లింగ సమానత్వం మరియు పురోగామి సమాజ నిర్మాణంలో మహిళల కీలక పాత్ర గురించి విలువైన సందేశాలను పంచుకున్నారు.

## మైనర్ బాలిక ఆచూకీ తెలియజేయండి!

ప్రజాభూమి ,రామచంద్రపురం.



రామచంద్రపురం పట్టణం చిన్న మసీదు వీధికి చెందిన మైనర్ యువతి షేక్ జాస్మిన్ ఆచూకీ తెలిసినవారు తెలియ జేయాలని రామచంద్రపురం పోలీసులు ఒక ప్రకటనలో తెలియ జేశారు.

17 సంవత్సరాలు వయసుగల ఆమె గత నెల 13వ తేదీ ఉదయం 9 గంటల సమయం నుండి కనబడలేదని షేక్ జానీ ఇచ్చిన రిపోర్టు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేయడం జరిగిందని, ఆచూకీ తెలిసిన వారు ఈ ఫోన్ నంబర్లకు, 9440796589, ఎస్సై రామచంద్రపురం,పోలీస్ స్టేషన్ నెంబర్ 08857 242333 తెలియజేయాలని కోరారు.

## ఇక అలా చేస్తే రేషన్ కార్డు రద్దు హెచ్చరించిన తహశీల్దార్

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం తహశీల్దార్ చిరంజీవి బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో రేషన్ కార్డు దారులను తీవ్రంగా హెచ్చరించారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న రేషన్ బియ్యాన్ని అమ్ముకుంటే రేషన్ కార్డు రద్దు చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యం కొనడమే కాదు అమ్మడం కూడా తీవ్రమైన నేరమని రేషన్ కార్డ్ దారులను చిరంజీవి హెచ్చరించారు. పశ్చిమ ప్రకాశం ప్రాంతంలో అత్యధికంగా రేషన్ దందా జరుగుతుందని దీనిని అడ్డుకట్ట వేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన అన్నారు

## మర్యాదపూర్వకంగా కలసిన ఏపీఎన్జీ జీవో సంఘం సభ్యులు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం మర్యాదపూర్వకంగా ఎమ్మార్వో కె చిరంజీవి ని వారి కార్యాలయంలో కలసి అభినందించిన ఏపీఎన్జీ జీవో అసోసియేషన్ సంఘం మరియు ఏపీ ట్రెజరీ అసోసియేషన్ సంఘం ఇతర ఉద్యోగులు ఈ సందర్భంగా మార్కాపురం జేఏసీ చైర్మన్ డాక్టర్ బి.వి శ్రీనివాస్ శాస్త్రి మరియు సహాయ ఖజానాధికారి కెనడీ మాట్లాడుతూ ఉత్తమ ఉద్యోగి అవార్డు ప్రధమంగా మార్కాపురం మండలానికి చిరంజీవి తహసిల్దార్ కి గౌరవ మార్కాపురం సబ్ కలెక్టర్ చేతుల మీదుగా ఇవ్వడం ఈ మండలానికి గర్వకారణంగా ఉందని ఉద్యోగులందరూ సంతోషంగా ఉన్నారని రెవెన్యూ సేవలను ప్రజలకు అందించడంలో మార్కాపురం తాసిల్దార్ ఎల్లవేళలా ముందుంటున్నారని ప్రశంసించారు

## పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా ఏవో దేవురెడ్డి శ్రీనివాసులు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం మండలం లో పొలం పిలుస్తు%శీ%ది కార్యక్రమం లో ఆముదం, కంది, అలసంద పంటలను పరిశీలించిన ఏ.ఓ దేవిరెడ్డి శ్రీనివాసులు బుధువారం మండలంలోని నాయుడుపల్లి, పెద్ద యాచవరం గ్రామాల యందు పొలంపిలుస్తుంది కార్యక్రమం ఏ.ఓ దేవిరెడ్డి శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా ఆముదం పంటను పరిశీలించి సస్యరక్షణ చర్యల గురించి రైతులకు వివరించడం జరిగింది. కంది, అలసంద, పంటల యందు మారుకా మచ్చలపురుగును గమనించి ఉధృతిని బట్టి నివారణకు ఒక ఎకరానికి క్లోరో పైరిపాస్ 50% ఈ.సీ.ఏ300 %ఎశ్రీ% లేదా ఇమామేక్టిన్ బెంజోయేట్ ఏ100 గ్రామ్స్ లేదా ఫ్లూబెండామైడ్ఏ5%శ్రీ% ఎమ్మెల్ లేదా ఇండోగ్జాకార్బ్ 150ఎమ్మెల్ దూడలకు బ్రూసెల్లోసిస్ టీకా వేయడం జరుగుతుందని తేపియజేసారు. ఈ కార్యక్రమంలో నాయుడుపల్లి, పెద్ద యాచవరం గ్రామాల రైతుసేవా కేంద్రం సిబ్బంది పావనేశ్వరి మరియు రైతులు పాల్గొన్నారు.

## మానసిక వికలాంగుల స్కూల్ పిల్లలకు ఉచిత డెంటల్ పరీక్షలు పేదలకు ఉచిత సేవ చేయడమే నా లక్ష్యం డాక్టర్ నాగ సౌమ్య

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పట్టణంలోని రెడ్డి సంఘం అధ్యక్షులు కాశిరెడ్డి నాయన ఆశ్రమ గౌరవ అధ్యక్షులు మానవతా సేవా సంస్థ ఆర్గనైజర్ బంగారమ్మ దేవస్థానం అధ్యక్షులు గుంటక సుబ్బారెడ్డి కుమార్తె పుట్టినరోజు సందర్భంగా. డాక్టర్ నాగ సౌమ్య %దీణూ%. కోర్సు పూర్తి చేసి తన తండ్రి చూపిన సేవ మార్గంలోనే నడుచుకుంటూ తన మొట్టమొదటి వైద్యాన్ని స్ఫూర్తి వెల్ఫేర్ సొసైటీ స్కూల్ పిల్లలకు చికిత్స చేయడం జరిగింది అనంతరం పిల్లలకు కావలసిన మందులు పంపిణీ చేయడం జరిగింది అనంతరం పిల్లలకు భోజనం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వెన్న వెంకట రెడ్డి కందుల బలరామిరెడ్డి సాదుల యోగి రెడ్డి వెల్ఫేర్ సొసైటీ ప్రిన్సిపాల్ ఎస్ కే భాను ఉపాధ్యాయులు షేక్ అప్తర శైలజ లక్ష్మి శివరామేశ్వరి అనిత కంప్యూటర్ ఆపరేటర్ రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ఇకపై అలా చేస్తే రేషన్ కార్డు రద్దు: తర్లుపాడు తహశీల్దార్

ప్రజాభూమి మార్కాపురం



తర్లుపాడు మండల తహశీల్దార్ యు.విజయ భాస్కర్ రేషన్ కార్డుదారులను తీవ్రంగా హెచ్చరిం చారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న రేషన్ బియ్యాన్ని అమ్ముకుంటే రేషన్ కార్డు రద్దు చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యం కొనడమే కాదు అమ్మడం కూడా తీవ్రమైన నేరమని రేషన్ కార్డ్ దారులను విజయ భాస్కర్ హెచ్చరించారు. పశ్చిమ ప్రకాశం ప్రాంతంలో అత్యధికంగా రేషన్ దందా జరుగుతుందని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయని తెలిపారు.

## పాదయాత్ర చేస్తూ శబరిమల కు బయలుదేరిన అయ్యప్ప దీక్షాపరుడికి చిరు సత్కారం

ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం పట్టణం నుండి యం నారాయణ స్వామి అయ్యప్ప దీక్ష చేపట్టి 108 రోజులు పూర్తి చేసుకొని ఇరుముడి కట్టుకొని శబరిమల కు పాదయత్ర చేస్తూ ఇరుముడిని అయ్యప్ప స్వామి కి చెల్లించుటకై బయలు దేరి తర్లుపాడు గ్రామానికి సాయంత్రం చేరుకున్నారు, యం నారాయణ స్వామిని దొండేటి గురువారెడ్డి, అయ్యప్ప దీక్షాపరులు సాలువతో పూల మాలతో సత్కరించారు ఈ కార్యక్రమం లో బళ్లాని కృష్ణ,కుందురు అంజిరెడ్డి, చేతుల మాలకొండయ్య పాల్గొన్నారు



## బంగ్లాదేశ్ లో హిందువులకు రక్షణ కల్పించాలి హిందూ సంఘాల భారీ నిరసన

ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం పొరుగునే ఉన్న బంగ్లాదేశ్లో మైనార్టీలైన హిందువులను చిత్రహింసలకు గురి చేస్తున్న సంఘటనల పట్ల హిందూ సంఘాలు తీవ్ర నిరసన వ్యక్తం చేశాయి. బంగ్లాదేశ్ లో హిందువులపై దాడులను నిరసిస్తూ బుధవారం మార్కాపురం పట్టణంలో పలు హిందూ సంఘాల ప్రతినిధులు నిరసన ప్రదర్శన నిర్వహించి, సబ్ కలెక్టర్ కు మెమోరాండం అందజేశారు. పట్టణం లోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి దేవస్థానం నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు నిరసన ప్రదర్శన నిర్వహించిన అనంతరం సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ జిల్లా గౌరవ అధ్యక్షులు గోపాలుని హరిహరరావు, జిల్లా అధ్యక్షులు ఇమ్మడిశెట్టి చిన్న వీరారావులు మాట్లాడుతూ బంగ్లాదేశ్ లోని హిందూ




దేవాలయాల పైన, హిందూ దుకాణాల పైన, హిందూ కుటుంబాల పైన మెజార్టీ వర్గీయులైన ముస్లింలు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు భారత ప్రభుత్వం వెంటనే బంగ్లాదేశ్ పాలకులపై, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భారతదేశంలో మైనార్టీలకు హక్కులు కల్పిస్తూ రక్షణ కల్పిస్తుంటే బంగ్లాదేశ్లో మైనార్టీలను తీవ్రంగా అణిచి వేయడాన్ని ఆయన తప్పుపట్టారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు యక్కలి కోటేశ్వరరావు, నర్లా వెంకటరెడ్డి, బిజెపి నాయకులు పివి కృష్ణారావు, దేవిశెట్టి చంద్రశేఖర్, ఇస్కాన్ ప్రతినిధులు గాయం దశరథ రామిరెడ్డి, కిషోర్,హిందూ సంఘాల ప్రతినిధులు నారాయణ చార్యులు, అశోక్, మేడ ప్రసాదు, రామకృష్ణ,అపర్ణ పాల్గొన్నారు.



## నూటికి నూరు శాతం రైతులందరితో ప్రకృతి వ్యసాయమే లక్ష్యం

ప్రజాభూమి,రామచంద్రపురం



తిరుపతి జిల్లాలోని రామచంద్రపురం మండలం ఎంఎంఎస్ కార్యాలయంలో గ్రామ సంఘం లీడర్స్ మరియు బుక్ కీపర్స్ ఈసీ మెంబర్స్ కు రెండు రోజులపాటు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా ప్రకృతి వ్యసాయ ప్రాజెక్టు మేనేజర్ షణ్ముఖం మాట్లాడుతూ గ్రామంలో ఉన్నటువంటి రైతులందరూ ప్రకృతి వ్యవసాయాన్ని పూర్తిస్థాయిలో చేసి పౌష్టిక ఆహారాన్ని పొందుతూ తక్కువ ఖర్చుతో రైతులు ఎక్కువ ఆదాయాన్ని పొందుతూ వారు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలియజేయడం జరిగింది. రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ ఇన్పుట్స్ ఏ విధంగా తయారు చేసుకోవాలి ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండిస్తున్నటువంటి ఏటీఎం మోడల్స్ ఏ గ్రేడ్ మోడల్స్ మరియు డిఆర్పిఎస్ మోడల్స్ పై పూర్తి శిక్షణ ఇస్తూ ప్రకృతి వ్యవసాయ ఇన్పుట్స్ వారికి ప్రదర్శన రూపంలో చూపిస్తూ తయారీ విధానాన్ని క్లుప్తంగా నేర్పించడం జరుగుతుందని ఈ ట్రైనింగ్ సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. ఈ పద్ధతులన్నీ కూడా అందరూ నేర్చుకుని వారి గ్రామంలో ప్రకృతి వ్యవసాయాన్ని ముందుకు తీసుకెళ్లాలని తెలియజేశారు. డిఆర్డిఏ పిడి శోభన బాబు గ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ ఉద్యమాన్ని మహిళా సంఘాల ద్వారా ముందుకు తీసుకెళ్లాలన్నా ఉద్దేశంతో ప్రభుత్వం భారీ ఎత్తున ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తుందని వివరించారు కావున గ్రామంలో ఉండేటువంటి రైతులందరూ నూటికి నూరు శాతం ప్రకృతి వ్యవసాయం చేయించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తుందని తెలియజేస్తూ గ్రామంలోని ప్రతి సహాయ సహకార మహిళా సంఘాలు మహిళ ప్రకృతి వ్యవసాయాన్ని నూటికి నూరు శాతం చేస్తూ వారి కుటుంబ ఆరోగ్యం తో పాటు నేల ఆరోగ్యం ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ ప్రతి మహిళ ఒక వ్యాపారావేత్తగా ఏర్పడి ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను మార్కెటింగ్ చేసుకునే విధంగా ప్రతి మహిళా ఆలోచించాలని ఈ రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని ఈ శిక్షణను సద్వినియోగం చేసుకొని వారి గ్రామాలలోని రైతులందరికీ తో పూర్తిస్థాయిలో నూటికి నూరు శాతం ప్రకృతి వ్యవసాయం చేయించే విధంగా గ్రామైక సంఘం లీడర్లు ఈసీ మెంబర్స్ బాధ్యత వహించి ఆ గ్రామాన్ని 100% ప్రకృతి వ్యవసాయం గ్రామంగా రూపొందించాలని ప్రకృతి వ్యవసాయంలో పండించినటువంటి ఉత్పత్తులను లోకల్ మార్కెటింగ్ ఏ విధంగా చేసుకోవచ్చు ఆ గ్రామంలో పండించినటువంటి ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు ఆ గ్రామంలోని సభ్యులందరూ కూడా వినియోగించుకొనేవిధంగా ఎలా ప్లాన్ చేయాలి. ఈ లోకల్ మార్కెటింగ్ ని ఎలా ముందుకు తీసుకెల్లె విషయాల పైన ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్పి భానుమర్తి, ఏపీవో గురుమూర్తి, పట్టాభి రెడ్డి, దుర్వాసులు నాయుడు, విమల,మధు, నీలమ్మ, రంగయ్య,సీసీలు , సంఘమిత్రాలు , ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఎన్ ఎక్స్ కార్నర్ ల్యాబ్ ప్రారంభోత్సవం ..!

ప్రజా భూమి,చంద్రగిరి:

స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చంద్రగిరిలోని శ్రీ పద్మావతి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో ఎన్ఎక్స్- కార్నర్ ల్యాబ్ నీఘనంగాప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా మండల విద్యాశాఖాధికారిని లలిత కుమారి పాల్గొని ల్యాబ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రగిరి లోని ఉన్నత పాఠశాలలో ఎన్ ఎక్స్-కార్నర్ ల్యాబ్ ను ప్రారంభోత్సవం చేయడం చాలా ఆనందంగా ఉందని, గత రెండు సంవత్సరాలనుండి షెల్ ఇండియా సహకారం తో స్మైల్ ఫౌండేషన్ వాళ్ళు తిరుపతి జిల్లా లోని 38 పాఠశాలకి ఐక్యరాజ్య సమితి ప్రతిపాధించిన ప్రాపంచిక సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై అవగాహన కల్పిస్తూ స్టెమ్ శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని తద్వారా విద్యార్థులకి సైన్స్ ప్రాజెక్ట్ పై అవగాహన పెరిగి నూతన ఆలోచనా విధానాలతో కొత్తగా ప్రాజెక్ట్స్ తయాచేస్తూ భవిష్యత్ తరాలకి అవసరమైన సదుపాయలను ఎలా అందించాలో తెలుసుకోగలుగుతున్నారని, కొత్తగా ఒక్కొక పాఠశాలకి 2 లక్షల విలువ చేసే (స్మార్ట్ టి.వి ,లాప్ టాప్, ఇన్వెర్టర్, సైన్స్ ప్రాజెక్ట్స్ మెటీరియల్, కార్నర్ పెయింటింగ్) ఎన్ ఎక్స్-కార్నర్ ల్యాబ్ తిరుపతి జిల్లాలోని 10 పాఠశాలల్లో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అందులో చంద్రగిరిలో శ్రీ పద్మావతిజిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ల్యాబ్





ఏర్పాటు చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు. అనంతరంపాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ షెల్ మరియు స్మైల్ ఫౌండేషన్ వారు ఇలాంటి మరెన్నో సహకారాలు తమ పాఠశాల విద్యార్థులకు అందించాలని కోరుతూ వారికి హృదయపూర్వక ధన్యవాదములు తెలియచేసారు. ఈ కార్యక్రమానికి స్మైల్ ఫౌండేషన్ ప్రతినిధి లోకేశ్వరి మరియు రఫీ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఈరోజు ఇంత విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలుపుతూ, ఇలాంటి సహాయ సహకారాలతో ముందుకు వెళ్తూ మరిన్ని విజయాలు అందుకుందామని ఆశభావం వ్యక్తం చేశారు. కార్యక్రమానికి పాఠశాల ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు, సిబ్బంది, పాఠశాల కార్యనిర్వహణ కమిటీ సభ్యులు, విద్యార్థిని, విద్యార్థులు, స్మైల్ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.



## తన దాతృత్వాన్ని చాటుకున్న దొడ్ల కరుణాకరరెడ్డి ..!


ప్రజా భూమి,చంద్రగిరి:

చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోనితుమ్మలగుంట గ్రామపంచాయతీ ఉప్పరపల్లి కి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు ముని భాస్కర్ కుమార్తె వివాహానికి తుమ్మలగుంట చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు దొడ్ల కరుణాకర్ రెడ్డి బుధవారం రూ. 25000 నగదు,వస్త్రాలు అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రచార కార్యదర్శి దొడ్ల కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ముని భాస్కర్ పార్టీకి చేసిన సేవలు కొనియాడాతూ ఇలాంటి వ్యక్తిని కోల్పోవడం పార్టీకి తీరని లోటని ముని భాస్కర్ కుటుంబానికి తుమ్మలగుంట టీడీపీ నాయకులు ఏ ఆపద వచ్చినా మేమంతా వారి కుటుంబ సభ్యులకు తోడుంటామని దొడ్ల కరుణాకర్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పార్లపల్లి భాను కుమార్ రెడ్డి, శేఖర్, నవీన్ రాయల్, అయ్యప్ప, హరి, ఉమాపతి, ముఖేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంపై విజి'లెన్స్' నిఘా....!!విభాగాల వారీగా లావాదేవీలపై ఆరా

ప్రజాభూమి, హిందూపురంటౌన్

హిందూపురం మున్సిపల్ కార్యాలయంపై విజిలెన్స్ అధికారులు ప్రత్యేక నిఘా ఉంచినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ముఖ్యంగా గతంలో ఇక్కడ పనిచేసిన ఓ ముఖ్య అధికారి ప్రస్తుతం ఇక్కడ విధులు నిర్వహిస్తున్న విభాగ అధికారి కలిసి వినియోగంలో లేని బ్యాంకు ఖాతాల నుండి లక్షల్లో నిధులు స్వాహా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అవినీతి జరిగిన విభాగం పై విజిలెన్స్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించినట్లు సమాచారం. దీనికి తోడు మిగిలిన విభాగాలపై సైతం ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. పురపాలక సంఘంలో పరిపాలన సౌలభ్యం కోసం ఆరు విభాగాలు ఉన్నాయి. ఇందులో రెవెన్యూ విభాగం పురపాలక సంఘ వ్యాప్తంగా ఇంటి పన్ను, నీటి పన్నుతో పాటు పురపాలక సంఘ ఆధీనంలో ఉన్న వాణిజ్య భవనాలకు సంబంధించిన అద్దెలను వసూలు చేసి పురపాలక శాఖ ఖాతాకు జమ చేస్తారు. ట్రేడ్ లైసెన్స్ సంబంధించిన పన్నులను పారిశుద్ధ్య విభాగం వసూలు చేసి పురపాలక శాఖకు జన చేయడం జరుగుతుంది. వీటితో పాటు పెద్ద మొత్తంలో పట్టణ ప్రణాళిక విభాగం వాణిజ్య సముదాయ భవనాలు, గృహ నిర్మాణాలు, అపార్ట్ మెంట్, లే అవుట్స్ పురపాలక శాఖ పరిధిలో చేపడితే నిబంధనల మేరకు ఫీజులను విధించి, ఆ నిధులు పురపాలక ఖాతాలకు జమ చేయిస్తారు. ఈ నిధులతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వల నుంచి ప్రత్యే నిధులు రావడంతో పాటు 15వ ఆర్థిక సంఘ నిధులు, అమృత్ పథకం నిధులు ఇలా అభివృద్ధి కోసం కోట్లాది రూపాయాలు నిధులు వస్తాయి. వచ్చిన నిధులను పట్టణంలో ప్రజా అవసరాల కోసం చేపట్టే




అభివృద్ధి పనులను కౌన్సిల్ ఆమోదం జరిగి, టెండర్ ద్వారా అభివృద్ధి పనులు చేపడతారు. పనులు పూర్తి అయిన అనంతరం ఇంజనీరింగ్ విభాగం చేసిన పనులు నాణ్యతను పరిశీలించి, ఎంత పని చేశారు అని పుస్తకాల్లో రికార్డు చేసిన అనంతరం బిల్లులను మంజూరు కోసం అకౌంట్స్ విభాగానికి పంపడం జరుగుతుంది. ఈ నిధులు పురపాలక సంఘంలో వివిధ పద్దుల కింద ఉన్న నిధుల నుంచి చెల్లింపులు జరుగుతాయి. అయితే గతంలో పట్టణ అభివృద్ధి కోసం బి.ఆర్. జి. ఎఫ్, 13వ ఆర్థిక సంఘం, కరువు నిధులు ఇలా పెద్ద ఎత్తున కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు హిందూపురం పురపాలక సంఘానికి వచ్చాయి. ఖర్చు చేసి మిగిలిన నిధులు ఆయా ఖాతాలోనే ఉన్నాయి. ఈ నిధులు ఎన్ని ఉన్నాయి...?, ఏ నిధులు ఉన్నాయి..?, మిగిలిన నిధులు ఏ పద్దు కింద ఖర్చు చేయాలని అనే విషయాలు ఆకౌంట్స్ విభాగం, మున్సిపల్ కమిషనర్ లకు మాత్రమే తెలుస్తుంది. ఇలా వచ్చి మిగిలిన నిధులు అప్పట్లో ఖర్చు చేయక పోవడంతో ఆయా ఖాతాల్లో అలాగే ఉన్నాయి. ఆ బ్యాంకు ఖాతాలు సైతం వినియోగంలో లేవు (నాన్ ఆపరేటీవ్ ఆకౌంట్స్), ఈ ఖాతాలపై ఏడాది క్రితం ఇక్కడ విధులు నిర్వహించిన ఓ ముఖ్య అధికారి కన్ను పడింది. ఈ నిధులను ఏలాగైనా కాజేయాలని అకౌంట్స్ విభాగం అధికారితో కలిసి ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు. బినామీ పేర్లతో ఖాతాలో ఉన్న నిధులను స్వాహా చేసినట్లు పెద్ద ఎత్తున ఆరోపణ వ్యక్తం అవుతున్నాయి. వీటితో పాటు ఇతర ఖాతాల్లో ఉన్న నిధులను దోపిడి చేయడానికి ప్రత్యేక డిడిఓ అకౌంట్ ను సైతం ప్రారంభిం చి పెద్ద ఎత్తున మున్సిపల్ నిధులను దిగ మింగినట్లు విమర్శలు ఉన్నాయి. ఈ నిధులతో పాటు గత ప్రభుత్వంలో వార్డు పరిధిలో జరిగే కార్యక్రమాలతో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం కోసం ఆయా సచివాలయాలకు వచ్చిన నిధులను సైతం అడ్మిన్ కార్యదర్శులను ఆదేశించి, ఆ నిధులను సైతం డ్రా చేయించి మొత్తం డబ్బులు దిగమింగిన ఆ ముఖ్య అధికారి అడ్మిన్ కార్యదర్శుల చేతుల్లోకి మిఠాయి బాక్సులను పెట్టి పంపారు. ఇలా పురపాలికలో ఉన్న నిధులను అడ్డదారిన దోచుకోవడానికి ఎన్ని అవకాశాలు ఉంటే అన్ని చోట్ల ఆ ముఖ్య అధికారి పావులు కలిపినట్లు విమర్శలు ఉన్నాయి. ఈ విషయాలు బయటకు పొక్కడంతో ఓ ఆర్టీఐ కార్యకర్త అకౌంట్స్ కు సంబంధించి పూర్తి వివరాలతో సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారం కోరినప్పటికీ ఏడాది గడిచినా ఇంత వరకు ఇవ్వలేదు. ఇదే విష యాలపై విజిలెన్స్ అధికారులు అన్ని వివరాలతో ఓ విభాగంపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. త్వరలో మున్సిపల్ కార్యాలయంలో తనిఖీలు నిర్వహించే అవకాశాలు ఉన్నట్లు అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. విజిలెన్స్ అధికారులు ప్రత్యేకంగా తనిఖీలు నిర్వహించి పూర్తిస్థాయిలో పరిశీలిస్తే నిజానిజాలు బయటపడతాయని పేర్కొంటున్నారు.

## ‘సీజ్ ద షిప్’ పేరిట మూవీ టైటిల్



ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నోటి వెంట వచ్చిన మాట ఇప్పుడు ఓ సినిమాకు టైటిల్గా మారింది. ఇటీవల కాకినాడ పోర్టులో తనిఖీల సందర్భంగా ఆయన ‘సీజ్ ద షిప్’ అనే ఆదేశాలు ఇవ్వడంతో అప్పటినుంచి ఈ వాక్యం వైరలవుతోంది. తాజాగా తెలుగు ఫిల్మ్ ఛాంబర్లో ఓ సినీ నిర్మాత రూ.1100 చెల్లించి ‘సీజ్ ద షిప్’ అనే టైటిల్ను రిజిస్టర్ చేసుకున్నారు.

## రాజకీయ ఉనికి కోసం హమాలి కూలీల ఉపాధిపై వేటు తగదు

### రేషన్ బియ్యం అక్రమ రవాణాపై అన్ని కంపెనీలు, రైస్ మిల్లుల పై తనిఖీలు నిర్వహించాలి

### ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



కాకినాడ పోర్ట్ లో నిత్యం అనేక వేలమంది హమాలీ కూలీలు ఉపాధి పొందే వారని, ప్రస్తుతం హమాలి కూలీలకు ఉపాధి కరువైందని, రాజకీయ ఉనికి కోసం హమాలీ కూలీలు పై వేటు తగదని ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. కాకినాడ పోర్ట్ లో నిత్యం ఎగుమతులు దిగుమతులు జరుగుతూ ఉంటాయని, పోర్టును నమ్ముకుని అనేక వేలమంది హమాలి కూలీలు ఆధారపడి జీవిస్తున్నారని, కాకినాడ పోర్టు నుండి బియ్యం ఇతర దేశాలకు ఎక్స్పోర్ట్ చేయడానికి కాకినాడలో అనేక కంపెనీలు ఉన్నాయని, ఇతర దేశాలకు బియ్యం ఎక్స్పోర్ట్ పై కస్టమ్స్ అధికారుల పర్యవేక్షణ ఉంటుందని, అధికారులు పర్మిషన్ లేకుండా ఒక్క బస్తా కూడా ఇతర దేశాలకు ఎక్స్పోర్ట్ జరగదని, రేషన్ బియ్యం అక్రమ రవాణా జరిగితే ఆ బాధ్యత అధికారులు దేనిని వారిని సస్పెండ్ చేయాలని ఆయన అన్నారు. కాకినాడలో ఉన్న హమాలీ కూలీలు పగలుపూట మాత్రమే ఎగుమతులు దిగుమతులు పనులు చేస్తూ ఉంటారని, రాత్రి సమయంలో బియ్యం ఎక్స్పోర్ట్ చేస్తున్న కంపెనీలపై తక్షణమే తనిఖీలు నిర్వహించాలిని, స్థానికులకే మొదట ప్రాధాన్యత కల్పించి హమాలీలకు ఉపాధి భరోసా కల్పించాలని, ప్రభుత్వం మంజూరు చేస్తున్న రేషన్ బియ్యం కాకినాడ జిల్లాలో ప్రముఖ వ్యాపారవేత్తలు పేరుగాంచిన రైస్ బ్రాండ్ గల కంపెనీలు పిడిఎస్ బియ్యం కొంటున్నారని, ఆయా కంపెనీలపై తనిఖీలు చేయడానికి అధికారులు సాహసించడం లేదని, ప్రభుత్వానికి ఇప్పటికైనా చిత్తశుద్ధి ఉంటే, ప్రభుత్వం మంజూరు చేస్తున్న రేషన్ బియ్యం అక్రమ రవాణాన్ని అడ్డుకోవాలని, రేషన్ బియ్యం కొంటున్న అన్ని కంపెనీలపై, పేరుగాంచిన ప్రముఖ వ్యాపారవేత్తల రైస్ మిల్లులపై తనిఖీలు నిర్వహించాలని, దళారీ వ్యవస్థ స్థలను రూపుమాపాలని అప్పుడే అక్రమ రవాణాన్ని అడ్డుకోవచ్చని, తనిఖీల పేరుతో పత్రికలు, ప్రచార ఆర్భాటాల కన్నా ఆచరణ జరగాలని, కాకినాడ పోర్టుతో సహా ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న అన్ని పోర్టులలో తనిఖీలు నిర్వహించాలని, ప్రసాద్ డిమాండ్ చేశారు.

## హైందవ శంఖారావానికి శ్రీ శ్రీ శ్రీ త్రిదండి రామానుజ చిన్నజీయర్ స్వామి వారి మంగళాశాసనాలు.



ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

స్థానిక భానుగుడి జంక్షన్లో క్రోమా కాంప్లెక్స్ పైన విశ్వహిందూ పరిషత్ కాకినాడ జిల్లా నాయకులు శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీ రామానుజ చిన్న జియర్ స్వామివారిని కలసి జనవరి 5 వ తేదీన జరుగబోయే హైందవ శంఖారావం గురించి వివరించారు హైందవ శంఖారావం కార్యక్రమఫలితాలు సఫలీకృతం కావాలని జీయ్యర్ స్వామి వారు మంగళా శాసనాలు చేశారు. జిల్లా కన్వీనర్ రవిశంకర్ పట్నాయక్ మాట్లాడుతూ స్వామివారి అనుగ్రహంతో ఉద్యమం ఆశయం నెరవేరుతుందని అన్నారు. అందరూ కరపత్రం మీద వున్న క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేసి హైందవ శంఖారావం కి మద్దతు పలకాలని అన్నారు. స్వామీజీ నీ కలసిన వారిలో విహెచ్ పి నాయకులు భానోజీరావు,సుబ్రహ్మణ్యం,సుధాకర్ రెడ్డి,ఆర్.ఎస్.ఎస్. కార్యకర్తలు తలాటం శంకర్రావు, సేవికాసమితి నుండి లిఖిత, పాల్గొన్నారు.

## కాకినాడ జి.జి.హెచ్ లో సంక్లిష్ట చికిత్స విజయవంతం.

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



ఉభయగోదావరి జిల్లాలకు పేదల పాలిట ఆరోగ్యప్రదాయని అయిన కాకినాడ జనరల్ ఆసుపత్రిలో సాధారణ శాస్త్ర చికిత్స విభాగము నందు అరుదైన సంక్లిష్ట శస్త్రచికిత్స బుధవారం విజయవంతం అయ్యింది. జిజిహెచ్ సూపరింటెంట్ డాక్టర్ లావణ్య కుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రమాదవశాత్తు టైల్స్ క్లీనింగ్ యాసిడ్ మింగిన కేసులో అన్నవాహిక (ఈసోఫస్ )కృసించి ఆహారము మరియు మంచినీరు తీసుకోలేని పరిస్థితిలో పవన్ కుమార్ అనే వ్యక్తి రామచంద్రపురం నుండి వైద్యం నిమిత్తం జిజిహెచ్ ను ఆశ్రయించినారు. ప్రొఫెసర్ ఆఫ్ సర్జరీ డాక్టర్ ఏ కిషోర్ బాబు శరీరం నందు జీర్ణ ప్రక్రియ సక్రమంగా జరుగు విధమున అన్నవాహికను తొలగించి దానికి బదులుగా ఎడమవైపు పెద్దప్రేగును ప్రత్యామ్నాయంగా మార్చి ఈ శస్త్ర చికిత్సను విజయవంతం చేసినారు. ఇటువంటి సంక్లిష్ట ఆపరేషన్ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ నందు మొదటిసారి విజయవంతం చేయడానికి శస్త్ర చికిత్స బృంద సభ్యులైన డాక్టర్ సమంత కుమార్ మరియు డాక్టర్ శ్రీనివాస, డాక్టర్ శివరాం ప్రసాద్ డాక్టర్ కావ్య తోడ్పడినారు అనేస్తేసియా విభాగాధిపతి డాక్టర్ విష్ణు వర్ధన్,అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శకుంతల సేవలు అందించినారు. ఖరీదైన ఈ ఆపరేషన్ను విజయవంతంగా మరియు ఉచితముగా ఎన్టీఆర్ వైద్య సేవ అందు నిర్వహించినందుకు పవన్ కుమార్ తన కృతజ్ఞతలు తెలిపినారు. సూపర్నెంట్ డాక్టర్ లావణ్య కుమారి శస్త్ర చికిత్స మరియు అనస్థీషియా విభాగం నిపుణులను ఈ సందర్భంగా ప్రశంసించారు. గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రి నందు అనుభవజ్ఞులైన వైద్యుల సేవలను ప్రజలందరూ అంది పుచ్చుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ఇక నుంచి నిఘా నీడలో కాకినాడ పోర్టు.. చీమ చిటుక్కుమన్నా తెలిసిపోయేలా భద్రత?

ప్రజాభూమి, కాకినాడ

అధికారుల సహకారం వల్లే గ్రామీణ స్థాయి నుంచి పోర్టు వరకు బియ్యం సరఫరా జరుగుతుందని ఆరా తీసినట్లు తెలుస్తోంది. ఆయన ఒకే ఒక్క పర్యటనతో రేషన్ బియ్యం మాఫియా షేక్ అయిపోతోంది. సీజ్ ది షిప్ ట్రెండింగ్ టాపిక్ అయింది. చంద్రబాబుతో పవన్ భేటీ..తర్వాత మంత్రివర్గ ఉపసంఘం సమావేశంలో నాదెండ్ల మనోహర్, అచ్చెన్నాయుడు చర్చలతో..కాకినాడ పోర్టుపై నిఘా పటిష్టం చేయబోతున్నారు.

ఓ సీనియర్ ఐపీఎస్ ఆధ్వర్యంలో స్పెషల్ సెక్యూరిటీ టీమ్ను పెట్టి.. అడుగు తీసి అడుగు వేయాలంటే కూడా పోలీస్ కనుసన్నుల్లోనే జరిగేలా పావులు కదుపుతోందట. షిప్ సీజ్.. అధికారుల వైఫల్యం..ఈ హడావుడి కంటే పోర్టు మీదే ఓ కన్నేసి పెడితే..అందరి లెక్కలు తేలుతాయని భావిస్తున్నారట. ప్రత్యేక భద్రతా అధికారి పర్యవేక్షణలో నిఘా పెడితే..కాకినాడ పోర్టులో జరుగుతోన్న దందా అంతా బయటికి వస్తోందని అనుకుంటుంటోందట.

ప్రత్యేక భద్రతా వ్యవస్థ..డేడికేటెడ్గా పోర్టులోనే ఉండేలా ప్లాన్ చేస్తున్నారు. లోకల్ పోలీస్లు వెళ్లి పర్యవేక్షణ పెట్టడం కంటే.. ఓ స్పెషల్ టీమ్ 24 హవర్స్ పోర్టులోనే విధులు నిర్వహించేలా ప్లాన్ చేస్తున్నారట. అలా పోర్టులో ఏం జరిగిన వెంట వెంటనే తెలిసిపోయేలా.. ప్రతీ అక్రమ దందాకు అక్కడే చెక్ పెట్టేలా పకడ్బందీ వ్యూహం రెడీ చేస్తున్నారట.




### అధికారులతో టీమ్ ఏర్పాటు!

ఇప్పటికే బియ్యం లోడ్తో పట్టుబడిన షిప్ సీజ్ తమ అధీనంలోనే ఉందని కలెక్టర్ షన్మోహన్ ప్రకటించారు. రెవెన్యూ, పోలీస్, సివిల్ సప్లై..పోర్ట్, కస్టమ్స్ అధికారులతో టీమ్ ఏర్పాటు చేసి..రెండు రోజులు ప్రత్యేక టీమ్లతో క్షేత్రస్థాయి పరిశీలన చేయనున్నారు. ఎక్కడెక్కడి నుంచి బియ్యం పోర్టుకు చేరుతున్నాయో..లింకులు ఏంటో బయటికి తీసేందుకు రెడీ అవుతున్నారు.

రేషన్ బియ్యం అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపే విషయంలో తగ్గేదేలే అంటోంది ఏపీ సర్కార్. కాకినాడ పోర్టులో భద్రతను పటిష్టం చేయాలని డిసైడ్ చేసింది. రేషన్ బియ్యం అక్రమ రవాణా, కాకినాడ పోర్టులో వ్యవహారాలపై మంత్రులు జరిపిన సమీక్షలో కీలక విషయాలు తెలిశాయట. కిందిస్థాయి అధికారుల నుంచి ఉన్నతాధికారుల వరకు చాలామంది రైస్ మాఫియాకు సహకరిస్తున్నట్లు అనుమానిస్తున్నారు. అధికారుల సహకారం వల్లే గ్రామీణ స్థాయి నుంచి పోర్టు వరకు బియ్యం సరఫరా జరుగుతుందని ఆరా తీసినట్లు తెలుస్తోంది. రేషన్ బియ్యం విదేశీ ఎగుమతులకు అడ్డాగా తయారైన కాకినాడ పోర్టులోనే..బియ్యం రీసైక్లింగ్ కూడా జరుగుతుందట. పోర్టులోని గోదాములను లీజుకు తీసుకుని రేషన్ బియ్యాన్ని నూకలు చేయడం, పాలిష్ పట్టి సిల్కీ రైస్గా మార్చడానికి యంత్రాలను ఏర్పాటు చేసుకున్నారట. దీంతో పోర్టుపై పోలీస్ నిఘాను ఇంకా పటిష్టం చేసి..బియ్యం అక్రమ రవానా జరిగే ఏరియాల్లో అనుభవమున్న అధికారులను నియమించి..ఉక్కుపాదం మోపాలని డిసైడ్ అయినట్లు చెబుతున్నారు.

కాకినాడ పోర్టు భద్రతలో భాగంగా చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ %జూా%ను నియమిస్తారట. ఆయన ఆధ్వర్యంలోనే పోర్టు పరిసర ప్రాంతాల్లో నిఘాను పటిష్టం చేయనున్నారు. షిప్టుల వారిగా అధికారులు..అవసరమైతే సీసీ కెమెరాల పర్యవేక్షణలో పోర్టును తమ అధీనంలోకి తీసుకుంటే రేషన్ బియ్యం మాఫియాను చావు దెబ్బ కొట్టొచ్చని భావిస్తున్నారు. అలా విదేశాలకు బియ్యం ఎగుమతికి అడ్డాగా ఉన్న కాకినాడ పోర్టునే పూర్తిగా తమ అధీనంలోకి తీసుకుంటే రైస్ మాఫియా ఆగడాలను అడ్డుకోవచ్చని ప్లాన్ చేస్తున్నారట.

కాకినాడ పోర్టు పరిశీలనలో భాగంగా సీజ్ ది షిప్ అంటూ పవన్ చేసిన వ్యాఖ్యలు ట్రెండింగ్గా మారాయి. అయితే పవన్ చెప్పినంత ఈజీగా షిప్ను సీజ్ చేయడం సాధ్యం కాదని, అంతర్జాతీయంగా ఈ ప్రభావం ఉంటుందన్న చర్చ జరిగింది. అయితే షిప్ను ఆపే అధికారం కస్టమ్స్ అధికారులకు ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. కలెక్టర్ స్టేట్మెంట్ ఇచ్చే వరకే పవన్ కామెంట్ మీద రాజకీయ రచ్చ కంటిన్యూ అయింది. పవన్ టూర్ మీద వైసీపీ సెటైర్లు వేస్తోంది. రేషన్ బియ్యం అక్రమంగా విదేశాలకు తరలుతున్నది నిజమని.. దాన్ని అరికట్టడంలో విఫలమైనట్లు ఒప్పుకున్నారని విమర్శిస్తోంది. రేషన్ బియ్యం తరలింపు జాతీయస్థాయి కుంభకోణమంటున్నారు ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల. సీబీఐతో విచారణ జరిపించాలని ఆమె డిమాండ్ చేశారు. సీజ్ ది షిప్ అంటూ పవన్ చేసిన కామెంట్స్ నుంచి స్పెషల్ సెక్యూరిటీ టీమ్ ఏర్పాటు వరకు కాకినాడ పోర్టుపై అప్డేట్స్ వస్తూనే ఉన్నాయి. ఫైనల్గా గ్రామీణ స్థాయి నుంచే రేషన్ బియ్యం దందాకు చెక్ పెట్టడంతో పాటు..పోర్టును పూర్తిగా ప్రక్షాళన చేయాలని కూటమి సర్కార్ డిసైడ్ అయిందట. ద్విముఖ వ్యూహంతో రేషన్ రైస్ స్మగ్లింగ్కు ఎండ్ కార్డ్ వేయాలని ఫిక్స్ అయిందంటున్నారు.


### అంతర్జాతీయంగా ఈ ప్రభావం?

త్వరలోనే మరిన్ని చర్యలు ఉంటాయని.. తన, మన అని తేడా లేకుండా..రేషన్ బియ్యం మాఫియా విషయంలో సీఎం చంద్రబాబుతో పాటు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చాలా సీరియస్గా ఉన్నారని అంటున్నారు కూటమి నేతలు. వైసీపీ విమర్శలు తప్పులను కప్పిపుచ్చుకునే ప్రయత్నం తప్ప వాస్తవాలను మాత్రం ఒప్పుకోవడం లేదని రివర్స్ అటాక్ చేస్తున్నారు. చూడాలి మరి ఈ వ్యవహారం పొలిటికల్గా ఇంకా ఎంత వరకు వెళ్తుందో.

## ఆనందభారతి అపారిశుద్ధ్యం తొలగించాలి.. క్రీడామైదానంగా అభివృద్ధి చేయాలి..

### పౌర సంక్షేమ సంఘం





ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

కాకినాడ సినిమా రోడ్ ను ఆనుకుని వున్న ఆనంద భారతి ఆవరణ అపారిశుద్ధ్యంతో అనారోగ్యకరంగా వుందని పౌర సంక్షేమ సంఘం బుధవారం పేర్కొంది. ఎండు చెత్తలు తరలించాల్సిన పారిశుద్ధ్య వ్యర్థాలు తాగి పడేసిన మద్యం సీసాలు అంటించిన చెత్త వృధా వ్యర్థాలు ప్లాస్టిక్ తుక్కు పేరకు పోయిఉన్నాయన్నారు. వేదిక పై కప్పు పూర్తిగా పాడయ్యింద న్నారు. ఆవరణ యావత్తూ బల్ల పరుపుగా లేకుండా గోతులతో వ్యర్థాలతో నిండి వుందన్నారు. జిమ్ పరికరాలు వున్న చోట పారిశుద్ధ్య నిర్వహణ కరువ య్యిందన్నారు. పశువులు దొడ్డిగా తయారయ్యిందన్నారు. బయటి అపరిచిత వ్యక్తుల ప్రవేశంతో అసాంఘిక శక్తులకు షెల్టర్ గా తయారవు తున్న దుస్థితి వుందన్నారు. పచ్చదనంతో పర్యావరణం మేలు చేసే వృక్షాలు లేవన్నారు. నగర పాలక సంస్థ ప్రజారోగ్య విభాగం ప్రత్యేక శ్రద్ధ వహించి ఆనంద భారతి ఆవరణను పూర్తి స్థాయిగా పరిశుభ్రం చేయించాలని కోరారు. ఇంజనీరింగ్ అధికారు లు ఇక్కడ అవసరమైన విద్యుత్ స్తంభాలు ఫ్లడ్ లైట్లు వేయించి వెలు తురులో క్రీడామైదానం కళ కళ లాడే పచ్చదనం పెంపు కోసం ప్రహారీ పొడవునా వేప మొక్కలు నాటించే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఫుట్ బాల్ వాలీ బాల్ షెటిల్ కోర్టులు ఏర్పాటు చేయించి క్రీడా మైదానం గా వాకింగ్ నిర్వహణకు వీలుగా ఆనంద భారతి మైదానాన్ని అభివృద్ధి చేసే చర్యలు ప్రత్యేక అధికారి వహించాలని కోరారు. మైదానం వద్ద పర్యావరణానికి హాని చేసే కోనోకార్పస్ చెట్లు తొలగించాలన్నారు. సినిమారోడ్ లో 3 రామయ్య వీధిలో 1 వెంకటరత్నపురం వైపు 1 మొత్తంగా అయిదు గేట్లు తెరిచి వుండడం వలన వాచ్ మెన్ నిర్వహణ లేకపోవడం వలన రక్షణ లేకుండా తయారయ్యిందన్నారు. ఎగ్జిబిషన్ నిర్వహణకు ఇవ్వడం వలన గతంలో కోటి రూపాయలు వెచ్చించిన అభివృద్ధి యావత్తూ నిర్వీర్యం అయ్యిందన్నారు. వర్షాలలో నీరు భారీగా నిలిచిపోతున్న అవస్థ వుందన్నారు. మట్టి గ్రావెల్ తో మైదానాన్ని ఎత్తు చేయించి నలు వైపులా వాకింగ్ ట్రాక్ నిర్మాణం చేపట్టి పిల్లలకు క్రీడా పరికరాల ఏర్పాటు కల్పించి పచ్చదనం విద్యుత్ వెలుగులు నిర్వహణ కలిగిన టాయిలెట్స్ సౌకర్యం నిరంతర త్రాగునీరు వసతి వేచివుండే షెల్టర్ నిర్మాణం సి సి కెమెరాలు నిఘా ఏర్పాటు చేసే పనులు చేపట్టాలన్నారు. వేదిక పై కప్పు ఆనుకుని వున్న గదులు పునరు ద్ధరణ చేయించి క్రీడా మైదానంగా సాంస్కృ తిక వేదికగా తీర్చిదిద్దే ప్రణాళికను సిటీ ఎమ్మెల్యే అమలు చేయించాలని పౌర సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్ల పూడి రమణ రాజు విజ్ఞప్తి చేసారు.

## బాల త్రిపుర సుందరి ఆలయం ఎదురుగా గంటసాల వెంకటేశ్వరరావు జయంతి వేడుక

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

కీర్తి శేషులు గంటసాల వెంకటేశ్వరరావు జయంతి ని బుధవారం స్థానిక బాలా త్రిపుర సుందరి అమ్మవారి ఆలయం ఎదుట గల ఆయన కాంస్య విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు ఈ జయంతి వేడుకల్లో రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ ), ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ నారాయణ రావు, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, ముఖ్య అతిథులుగా పాల్గొని ఘంటసాల పాడిన పాటలు ఆయన పాడిన నమో వెంకటేశ అనే పాట ఎప్పటికీ స్థిర స్థాయిగా ఉంటుందని అలాగే ఆయన ప్రాంతాల గురించి వారి భావోద్వేగాలపై పాడిన పాటలు వచ్చే తరానికి కి కూడా ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు అలాగే ఘంటసాల కోడలు కృష్ణ కుమారి, వాసిరెడ్డి ఏసుదాసు మాట్లాడుతూ కన్న తండ్రినే మరిచిపోతున్న ఈరోజు ల్లో ఘంటసాల ను



గుర్తుంచుకొని ఆయన జయంతిని ఇంత ఘనంగా నిర్వహించిన అల్లూరి సీతారామరాజు కళా పరిషత్ అధ్యక్షుడు పంపన దయానంద బాబు వారి సహ చరుల్ని అభినందించారు, ఈ జయంతి వేడుకల్లో,కర్రి బామిరెడ్డి, కర్రి అత్యుత రామిరెడ్డి, గ్రంథి రాజా, బదుగు బాబి, ఉంగరాల వెంకటేశ్వరరావు, జంక్షన్ బాబ్జి, సిరంగు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## భారత దేశ రక్షణ లో నౌకా ధళం కూడా కీలక పాత్ర

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

భారత దేశం యొక్క సముద్ర సంగమాలను సురక్షితం చేయడంతో పాటు ఓడ రేవుల సందర్శనలు, మానవతా విపత్తు ఉపశమనం వంటి వాటితో దేశం యొక్క అంతర్జాతీయ సంబంధాలను మెరుగుపరచడంలో నౌక దళం కీలక పాత్ర పోషిస్తుందని నేవీ ముఖ్య మాజీ అధికారి ఎం. బుచ్చయ్య పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో నావికాదళ దినోత్సవం ఘనంగా జరిగింది .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండో- పాకిస్తాన్ యుద్ధంలో మన దేశ నావికాదళం యొక్క విజయాల చిహ్నంగా డిసెంబర్ 4 తేది న నౌకాదళ దినోత్సవం గా జరుపుకుంటున్నామని అన్నారు. నేవీ విశ్రాంతి అధికారి సి ఆర్ సి ప్రసాద్ మాట్లాడుతూ దేశం బలంగా ఉండాలంటే సురక్షితమైన సముద్రాలు, సముద్ర తీరాలు ముఖ్యమని తెలిపారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ అడబాల రత్నప్రసాద్ ఆధ్వర్యంలో ఎం బుచ్చయ్య, సి ఆర్ సి ప్రసాద్ లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ .శ్రీ నగేష్, ప్రసాద్



నాయుడు, శిరీష తదితరులు పాల్గొన్నారు.

# దేవుని స్థలాన్ని రీసర్వే చేయించండి

## - బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్



ప్రజాభూమి, వేంపల్లె

వేంపల్లి పట్టణంలోని శ్రీ లక్ష్మీ వృషబాచలేశ్వర స్వామి దేవస్థానం సంబందించిన కోట్లు విలువ చేసే స్థలాన్ని రీ సర్వే చేయించాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ పేర్కొన్నారు. ఈ మేరకు వేంపల్లి కి విచ్చేసిన జిల్లా దేవదాయ శాఖ అధికారి మల్లికార్జున ప్రసాద్ తో కలిసి దేవస్థానం నకు సంబందించిన 416 సర్వే నంబర్ లో ఉన్న 70 సెంట్ల స్థలాన్ని పరిశీలించారు. అనంతరం గాలి హరిప్రసాద్ మాట్లాడుతూ దేవస్థానం లో నాయి బ్రాహ్మణులను నియమించి స్వామి వారి పూజా కార్యక్రమంలో ఉండేటట్లు చూడాలని కోరినట్లు చెప్పారు. అలాగే ఎద్దులకొండ పై అసంపూర్తి గా నిలిచి పోయిన పనులు ప్రహరీ గోడ, డ్రైనేజి, రాజగోపురం వంటి పనులు పూర్తి చేయించాలని కోరినట్లు చెప్పారు. ఇందుకు దేవాదాయశాఖ అధికారి మల్లిఖార్జున ప్రసాద్ సానుకూలంగా స్పందిస్తూ ఇక్కడ ఉన్న అన్ని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిస్కారం చేస్తామని చెప్పినట్లు చెప్పారు. ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ యువ నాయకులు శోక్కం మల్లికార్జున దేవస్థానం ఈఓ విశ్వనాధ రెడ్డి, దాసి రెడ్డి, సుధాకర్, రంగప్రసాద్, లక్ష్మీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిరుపయోగంగా ఉన్న రైతు బజారును తెరిపించండి

## - బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్



ప్రజాభూమి, వేంపల్లె

ఐదు మండలాలకు కూడలిగా ఉన్న వేంపల్లి పట్టణం లో నిరుపయోగంగా ఉన్న రైతు బజారు ను తెరిపించాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన వేంపల్లి కి వచ్చిన కడప జిల్లా పంచాయితీ అధికారి గండికోట రాజ్యలక్ష్మి ని కోరారు. తదనంతరం ఆమె తో కలసి స్థానిక ప్రియాతోటలో ఉన్న డ్రైనేజి సమస్యను పరిశీలించారు. అనంతరం గాలి హరిప్రసాద్ మాట్లాడుతూ పంచాయితీ ఆధ్వర్యంలో ప్రయివేటు స్థలంలో ఉన్న మార్కెట్ ను తీసివేసి రైతు బజారు కు తరలించాలని జిల్లా సంయుక్త అధికారి అధితి సింగ్ ఇచ్చిన ఆదేశాలను అమలు పరచాలని కోరినట్లు చెప్పారు. అందుకు జిల్లా పంచాయతీ అధికారి గండికోట రాజ్యలక్ష్మి సానుకూలంగా స్పందించి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లి రైతు బజారు తెరిపించేందుకు కృషి చేస్తామని చెప్పినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో పంచాయితీ ఈఓ సుబ్బారెడ్డీ, తదితరులు పాల్గొన్నారు.

# అర్బన్ సీఐ నరసింహులు ను కలిసిన రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని స్థానిక అర్బన్ పోలీస్ స్టేషన్ లో బుధవారం బాధ్యతలు చేపట్టిన అర్బన్ సీఐ నరసింహులను రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీఅధ్యక్షుడు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి,నూర్ భాష కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఓ .రసూల్ ఆర్ సి డి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె .వెంకట సర్వోత్తమ్ రెడ్డి, రాయలసీమ కన్వీనర్ చప్పిడి జగదీశ్వర్ రెడ్డి తదితరులు కలిసి దుశ్శాలవాతో సత్కరించి అభినందనలు తెలిపారు.

# పాలేటి గంగమ్మతల్లి ఆలయ నిర్మాణానికి భూమి పూజ



ప్రజాభూమి,పులివెందుల (లింగాల)

పులివెందుల నియోజకవర్గం లింగాల మండలం కోమన్నూతల గ్రామములో పాలేటి గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి బుధవారం భూమి పూజ నిర్వహించారు. గ్రామస్తుల ఆరాధ్య దైవమైన గంగమ్మ దేవత ఆలయాన్ని సుమారు రూ 15 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్నారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ మండల సమన్వయకర్త కేతిరెడ్డి తిరుపాల్ రెడ్డి మాట్లాడుతూ ఆలయ నిర్మాణ భూమి పూజ కార్యక్రమానికి తనను ఆహ్వానించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. దైవ కార్యక్రమాలకు తన వంతు సహాయం అందిస్తూ ఉంటానన్నారు. గంగమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆయన కోరారు.

# పదో డివిజన్ టీడీపీ ప్రధాన కార్యదర్శి మున్వర్ అనారోగ్యంతో మృతి

## సంతాపం వ్యక్తం చేసిన అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

## మున్వర్ కుటుంబాన్ని పరామర్శించిన టీడీపీ నాయకులు

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే తరఫున ఆర్థిక సాయం

ప్రజాభూమి, అనంతపురము



స్థానిక అర్బన్ నియోజకవర్గంలోని 10వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మున్వర్ అనారోగ్యంతో మృతి చెందారు. పదేళ్ల పాటు ప్రధాన కార్యదర్శి టీడీపీకి విశేష సేవలందించిన మున్వర్ మృతితో పార్టీలో విషాదం నెలకొంది. మున్వర్ మృతిపై అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సంతాపం వ్యక్తం చేశారు. టీడీపీ రాష్ట్ర నాయకుడు గంగారామ్ తో పాటు పార్టీ నాయకులు అశోక్, పద్మశాలి ఫెడరేషన్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు, మాజీ కార్పొరేటర్లు గుర్రం నాగభూషణం, పావురాల శేఖర్, ఇతర నాయకులు మున్వర్ పార్థిదేహాన్ని సందర్శించి నివాళలర్పించారు. వారి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే దగ్గుపాటి తరుపున రూ.20 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ మున్వర్ కుటుంబానికి ఎమ్మెల్యే దగ్గుపాటి అండగా ఉంటారన్నారు. మున్వర్ పార్టీకి చేసిన సేవలు ఎప్పటికీ మరువలేమన్నారు.

# చర్లోపల్లి రామాలయాన్ని దర్శించుకున్న సుగువాసి బాలసుబ్రమణ్యం

### సుగవాసికి ఘన స్వాగతం పలికిన చెర్లపల్లి గ్రామస్తులు

ప్రజాబంధు ఒంటిమిట్ట:

మండల పరిధిలోని చెర్లోపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన లో కోదండ రామస్వామి 41 రోజులు పూర్తయి ఆయన శుభ సందర్భంగారాజంపేట నియోజకవర్గం ఇంచార్జ్ సుగవాసి బాలసుబ్రమణ్యం బుధవారం కోదండరామస్వామి పూర్ణాహుతి సందర్భంగా కోదండ రాముని దర్శించుకున్నారు ఈ సందర్భంగా నియోజకవర్గం అసెంబ్లీ ఇంచార్జ్ సుగవాసి సుబ్రహ్మణ్యంని మంగళ వాయిద్యాలతో టపాసుల సందడితో ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెర్లోపల్లి గ్రామస్తులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. టిడిపి నాయకుల కార్యకర్తల సమస్య కోసం ఎంతవరకైనా పోరాడుతామని అన్నారు. ఈ సందర్భంగా వేద పండితులు మంత్రాలతో స్వామివారి శాలువా పూల మాల తో ఘనంగా సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అంద చేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్య



క్షుడు నర్సింహారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు, టిడిపి సీనియర్ నాయకుడు క్లాస్ 1 కాంట్రాక్టర్ ఈ రమణ మండల ప్రజా అధ్యక్షుడు సుబ్బారెడ్డి, శ్రీ కోదండ రామస్వామి ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ వెంకటరెడ్డి, మాధవరెడ్డి, హరి రెడ్డి, మనోజ్ రెడ్డి, తులసి రెడ్డి, అభిషేక్ రెడ్డి, శ్రీరామ్ రెడ్డి, లక్ష్మి రెడ్డి, శేషారెడ్డి, చెన్నారెడ్డి, శ్రావణ్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు మౌలాలి, తెలుగుదేశం పార్టీ రైతు అధ్యక్షుడు చామ వెంకటసుబ్బారెడ్డి, అధ్యక్షుడు నామాల వెంకటయ్య, వీరాంజనేయరెడ్డి, సాధు శ్రీనివాసులు, వెంకట సుబ్బయ్య, మల్లేష్ యాదవ్, పిచయ్యా యాదవ్,రాజారెడ్డి, ప్రతాప్ రెడ్డి,వినోద్ రెడ్డి, బాలకృష్ణ, గ్రామ కమిటీ అధ్యక్షుడు పత్తి సుబ్బరాయుడు, అయ్యవారయ్య, చంద్ర, ఎస్వీ రమణ, జై సింహా రెడ్డి, రమణ, నరసింహులు, లక్ష్మిరెడ్డి, చంద్రపాలెం, చిన్నారి, మధు, ప్రసాద్, నరసింహనాయుడు, శంకర్ దాదా, రాజారెడ్డి, సురేష్, వెంకటసుబ్బయ్య,, శివ, రోశయ్య, ముద్దు కృష్ణారెడ్డి, బాష, మరియు గ్రామ ప్రజలు, భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.



# కేంద్రం చావు కబురు చల్లగా చెప్పింది

## - ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి

ప్రజాభూమి, కడప



కడప స్టీల్ ప్లాంట్ అంశం పై కేంద్రం చావు కబురు చల్లగా చెప్పిందని రాజ్యసభ మాజీ సభ్యులు, ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి ఆరోపించారు. బుధవారం విలేకరుల సమావేశంలో తులసి రెడ్డి మాట్లాడుతూ ఉక్కు పరిశ్రమ అంశం ప్రస్తుతానికి మా ముందు లేదని కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామి మంగళవారం లోక్ సభ లో చెప్పడం దురదృష్టకరమని అన్నారు. రాయలసీమలో, ప్రత్యేకించి కడప జిల్లాలో నిరుద్యోగ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర విభజన చట్టం లో 13 వ షెడ్యూల్ లో కడప జిల్లాలో సెయిల్ ఆధ్వర్యం లో ఉక్కు కర్మాగారం నిర్మించాలని పేర్కొనడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చి వుంటే ఈ పాటికి జిల్లాలో ఉక్కు కర్మాగారం నిర్మించబడి వుండేదని అన్నారు. ఉక్కు కర్మాగారం నిర్మాణానికి కావలసిన భూమి, నీరు, విద్యుత్ శక్తి, రవాణా సౌకర్యాలు, మడిసరుకు సున్నపురాయి, డొలమైట్ అన్నీ వున్నప్పటికీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి, రాష్ట్రంలోని టిడిపి, వైకాపా పార్టీల కు చిత్తశుద్ధి లేని కారణంగా 10 సంవత్సరాలు దాటినా నిర్మాణానికి నోచుకోలేదని మండిపడ్డారు. ఇక ప్రైవేట్ రంగం లో శంఖు స్థాపనలే తప్ప ముందుకు కదిలింది లేదు. దివంగత రాజశేఖర్ రెడ్డి ముఖ్య మంత్రిగా వున్నప్పుడు ఒకసారి, చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఒక సారి, జగన్ ముఖ్యమంత్రిగా వున్నప్పుడు 2 సార్లు శంఖుస్థాపన జరిగింది, కానీ ముందుకు సాగలేదు. ఇప్పుడేమో ఈ అంశం మా ముందు లేదని కేంద్ర ఉక్కు శాఖా మంత్రి కుమార స్వామి చావు కబురు చల్లగా చెప్పాడని అన్నారు. కడప జిల్లాలో సెయిల్ ఆధ్వర్యం లో ఉక్కు కర్మాగారం నిర్మించాలి అంటే కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావాలని తులసిరెడ్డి పిలుపిచ్చారు.

# నల్లచెరువు పల్లె గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

ప్రజాభూమి ,వేముల



వేముల మండలం స్థానిక నల్లచెరువు పల్లె గ్రామం లోని రైతు సేవా కేంద్రం లో పొలం పిలుస్తుంది కార్యక్రమం లో రైతులతో సమావేశం నిర్వహించారు ఏవో వి చెన్నారెడ్డి మాట్లాడుతూ ఈ రబీ సీజన్లో పంటల బీమా కి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం వివిధ విధానాలను ప్రకటించింది అని తెలిపారు ఈ సీజన్లో రైతులు ప్రీమియం అమౌంట్ కట్టాలా అన్నారు ప్రీమియం అమౌంట్ చెల్లించని రైతులకు బీమా వర్తించదు అని చెప్పడం జరిగింది రైతులు రైతు సేవా కేంద్రంలో అసిస్టెంట్ను సంప్రదించి పంట ధ్రువీకరణ పత్రం తీసుకొని భూమి పాసుబుక్ ఆధార్ కార్డ్ మరియు బ్యాంక్ పాస్బుక్ ను తీసుకొని మీసేవ కేంద్రంలో సమర్పించి ప్రీమియం అమౌంట్ చెల్లించాలన్నారు సెనగ వేరుశెనగ కళ్ళు తెగులు నివారణకు ట్రైకోడెర్మా విరిడితో స్ప్రే చేయాలని అన్నారు అలాగే పచ్చ పురుగు నివారణకు సమగ్ర సర్వే రక్షణ పద్ధతులైన లోతు అంతర పంటలు వేప గింజలు కాషాయంతో పిచికారి వంటి పద్ధతులు పాటించి చివరగా రసాయన పురుగు మందులు వాడాలి మొదలు కుళ్ళు తెగులు లక్షణాలని పోలి ఉంటాయి పొలంలో మొక్కలు అక్కడక్కడ ఎండిపోవును ఈ తెగులు మొక్కల దశ నుండి విత్తనం ఆరు వారాలు వరకు ఎక్కువ తేమ కలిగిన నెలలో సాగునీటి ద్వారా పండించే సెనగలు ఈ తెగులు అధికంగా గమనించవచ్చు వ్యాధి సోకిన మొక్కలు పశువురంగులో మారి ఆకులు మరియు కాండలు వేలాడడం గమనించవచ్చు ముదురు గోధుమ మచ్చలు కింద భాగంలో కాండం మరియు వేర్లు కుల్లడం మరియు అక్కడక్కడ గులాబీ రంగు బుజ్జి ఎదుగుదలను గమనించవచ్చు ఈ వ్యాధి రకం చల్లని ఉష్ణోగ్రత 11.18 లీ డిగ్రీల సెంటిగ్రేడ్ మరియు నేలతో తేమ అధికముగా ఉన్నప్పుడు త్వరగా వ్యాపించింది గమనించిన వెంటనే పిచికారి చేసుకోవాలి ఈ కార్యక్రమంలో వ్యవసాయ అసిస్టెంట్ నాగ సుదర్శన్ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# అపార్ విషయంలో ఇబ్బంది పెట్టొద్దు

## - ఆధార్ కేంద్రాల్లో డబ్బులు అధికంగా వసూళ్లు చేస్తే చర్యలు తప్పవు

## - అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హెచ్చరిక

## - ఇప్పటికే సమస్యను మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్లామన్న దగ్గుపాటి

ప్రజాభూమి, అనంతపురము



అపార్ అప్డేషన్ ప్రక్రియలో విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఎదురవుతున్న ఇబ్బందులపై అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పందించారు. నగర పరిధిలోని విద్యార్థులకు అపార్ కార్డు కష్టాలు రోజు రోజుకీ ఎక్కువవుతున్నాయి. ఆధార్లో తప్పు లు, డేటాఫ్ బర్త్, పేర్లు, అడ్రస్ మార్పు వంటి సమస్యలు అపార్ కార్డు నమోదుకు అడ్డంకిగా మారాయి. దీంతో వీటిని సరిచేసుకునేందుకు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పడుతున్న ఇబ్బందుల మీద ఎమ్మెల్యే దగ్గుపాటి స్పందించారు. నగరపాలక సంస్థ కార్యాలయంతో పాటు ఆధార్ కేంద్రాలు, పోస్టాఫీసుల వద్ద పెద్ద ఎత్తున జనం బారు తీరి కనిపిస్తుడంతో అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. తల్లిదండ్రులు ఇబ్బందులు పడకుండా ఎక్కువ కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజల్ని గందరగోళానికి గురిచేయకుండా సహకరించాలని సూచించారు. కొన్ని చోట్ల డబ్బు ఎక్కువ వసూళ్లు చేస్తున్నారని.. మరికొన్ని చోట్ల కృత్రిమ డిమాండ్ ఏర్పరిచి వసూళ్లు చేస్తున్నట్టు తెలుస్తోందని, ఇలాంటి వాటిపై కచ్చితంగా చర్యలు ఉంటాయన్నారు. ప్రజలపై భారం పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఉపాధ్యాయులు కూడా విద్యాశాఖ ఇచ్చిన నిబంధనలను తప్పకుండా పాటించాలన్నారు. అపార్ అప్డేషన్ కోసం పడుతున్న ఇబ్బందుల్ని విద్యాశాఖ మంత్రి లోకేష్ దృష్టికి ఇప్పటికే తీసుకెళ్లామన్నారు. అపార్ అప్డేషన్ లో నెలకొన్న సమస్యలను, ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరించే విధంగా మంత్రి నారా లోకేష్ ఆదేశాలిస్తున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి వివరించారు.

# రేపటి నుండి రెవెన్యూ గ్రామ సభలు -తహసీల్దార్ వెంకటేశు

ప్రజాభూమి, హిందూపురంటౌన్

భూ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 6వ తేదీ శుక్రవారం నుండి జనవరి 2వ తేదీ వరకు హిందూపురం రూరల్ మండలంలో రెవెన్యూ గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ వెంకటేశు, డిప్యూటీ తహసిల్దార్ మైనుద్దీన్ లు తెలిపారు. 6వ తేదీ శుక్రవారం గోళ్లాపురం, 10వ తేదీ శ్రీకంఠాపురం, 11వ తేదీ కిరికెర, 12వ తేదీ హిందూపురం, 13వ తేదీ మణేసముద్రం, 17వ తేదీ చలివెందల, 18వ తేదీ తూముకుంట, దేవరపల్లి, 19వ తేదీ బేవినహళ్లి, నక్కలపల్లి, 20వ తేదీ మలగూరు, 24వ తేదీ చౌళూరు, 27వ తేదీ కొటిపి, 31వ తేదీ సంతేబిదనూరు, తుంగేపల్లిలలో గ్రామ సభలు జరుగుతాయన్నారు. ఆయా పంచాయతీ పరిధిలో జరిగే గ్రామ సభలకు ఆయా గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న రెవెన్యూ సమస్యలను సభ దృష్టికి తీసుకువస్తే పరిశీలన చేసి పరిష్కరిస్తామన్నారు. మండల వ్యాప్తంగా ఉన్న ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# చిన్మయ కృష్ణ ప్రభువును వెంటనే విడుదల చేయాలి

## -పురంలో హిందూ సంఘాల భారీ ర్యాలీ

ప్రజాభూమి, హిందూపురం టౌన్

బంగ్లాదేశంలో హిందువులకు రక్షణ కల్పించాలని, సనాతన ధర్మం కోసం కృషి చేస్తున్న ఇస్కాన్ ప్రతినిధి ప్రభుదాస్ అరెస్టుకు నిరసనగా పట్టణంలో హిందూ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా హిందువుల పరిరక్షణతో పాటు సనాతన ధర్మం కోసం కృషి చేస్తున్న ఇస్కాన్ ప్రతినిధి ప్రభుదాస్ ను బంగ్లాదేశ్ ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసిందని నిరసిస్తూ చిన్న మార్కెట్ నుండి మెయిన్ బజార్, గాంధీ సర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. బంగ్లాదేశ్ లో హిందువులకు రక్షణ కల్పించాలని, ఇస్కాన్ ప్రతినిధి ప్రభుదాస్ ను వెంటనే విడుదల చేయాలని నినాదాలు చేశారు. హిందువులందరూ ఐకమత్యమై హిందువులపై జరుగుతున్న దాడులను తిప్పి కొట్టాలన్నారు. భారతదేశంలో అన్ని మతాల వారిని హిందువులు ఆదరిస్తారని, అయితే కొంతమంది దుష్ట శక్తులు హిందువులపై దాడులు చేయడం, సనాతన ధర్మాన్ని కించపరచడం లాంటివి చేస్తుంటారని, ఇలాంటి వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మునిసిపల్ చైర్మన్ బిఎస్ విద్యాసాగర్, మేడికుర్తి హరి, చారుకీర్తి, అశోక్, ఆదర్శ్ కుమార్, వెంకటరమణ, సుధాకర్, వైటిపి శ్రీనివాసులు, రఘు, ఆదిమూర్తి, భాగ్యలక్ష్మిలతో పాటు పెద్ద ఎత్తున హిందూ సంఘాల నాయకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.





# టిడిపి సభ్యత్వ నమోదు పట్ల కొల్లకుంట అంజనప్ప హర్షం

## - అభినందించిన ఎమ్మెల్యేలు

ప్రజాభూమి, హిందూపురం

తెలుగుదేశం పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సభ్యత్వ నమోదు ప్రక్రియలో రాష్ట్రంలోనే శ్రీ సత్య సాయి జిల్లా ప్రథమ స్థానంలో ఉండడం ఎంతో హర్షణీయమని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొల్లకుంట అంజనప్ప పేర్కొన్నారు. బుధవారం సభ్యత్వ నమోదులో భాగంగా రాప్తాడు, కదిరి అసెంబ్లీ నియోజకవర్గాల శాసనసభ్యులు పరిటాల సునీత, కందికుంట వెంకటప్రసాద్ ను గౌరవప్రదంగా అంజనప్ప కలిశారు. ఈ సందర్భంగా తనను కలిసిన పాత్రికేయులతో అంజనప్ప మాట్లాడుతూ, రాష్ట్రంలోనే శ్రీ సత్యసాయి జిల్లా ప్రథమ స్థానంలో ఉండడం హర్షనీయమన్నారు. అదేవిధంగా జిల్లాలో కదిరి అసెంబ్లీ నియోజకవర్గం ప్రథమ స్థానం ఉండడం పట్ల శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. దీనికి తోడు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ ను కూడా కలసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కొల్లకుంట అంజన్నప్పను కూడా ఎమ్మెల్యేలు కందికుంట వెంకటప్రసాద్, పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ లు ఘనంగా సత్కరించారు.



## రెవెన్యూ కార్యాలయానికి కంప్యూటర్లు వితరణ

ప్రజాభూమి ,లేపాక్షి



లేపాక్షి మండల రెవెన్యూ కార్యాలయానికి వీరభద్రాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ రమానందన్ రెండు కంప్యూటర్లను వితరణ గావించారు. మండల రెవెన్యూ కార్యాలయానికి కంప్యూటర్లు అవసరమని తాసిల్దార్ సౌజన్య లక్ష్మి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ రమానందన్ దృష్టికి తీసుకురావడం జరిగింది. అందుకు స్పందించిన రమామణి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రమానందన్ బుధవారం రెండు కంప్యూటర్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండల పరిధిలోని రైతులకు త్వరితగతిన రెవిన్యూ సేవలు అందించేందుకు కంప్యూటర్లు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన తెలిపారు.

## ఘంటసాలకు ఘన నివాళి


ప్రజాభూమి, హిందూపురం టౌన్



గాన గంధర్వులు, స్వర్గీయ పద్మశ్రీ ఘంటసాల జయంతి సందర్భంగా కళాకారులు బుధవారం ఘనంగా నివాళులర్పించారు. పట్టణంలోని ఇందిరాపార్క్ లో ఉన్న ఘంటసాల విగ్రహానికి కళాకారులు, కవులు, రచయితలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలుగు చలనచిత్ర అభివృద్ధికి ఘంటసాల చేసిన సేవలను కొనియాడారు. తన గాత్రంతో ఘంటసాల సమాజాన్ని మేలుకొల్పారని ప్రశంసించారు. ఘంటసాల ఆశయ సాధన కోసం నేటి కళాకారులు నడుం బిగించాలని కోరారు. ఇందులో భాగంగా ఘంటసాల కళామందిర్ లో లైఫ్ వరల్డ్ ఉదయ్ కుమార్, లేపాక్షి ఉపాధ్యక్షులు అంజినరెడ్డి ఆధ్వర్యంలో సీనియర్ గాయకులు ప్రసాద్ రావు, అదనపు జిల్లా న్యాయస్థానం అడ్మినిస్ట్రేటివ్ అధికారి నరసింహులును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి గంగప్ప, కళా మందిర్ కార్యదర్శి లోకేష్, ఆంజనేయులు, మనోహర్, అంజినేయులు,దయానంద్,రామ్మూర్తి, నారాయణ, ప్రసాద్, శ్రీనివాసులు, అనిత, గాజుల శ్రీనివాసులు, నాగరాజు, చంద్రారెడ్డి, చాలకూరు ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఇంట్లో చోరీ - 200 గ్రాముల బంగారం, రూ.50 వేల నగదు అపహరణ

ప్రజాభూమి, హిందూపురం టౌన్




హిందూపురం పట్టణంలోని చిన్న మార్కెట్ సర్కిల్ లో ప్రధాన రహదారి పక్కన నివాసముంటున్న పద్మావతమ్మ ఇంట్లో చోరీ జరిగింది. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. పద్మావతమ్మ తండ్రి మృతి చెందడంతో వైకుంఠ సమారాధన నిమిత్తం ఈ నెల 1వ తేదీన కర్ణాటక తుంకూర్ కి వెళ్ళింది. ఈ సమయంలో దుండగులు ఇంటి తలుపులను ధ్వంసం చేసి లోపలికి ప్రవేశించి ఇంట్లోని బీరువాలో ఉన్న 200 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ. 50 వేల నగదు దోచుకెళ్లారు. బుధవారం ఉదయం చుట్టుపక్కల వారు తలుపులు తెరిచి ఉండటాన్ని గమనించి పద్మావతమ్మకు సమాచారం అందించారు. దీంతో ఆమె హుటాహుటిన ఇక్కడికి చేరుకొని పరిశీలించింది. అయితే పోలీసులకు సమాచారం ఇచ్చిన సకాలంలో రాలేదని వాపోయింది.

## భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు -తహసీల్దార్ విజయ కుమారి

ప్రజాభూమి, రాప్తాడు



భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సు కార్యక్రమం గ్రామాల్లో నిర్వహిస్తోందని ఈ అవకాశాన్ని మండల ప్రజలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ విజయకుమారి అన్నారు .బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మండలంలోని ప్రజా ప్రతినిధులకు రెవెన్యూ అధికారులకు , సిబ్బందికి సమావేశ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు ,ప్రజలు సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరగకుండా ప్రభుత్వం ప్రజల వద్దకే అధికారులను పంపించే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని అందులో భాగంగానే రెవెన్యూ సదస్సుల కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో గ్రామాల్లోని భూ సమస్యలను గ్రామాల్లోని భూ సమస్యలను పరిష్కరించుకోవచ్చునని తెలిపారు. రెవెన్యూ సదస్సులు ఈనెల 6 తేదీ నుండి జనవరి 3 వ తేదీ వరకు నిర్వహిస్తామని ఏ రోజు నిర్వహిస్తామనేది ఆ గ్రామంలో టామ్ టామ్ వేయించి ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని వారి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు . ఈ కార్యక్రమంలో తెదేపా మండల కన్వీనర్ పంపు కొండప్ప, ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు, ఆర్ఐకరుణాకర్ , సర్పంచ్ సీనయ్య, ఎంపీటీసీ జాఫర్ రెవెన్యూ సిబ్బంది,అధికారులు పాల్గొన్నారు

## 450 మందికి అన్నదానం

ప్రజాభూమి, హిందూపురంటౌన్




సద్గురు శ్రీ యోగి నారాయణ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో బుధవారం 450 మందికి అన్నదానం చేశారు. గత 133 రోజులుగా పేదల ఆకలి తీర్చేందుకు దాతల సహకారంతో మధ్యాహ్నం వేళల్లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రవిశంకర్ తెలిపారు. బుధవారం జరిగిన అన్నదాన కార్యక్రమానికివ సేవాకర్తలుగా భగీరథ టెక్స్ టైల్స్ నిర్వాహకులు నవీన్ చంద్ర కుమార్, రెడ్డమ్మ 30 కేజీల బియ్యం, గుమ్మడికాయలు స్వీటు వితరణగా అందజేశారన్నారు. శ్రీ క్షేత్రం కైవారం తాతయ్య ఆశీస్సులతో పేదల ఆకలి తీర్చాలన్న ఉద్దేశంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, దాతలు సహకరిస్తే మరింత మందికి అన్నదానం నిర్వహిస్తామని రవిశంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గొల్లన్న, కైవారం తాతయ్య భక్తులు పాల్గొన్నారు..

## వీరభద్రాలయ అభివృద్ధిలో మరిన్ని మార్పులు తీసుకువస్తాం

**అన్నదానం మహాదానం పేరుతో ఉచిత అన్నదానానికి నాంది.**
**వీరభద్రాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ రమానందన్ వెల్లడి.**

ప్రజా భూమి, లేపాక్షి :



ప్రపంచ ప్రసిద్ధిగాంచిన లేపాక్షి వీరభద్రాలయాన్ని అభివృద్ధి పరచడంలో మరిన్ని మార్పులు తీసుకువస్తామని ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం రమానందన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, ఆలయ హుండీ ఆదాయాన్ని భారీగా పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. భక్తులు అమ్మవారికి సమర్పించిన పట్టు వస్త్రాలను పేదలకు ఇవ్వాలా లేదా వాటిని వేలం వేయాలా అన్న విషయాన్ని అధికారులతో కలిసి నిర్ణయిస్తామన్నారు. ఆలయంలో ప్రతి శుక్రవారం పసుపు కుంకుమ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరుగుతుందన్నారు, ప్రతిరోజు ఆలయంలో వీరభద్ర స్వామి, దుర్గా దేవి అలంకరణలకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అలంకరణకు నవాకరించిన భక్తులకు వారి పేరు మీద అదే రోజున ఆలయంలో అర్చన చేయించడం జరుగుతుందన్నారు. సాంప్రదాయ రీతిలో గోమూత్రంతో వారంలో ఒకరోజు గర్భగుడిని శుభ్రం చేసే కార్యక్రమానికి శ్రీకారం చుడతామన్నారు. ఉదయం సాయంకాల వేళలో ఆలయంలో జరిగే ప్రత్యేక పూజలకు సంబంధించిన మంత్రాలను లేపాక్షి ప్రజలకు ప్రత్యేక మైకుల ద్వారా వినిపించే ఏర్పాట్లను చేసేందుకు కట్టుబడి ఉన్నామన్నారు. సాంప్రదాయ నృత్యాలను ప్రోత్సహించేందుకు ఆలయంలో నాట్య మండపంలో కళాకారుల చే నృత్య ప్రదర్శనకు తగిన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అన్నదానం మహాదానం పేరుతో ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, అన్నదానానికి సహకరించే భక్తుల పేరుపై అదే రోజు ఆలయంలో పూజలు చేయించడంతోపాటు దాతలను సన్మానించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా నగదు రహిత లావాదేవీలకు ఆలయంలో స్కానర్ లను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని ఆలయ కమిటీ చైర్మన్ రమానందన్ పేర్కొన్నారు.

## ముదిగుబ్బలో ప్రత్యేక "గ్రీవెన్స్ డే" కి అనూహ్యస్పందన

### విద్య, నీటి, భూసమస్యలపై వినతులు

ప్రజాభూమి, ముదిగుబ్బ



మండలంలో పేరుకుపోయిన ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాలతో బుధవారం అధికారులు మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి కార్యాలయ ఇన్చార్జ్ హరీష్ బాబు హాజరై ప్రజలతో వినతులు స్వీకరించి మాట్లాడారు. దీనికి ప్రజల నుండి అనూహ్య స్పందన లభించింది. వివిధ రకాల సమస్యలపై సుమారు 246 వినతులు వచ్చాయి. హరీష్ బాబు మాట్లాడుతూ, "గ్రీవెన్స్ డే" ద్వారా గ్రామాల నుండి సచివాలయానికి వచ్చిన ప్రజలు తమ సమస్యలను సత్వరంగా పరిష్కరించుకోగలుగుతున్నారని అన్నారు. కార్యక్రమం ద్వారా స్థానిక ప్రజలకు ప్రభుత్వ శాఖల సేవలు త్వరితగతంగా అందించబడుతున్నాయని సమస్యలను నేరుగా అధికారులతో పరిష్కరించడం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.ప్రజల నుండి వచ్చిన వినతులను అత్యంత ప్రాముఖ్యంగా పరిగణించి, పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతిసమస్యను పరిష్కరించేందుకు అధికారులు కృషి చేస్తున్నారని ఎంపీపీ ఆదినారాయణ తెలిపారు.కార్యక్రమం అనంతరం హరీష్ ముదిగుబ్బ మండల కేంద్రంలోని జెడ్పి బాలుర ఉన్నత పాఠశాల, జడ్పీ బాలికోన్నత పాఠశాల, బాలికల బీసీ హాస్టల్ ను ఆకస్మికంగా సందర్శించారు. అక్కడ గుర్తించిన సమస్యలపై పరిష్కార దిశగా సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు గుర్తించారు. నేటి సమస్య తీవ్రంగా ఉన్నట్లు గుర్తించారు. ఈసమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని హరీష్బాబు అధికారులను కోరారు. ఎంఈఓ పలుపాఠశాలల, ఉపాధ్యాయ సిబ్బంది తదితర సమస్యలను ప్రస్తావించగా, వాటిని దృష్టిలో ఉంచుకొని దశలవారి త్వరితగతంగా పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈకార్యక్రమంలో ముదిగుబ్బ మండల అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ చెంగయ్య పై దాడి హేయమైన చర్య

### -భజరంగదళ్ కార్యకర్తలను శిక్షించాలని బీఎస్పీ నిరసన

ప్రజాభూమి, హిందూపురం టౌన్



తిరుపతి ఎస్వీ యూనివర్సిటీలో పనిచేస్తున్న ప్రొఫెసర్ చెంగయ్య పై దాడి చేసిన భజరంగదళ్ కార్యకర్తలను కఠినంగా శిక్షించాలని బీఎస్పీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ప్రొఫెసర్ పై జరిగిన దాడిని నిరసిస్తూ స్థానిక అంబేద్కర్ సర్కిల్ లో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి శ్రీరాములు మాట్లాడుతూ, ఎస్ వి. విశ్వవిద్యాలయంలో విధి నిర్వహణలో ఉన్న దళిత వర్గానికి చెందిన ప్రొఫెసర్ చెంగయ్య మతబోధనలు చేస్తున్నారనే నెపంతో ఉద్దేశపూర్వకంగా , కక్షపూరితంగా విచక్షణా రహితంగా ఛాంబర్ లోకి ప్రవేశించి దాడి చేయడం తగదన్నారు. అలాగే కార్యాలయంలో ఉన్న ఫొటో ఫ్రేములను ధ్వంసం చేసి దారుణంగా కొట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కారులో ప్రయాణిస్తున్న సమయంలో దారిలో అడ్డగించి కారుని ధ్వంసం చేయడమే కాకుండా పెద్దపాటి రాళ్ళతో హత్యాయత్నం చేశారని ఆరోపించారు. ఇలాంటి దుశ్చర్యలను బహుజన సమాజ్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. జిల్లా కోశాధికారి హరికుమార్ మాట్లాడుతూ, దళిత బహుజనులు ఉన్నత స్థాయిలో ఉండడం ఏమాత్రం ఓర్వలేని అగ్రకుల మనువాదులు ఒక పథకం ప్రకారం ఇలాంటి దాడులు, దౌర్జన్యాలు, అసత్య ప్రచారాలు చేస్తుంటారన్నారు. హిందూపురం నియోజకవర్గం కన్వీనర్ చౌళూరు రామాంజనేయులు మాట్లాడుతూ, ఇలాంటి వాటిని బహుజన సమాజం తిప్పి కొట్టాలని కోరారు. మతం,కులం పేరుతో అనాదిగా నష్టపోతున్నది దళిత లేనన్నారు. బిఎస్పి సీనియర్ నాయకులు న్యాయవాది సత్యానందమూర్తి మాట్లాడుతూ, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మనుధర్మాన్ని అవలంభిస్తూ కింది వర్గాలను లక్ష్యం చేస్తూ దళితులు ఎంతటి ఉన్నత స్థితిలో ఉన్నా అవమాన పరుస్తుంటారని, వీటిని తిప్పికొట్టాల్సినదిగా బహుజన సమాజానికి పిలుపునిచ్చారు.ప్రొఫెసర్ చెంగయ్యపై జరిగిన దాడిపై నిష్పక్షపాతంగా విచారణ నిర్వహించి దాడికి పాల్పడిన మతోన్మాద దుండగులు ను అరెస్టు చేసి జైలుకు పంపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు సుబ్బరాయప్ప, కొండప్ప, నారాయణప్ప, మౌలాలి, రామాంజి, గోపాల్, వెంకటేష్, నరసింహప్ప పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదును ఆషామాషీగా తీసుకోవద్దు

### పార్టీ శ్రేణులకు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి సూచన

ప్రజాభూమి, అనంతపురము



స్థానిక అర్బన్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వాల నమోదు ప్రక్రియను తేలికగా తీసుకోవద్దని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశా అనే దేశం చేశారు. టిడిపి సభ్యత్వ నమోదుపై ఎమ్మెల్యేసీరియస్ గా ఫోకస్ పెట్టారు. ఈ నేపథ్యంలో నగరంలోని కొన్ని డివిజన్లలో సభ్యత్వ నమోదు తక్కువగా ఉండటంపై ఆయన దృష్టి సారించారు. కార్యకర్తలకు, నాయకులకు కొన్ని కీలక సూచనలు చేశారు. సభ్యత్వ నమోదును కొందరు తేలిగ్గా తీసుకుంటున్నారని.. ఇది సరైంది కాదని హితవు పలికారు. ఇందులో మీకున్న ఇబ్బందులు ఎంటో చెప్పాలని దగ్గుపాటి సూచించారు. మనపై నమ్మకంతో పార్టీ అధినేత చంద్రబాబు, నారా లోకేష్ అర్బన్ నియోజకవర్గాన్ని పైలెట్ ప్రాజెక్ట్ గా తీసుకున్నారన్నారు. ఇలాంటి సమయంలో ఎంతో కష్టపడాల్సి ఉంటుందన్నారు. కేవలం వంద రూపాయలు సభ్యత్వంతో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని, వాటిని ప్రజలకు వివరించాలన్నారు. సభ్యత్వ నమోదు వలన కలిగే ప్రయోజనాలు తెలిస్తే.. కచ్చితంగా ప్రజలు ముందుకొస్తారన్నారు. బూత్ ల వారిగా నాయకులు వారికిచ్చిన టార్గెట్ లను రీచ్ కావాలన్నారు. కొన్ని బూత్ లలో చాలా తక్కువగా సభ్యత్వ నమోదు ఉందన్నారు. ఇక నుంచి తానే స్వయంగా బూత్ ల వారీగా దీనిపై సమీక్ష చేస్తానన్నారు. వచ్చే రెండుమూడు రోజుల్లో సభ్యత్వ నమోదు రెట్టింపు స్థాయికి చేరుకోవాలన్నారు. మనందరం కష్టపడితేనే అగ్ర స్థానంలో ఉంటామన్నారు. మీకు ఏవైనా ఇబ్బందులు, తప్పుదారి పట్టించే ప్రయత్నం చేసినా తన దృష్టికి తీసుకు రావాలని పార్టీ నాయకులకు ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత




ప్రజాభూమి, ముదిగుబ్బ

ముదిగుబ్బ మండలంలో బొలెరో వాహనంలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని కనుగొని ఒకవ్యక్తిని అరెస్టు చేసినట్లు ముదిగుబ్బ రూరల్ సీఐ శ్యాంరావు, పట్నం పోలీస్ స్టేషన్ ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. మండల పరిధిలోని మొలకవేమల క్రాస్ సమీపన వాహన తనిఖీ చేపట్టగా అనుమానంతో తనిఖీచేయగ రేషన్ బియ్యం రెండు టన్నులు(40 బ్యాగులు) ఉన్నట్లు గుర్తించామన్నారు. దీనిపై కేసు నమోదు చేసి ఆవ్యక్తి తోపాటు బియ్యం, వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలియజేశారు. ఇకనుండి ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తే మరింత కఠినంగా చర్యలు ఉంటాయని వారు హెచ్చరించారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి

ప్రజా భూమి ,లేపాక్షి:

మండల పరిధిలో ఈనెల 6 నుండి జనవరి 3 వరకు నిర్వహించే రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని రైతులను తహసిల్దార్ సౌజన్య లక్ష్మి కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రైతులు తమ రెవెన్యూ సమస్యలను పరిష్కరించుకునేందుకు ఈ సదస్సులు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటాయని ఆమె పేర్కొన్నారు. ఈనెల 6న మైదు గోళం గ్రామంలోను, పదిన సిరవరంలోనూ, 12వ తేదీన లేపాక్షిలో, 17న కంచి సముద్రంలో, 19న కోడిపల్లిలో, 20న చోళ సముద్రంలోనూ, 23న కల్లూరులో, 27న పులమతిలో, 31న మానేపల్లి లో, జనవరి మూడవ తేదీన కొండూరు గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ సౌజన్య లక్ష్మి తెలిపారు.

## వేర్వేరుగా మాజీ సీఎం జగన్ ను కలిసిన హిందూపురం నాయకులు

### -పార్టీ కోసం ఐక్యంగా పనిచేయాలని అధినేత హితవు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం వైకాపా నేతలు బుధవారం తాడేపల్లి కేంద్ర పార్టీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, వైకాపా అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డిని మాజీ ఆగ్రోస్ చైర్మన్ నవీన్ నిశ్చల్, నియోజకవర్గ ఇన్ ఛార్జ్ దీపికా వేణురెడ్డి వర్గీయులు వేర్వేరుగా కలిశారు. నవీన్ తో పాటు హిందూపురం మున్సిపల్ డెలిగేట్ చైర్మన్ బలరామిరెడ్డి, నాయకులు నారాయణస్వామి, శెట్టిపల్లి జగన్మోహన్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి తదితరులు జగన్మోహన్ రెడ్డిని కలిశారు. అదేవిధంగా శ్రీ సత్యసాయి జిల్లా వైకాపా అధ్యక్షురాలు, మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇన్చార్జ్ దీపికా వేణు రెడ్డి, నాయకులు శివ, శ్రీరామరెడ్డి, పురుషోత్తం రెడ్డి, కొటిపి శ్రీనివాస్ రెడ్డి, ప్రణయ్ రెడ్డి తదితరులు జగన్మోహన్ రెడ్డిని కలిసి బొకేలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయా నేతలతో అధినేత పార్టీ వివరాలను అడిగి తెలుసుకుని అందరూ ఐక్యంగా పనిచేసే పార్టీ పురోభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించినట్లు నాయకులకు తెలిపారు. అదే విధంగా కార్యకర్తలకు అండగా ఉంటూ ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలు చేయాలని తెలియజేసినట్లు చెప్పారు. కాగా ఇరు వర్గాల నేతలు విడివిడిగా అధినేతను కలవడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.



v Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677